*Issued on 13-10-60*

**Volume. III**

**No. 3**

**4th March, 1960**
**(Friday)**
**14th Phalguna 1881 S.E.**

# Andhra Pradesh Legislative Assembly Debates

## OFFICIAL REPORT

### Part II—Proceedings other than Questions and Answers

---

CONTENTS

| | Pages |
|---|---|
| Presentation of the Reports of the Committee of Privileges ... | 150-152 |
| Budget for the year 1960-61-Voting of Demands for Grants | |
| Demand No X — Heads of State, Ministers and Headquarters Staff —Rs. 1,46,16,700 | |
| Demand No. XI — State Legislature —Rs. 33,17,300 | |
| Demand No. XIII — Administration of Justice —Rs. 1,03,90,400 | |
| Demand No XV — Police —Rs. 6,10,76,300 —Passed . | 152-202 |
| Demand No I — Land Revenue—Rs. 3,29,69,000 | |
| Demand No XII — District Administration and Miscellaneous —Rs. 4,16,33,000 | |
| Demand No. XXXVII — Compensation to Zamindars —Rs 1,29,86,000 —Discussion not concluded . . | 203-269 |

NOTE. *at the commencement of the speech denotes confirmation not received in time from the Member.

Printed by Ajanta Printers, Secunderabad
for the Director, Government Printing Press Hyderabad-A. P.

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# DEBATES

[*Part II–Proceedings other than Questions and Answers*]

OFFICIAL REPORT

---

*Forty-sixth day of the Ninth Session of the*
*Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Friday, the 4th March, 1960*

The House met at Half Past Eight of the Clock

[ *Mr. Speaker in the Chair* ]

QUESTIONS AND ANSWERS

(SEE PART I)

### PRESENTATION OF THE REPORTS OF THE COMMITTEE ON PRIVILEGES

*Sri S. K. V. Krishnavatharam (Tadepalligudem - General)* : I beg to present the Reports of the Committee of Privileges on the following questions of privilege :

(i) Question of Privilege which was referred to the Committee on 9-12-1958 (The Vani Ramana Rao Case) ;

(ii) Question of Privilege which was referred to the Committee on 27-2-1959 (Sri S. V. K. Prasad and G. Gopala Reddy case) ;

(iii) Question of Privilege which was referred to the Committee on 24-6-1959 (The Deccan Chronicle case).

*Mr. Speaker* : The reports are presented and they are before the House.

మొదటి రెండు cases లో unanimity of opinion ఉంది. Facts ఋజువు కాలేదన్నారు మూడవదానిలో question of law ఉంది. అదీకాక dissent, majority, minority ఉంది. అందువల్ల ఎప్పుడో తామే dispose

of చేయాలి. అందువల్ల మొదటి రెండు రిపోర్టులు. I believe you can accept. That is, they are dropped. That is all తమరే చెప్పాలికదా.

Rule 180 of the Assembly Rules says :

"The House may, on such report, or where no reference has been made to the Committee of Privileges, by itself, on a motion made in the House, deal with the case in such manner as it may think fit."

కాబట్టి తమరే చెప్పాలి.

శ్రీ కె. ఎల్. నరసింహారావు (ఎల్లందు - జనరల్) : అధ్యక్షా, అవి unanimous గా ఉన్నా, ఇది minority, majority గా ఉన్నప్పటికీ దీనికి ఏదో time పెడదాం అన్నప్పుడు అన్నిటికి కలిపే పెట్టండి. అప్పుడు ఆలోచించ వచ్చు.

మిస్టర్ స్పీకర్ . అన్నిటికీ పెట్టను. Each case separate గా పెట్ట వచ్చు.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : చదవడానికి టైము లేదు.

*Mr. Speaker :* If you want time on that ground I have no objection.

మూడూ కలుపనక్కరలేదు.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : రెండు రోజులు ఆగి అవసరమైతే motion ద్వారా adoption కు పెడితే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ : టైము చాలదు అంటే అభ్యంతరం లేదు. All the three are posted to 7th morning.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం): అధ్యక్షా, morning కాకుండా evening session పెట్టుకుంటే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ : చూద్దాం. ఒకటి, రెండు కేసులు పోతాయి అనుకుంటాను. I have not read them. అసలు circumstances తెలుసును.

We shall see. I shall call them after the question-hour on the 7th instant. If really hon. Members say there is any complication we shall consider then. I am also concerned with it. I Want to know whether the Speaker is an ordinary member from Vijayawada constituency, and what are his responsibilities and duties to his constituency etc.

అవన్నీ ఉన్నాయి మూడవదానిలో. అందువల్ల కొంచెం discuss చేద్దాం.

I now post them to the 7th March 1960 for consideration.

ఆ రోజును బట్టి ఉంటుంది. మెంబర్సు క్లైము కావాలంటే తరువాత చూసుకుందాం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : ఇప్పుడు 3 కేసులు అన్నారు. ప్రసాద్, గోపాలరెడ్డిగారి కేసు ఒకటి, వాణి రమణరావుగారి కేసు ఒకటి, దక్కన్ క్రానికల్ ఒకటి. ఈ ముగ్గురిమీద కేసు అన్నారు. ఈ ముగ్గురి మీద కేసు లేదు. దక్కన్ క్రానికల్ ముద్దాయిగా నిలవబడింది మిగిలినవారు complainants గా వున్నారు. ఆ మూడింటికి 'కేసు' అని పెట్టేటప్పటికి ముగ్గురు నేరస్థులే అని అనిపిస్తోంది. కాబట్టి దానిని మార్చవలసిన అవసరము వుంది అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ : మీరు బాగా అర్థముచేసుకోన్నారు, కూర్చోండి. It may be complainant or it may be Firyadi. Case అన్నంత మాత్రముచేత అంతా ఒకటే category అని కాదు.

## BUDGET FOR THE YEAR 1960-61
## VOTING OF DEMANDS FOR GRANTS

### *DEMAND No. X—Heads of State, Ministers and Headquarters staff—Rs.* 1,46,16,700.

### *DEMAND No. XI—State Legislature—Rs.* 33,17,300

### *DEMAND No. XIII—Administration of Justice—Rs.* 1,03,90,400

### *DEMAND No. XV—Police—Rs.* 6,10,76,300

*Mr. Speaker :* One question has been raised about the position of Legislature Secretariat. There shall be a separate Legislature Secretariat అని constitution లో వుంది. దానికి rules చేయడము రెండు విధానాలు. 1. Law ప్రకారము Regular Act చేయవచ్చు Governor will make rules in consultation with the Speaker. Governor means ofcourse, Chief Minister's advice. ఒక్క సౌరాష్ట్రంలో మాత్రము Act వుంది. తక్కినచోట్ల rules వున్నవి. 1950 సంవత్సరములో జాయింటు మద్రాసులో ఏవయితే rules వున్నవో

అవే rules ఇప్పటికి అమలులో వున్నవి. Constitution వచ్చిన క్రొత్తలో ఈ rules వచ్చినవి కనుక pre-constitution rules frame చేశామన్నారు. 1955 లో ఆంధ్రస్టేటు 1950 నాటి rules నే చేశామన్నారు. తరువాత draft rules క్రొత్తవి పంపించవలసినదని స్పీకరును గవర్నమెంటువారు అడిగారు పంపించలేదు. ఇంతలోకే కాలయాపన జరిగింది, Integration of the States వచ్చిన తరువాత చూసుకొందామన్నారు. నేను వచ్చినతరువాత rules ను పంపించాను Chief Minister గారికి లోక్‌సభ మోడల్‌లో rules ను పంపించాను దానిమీద rules ఉన్నవిగదా తరువాత మాట్లాడుదామన్నారు. మా Deputy Speaker గారు కూడ వ్రాశారు. ఏదో Finance యిబ్బందు లున్నవని అన్నారు అందుచేత విషయమంతా నేను, ముఖ్యమంత్రి గారు, Hon'ble Chairman, ఆర్థిక మంత్రిగారు కలిసి ఆలోచించుకొన్న తరువాత చూసుకొందాము.

*హోంశాఖామాత్యులు (శ్రీ యమ్. నరసింగరావు) : అధ్యక్షా, గడచిన రెండురోజుల చర్చల్లోను 29 మంది సభ్యులు పాల్గొన్నారు. అందులో ఏడుగురు హోమ్‌డిపార్టుమెంటుగూర్చి చర్చించినారు. నా ఉపన్యాసము హోమ్‌డిపార్టుమెంటుకు సంబంధించినంతవరకే యుంటుంది. తతిమ్మా విషయాలకు ముఖ్యమంత్రిగారు జవాబిస్తారు. హోంశాఖడిమాండు రు. 6,09,24,000 లుగా ఉన్నది. ఇది గడచిన సంవత్సరముకంటె ఎక్కువగా వుంది. గడచిన సంవత్సరము రు 5,61,44,700 లు హోమ్ డిపార్టుమెంటులోని పోలీసుశాఖలోని lower services అనగా Constables, Head Constables, Sub Inspectors మొదలైనవారి యొక్క pay scales పెరగడమే దీనికి కారణము. అదీగాక కొన్ని పోలీసు వెహికిల్సు చెడిపోయినవి. ముఖ్యముగా తెలంగాణాలోపల vehicles చెడిపోవడమువల్ల దానికొరకు ఈ సంవత్సరము డబ్బు provide చేయబడింది. ఈ కారణాలవల్ల 5 కోట్ల 61 లక్షలకు బదులు 6 కోట్లు, 9 లక్షలు demand గా పెట్టబడింది. ముఖ్యముగా పోలీసుశాఖ ఏవిధంగా పనిచేస్తున్నదనే విషయాన్ని మనవిచేయదలచుకొన్నాను. Opposition Leader అయిన సుందరయ్యగారు మాట్లాడుతూ పోలీసుశాఖవారు చేసిన ఘనకార్యాలు ఏమిటో చూపించవలసినది. అలా చూపించలేదు. అలా చూపించి ఒక రిపోర్టురూపముగా ఇవ్వవలసి యుండెనని తెలివిచ్చారు. చర్చ ఆరంభము కాకముందు ఆ విధమైన రిపోర్టు పెట్టవలసివుంటిమేమో. అది కొంత పొరపాటు జరిగిందనే మనవి చేస్తున్నాను. పోలీసుశాఖ పని prevention ఒకటి. Crime కాకుండా ఆపడం అన్నమాట. రెండవది నేరాలు జరిగిన తరువాత నేరస్థులను పట్టడము, detect చేయడము వారిని కోర్టులో పెట్టి శిక్ష లిప్పించడము. గడచిన 3 సంవత్స

రములతో పోల్చిచూసిన మన రాష్ట్రపరిస్థితి బాగానే వుందని చెప్పాలి. నేరాల సంఖ్య చాల తగ్గింది. ఖూనీల సంఖ్య 1957 లో 902 ఉంటే 1958 లో 955, 1959 లో 770 వరకు తగ్గింది. అదేవిధంగా dacoities తీసుకొంటే 1957 లో 117 వుంటే 1958 లో 78, 1959 లో 51 వరకు తగ్గింది. దొంగ తనాలు 1957 లో 199 వుంటే 1958 లో 162, 1959 లో 133 వరకు తగ్గింది. House breaking చూసినట్లయితే 1957 లో 6,389 వుంటే, 1958 లో 6,278, 1959 లో 5,821 కు తగ్గింది. ఇక rioting cases చూస్తే 1957 లో 2,037 వుంటే, 1959 లో 1754 వరకు తగ్గింది ఈ విధముగా crimes సంఖ్య తగ్గుకుంటూ వస్తోందని మనవి చేస్తున్నాను.

*Mr. Speaker :* Are these reported cases or detected ?

శ్రీ యమ్. నరసింగరావు : ఇవి రిపోర్టెడ్. తరువాత detected మనవి చేస్తున్నాను. Detection లోపల detection అంటే convicted అని అర్థము. 1957 లో 36% ఉంటే 1958 లో 41.3%, 1959 లో 46.5% వరకు పెరిగింది. ఈ విధముగా చాల మట్టుకు పరిస్థితి చాల బాగుందని మనవి చేస్తున్నాను.

దీనికి కారణం మనదేశపు ప్రజలు చాల శాంతియుతమైన జీవితం గడప టానికి అలవాటు పడటం కావచ్చు. లేదా కొంతవరకు పోలీసువారి ప్రివెన్టివ్ మెజర్స్ కావచ్చు. లేక ఈ రెండూ కావచ్చు. ఏ విధంగా అయితేనేమి, పరిస్థితి మేలుగా వుందని మనవిచేస్తున్నాను. మాట్లాడిన గౌరవ సభ్యులలో చాలామంది, ముఖ్యంగా కాశీం వెంకటరెడ్డిగారు, S. V. K. ప్రసాద్‌గారు, K. L. నరసింహారావుగారు, కృష్ణావతారంగారు, G. గోపాలరెడ్డిగారు వీరంతా పోలీసు శాఖలో లంచగొండితనం పెరుగుతున్నదని చెప్పారు లంచగొండితనం లేదని నేను చెప్పటంలేదు. లంచగొండితనం ఉండవచ్చు. దానిని ఆపటానికి ఈ శాఖవారు తగుచర్యలు తీసికొంటున్నారు. ఎప్పుడు ఏ కంప్లయింట్ వచ్చినా ఊరుపేరులేని ఉత్తరాలు వచ్చినా కూడా enquiry చేయిస్తున్నామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి (భోనగిరి) : వాటి సంఖ్య చెప్పండి.

శ్రీ ఎమ్. నరసింగరావు : మనవిచేస్తాను. ముందు ఎక్స్ట్రాబ్రాంచివారు enquiry చేస్తారు. వారి రిపోర్టు వచ్చిన తరువాత మళ్ళీ departmental enquiry జరుగుతుంది. ఆ enquiry లైన పిదప తప్పున్నదని తెలుసుకొన్నప్పుడు ఎవరినీ శిక్ష ఇవ్వకుండా వదలటం లేదని మనవి చేస్తున్నాను. గడచిన సంవత్స రములో 1957-58 లో డిస్మిస్ అయినవారి సంఖ్య 30 ఉన్నట్లు నిన్న

ప్రశ్నల సందర్భంలో తెల్పబడ్డింది. 1959 లో 19 మందిని డిస్ మిస్ చేయటం జరిగింది. ఈ 19 మంది C. I, S. I.లు మాత్రమే. వీరుగాక H. C లు, కానిస్టేబుల్స్ యింకా వేరే ఉన్నారు. 19 మంది C. I. S. I. ల కేడర్ లో డిస్ మిస్ చేయబడినవారు. అదేగాక యింకా కొంతమందికి రాంక్ తగ్గించటమో, లేక ఇంక్రిమెంట్ ఆపటమో జరిగింది.

శ్రీ కె. యల్. నరసింహారావు: ఆ సంఖ్యకూడా చెప్పండి.

శ్రీ ఎమ్. నరసింగరావు: ఆ సంఖ్య నావద్దలేదు. కాని ఎవరియందు తప్పువున్నా శిక్ష ఇవ్వటానికి ప్రభుత్వం వెనుదీయటంలేదు. ప్రతి డిపార్టుమెంటులోనూ కొంత అవినీతి ఉండవచ్చు. ఈ డిపార్టుమెంటులోను కొంత ఉండవచ్చు. మిత్రులు క్షమిస్తే ఒక సంగతి చెబుతాను అవినీతి దేశంలోనే ఉందని నిన్ననే వై సభలో గౌరవ సభ్యులు వెంకటేశ్వర యూనివర్సిటి వైస్ ఛాన్సలర్ గారు చెప్పారు దేశంమొత్తంమీద అవినీతి పెర్గుతున్నదని వారు చెప్పారు. దీని యొక్క reflections ప్రతి డిపార్టుమెంటులోనూ కన్పించవచ్చు. ఇచ్చేవాడు ఇస్తుంటే తీసికొనేవాడు తీసికొంటూవుంటాడు. ఈ పరిస్థితి యింకావుంది. తప్పని రుజువు అయిన అందరికి శిక్షలు ఇవ్వబడుతున్నాయి. రుజువుకానిదే శిక్ష వేయటానికి వీలులేదు. ప్రభుత్వ ఉద్యోగునికి కాన్‌స్టిట్యూషన్‌లో కొన్ని రక్షణలు ఇవ్వబడ్డాయి. ఆ రక్షణలకు లోబడి చర్య తీసుకోవలసి వస్తుంది. సాధ్యమైనంత వరకు ప్రభుత్వం అన్ని చర్యలనూ తీసికొని లంచగొండితనాన్ని ఆపటానికి ప్రయత్నిస్తున్నది. నిన్న ఒక మిత్రులు—K L. నరసింహారావుగారను కొంటాను–దోపిడి కేసులో పట్టుబడిన S. I. ను కరీంనగర్ నుండి చింతకాని స్టేషన్‌కు మార్చారని చెప్పారు. ఆ S. I కు వ్యతిరేకంగా 11 చార్జీలు పెట్టబడ్డాయి. ఏమీ పెట్టలేదని నేను చెప్పటంలేదు. అది enquiry జరుగుతున్నది. Enquiry సమయంలో అక్కడ వుంచకూడదని యింకో జిల్లాకు మార్చాము. అది నిజమే. ఆయనపై 11 నేరాలను పెట్టాము

శ్రీ పి. సుందరయ్య: 11 చార్జీలను పెట్టినతరువాత యింకోచోటకు మార్చి యింకోబాధ్యతను అప్పగించటంకంటే అతనిని సస్పెండ్ చేయవచ్చు కదా!

శ్రీ ఎమ్. నరసింగరావు: Procedural irregularities నడిచాయని తెలిసింది. అందువల్ల మళ్ళీ తీసుకోవలసివచ్చింది. అది ఇప్పుడు enquiry stage లో వుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి: సస్పెన్షన్ లేకపోతే leave ఇచ్చి enquiry చేయవచ్చుకదా!

శ్రీ పి సుందరయ్య . 11 చార్జిలు ఇచ్చినవ్యక్తిని సస్పెండ్ చేయకుండా యింకో post ఇస్తే ఉపయోగం ఏమివుంటుంది ?

శ్రీ ఎమ్. నరసింగరావు · అతనికి అనుకూలంగా వుండాలనే ఉద్దేశం కాదు. 11 చార్జీలను ఇచ్చినతరువాత, అతనికి against గా నడిచిన case లో procedural irregularities వున్నాయని తెలిసింది. అందువల్ల మళ్ళీ fresh గా enquiry జరుగుతున్నది. అదే దానిలోవచ్చిన చిక్కు. అది మేము ఆలోచిస్తున్నాము కరప్షన్‌పై ఏ చర్య తీసికొనటానికైనా ప్రభుత్వం సిద్ధంగావుంది. ఈ విషయంలో heads of the departments' view ఖచ్చితంగా, కఠినంగా వుంది. ప్రభుత్వదృష్టికి వచ్చాక 'మీరు దయదలచండి' అని ఎన్ని అప్లికేషనులు వచ్చినా ప్రభుత్వం దయాదాక్షిణ్యాలు చూపకుండా కఠినంగా శిక్షిస్తున్నదని సభవారికి మనవిచేస్తున్నాను

గౌ. సభ్యులు మరొక విషయమును గురించి చెప్పారు నిజామాబాదు జిల్లానుంచి వచ్చిన మాధవరావుగారు మాట్లాడుతూ వారి జిల్లాలో Border thieves ను గురించి, బియ్యము smuggling ను గురించి చెప్పారు. పోలీసువారు డబ్బు తీసుకుని బియ్యమును రవాణా ఇతర రాష్ట్రానికి చేయటానికి సహాయపడుతున్నారని చెప్పారు. ఈ విషయము నిజమే. నిన్ననే ఈ సమాచారమును గురించి report తెప్పించాను 1958 వ సంవత్సరము ఆగష్టు తేదీ నుంచి 1960 వ సంవత్సరము జనవరి వరకు 1900 బస్తాలు బియ్యము పట్టుకున్నారు. ఈ విధముగ రవాణా చేసేవారి మీద 18 కేసులు రిజిష్టరు చేయబడినవి. 12 కేసులలో శిక్షవిధించారు పట్టుబడినవారిలో ఒక Head Constable, ఇద్దరు Constables, one Naik ఉన్నారు వీరు dismiss చేయబడ్డారు. ప్రభుత్వము smuggling జరగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నది. అంతేకాని ప్రభుత్వము చర్య తీసుకోవడములేదు అని చెప్పటానికి వీలులేదు. తరువాత లంచగొండితనమును గురించి కూడ చెప్పారు. గ్రామాలలో పెద్దపెద్ద influential persons కు, పెట్టుబడిదార్లకు లోబడి పోలీసువారు అన్యాయములు చేస్తున్నారని చెప్పారు. పంచాయతి ఎన్నికల సమయములోను, తరువాతను కూడ కాంగ్రెసునాయకులకు అనుకూలముగను కమ్యూనిస్టు పార్టీవారికి వ్యతిరేకముగను పోలీసువారు కేసులుపెట్టి అన్యాయములు చేస్తున్నారని కూడ చెప్పారు. ముఖ్యంగా నల్గొండ జిల్లాలోను ఖమ్మంజిల్లాలోను ఎక్కువ కమ్యూనిస్టువారిపైన అన్యాయపు కేసులు పెట్టారని చెప్పారు. పంచాయితీ ఎన్నికలలోను, తరువాతను కూడ కొన్ని కేసులు ఆ జిల్లాలలో పెట్టిన మాట నిజమే. అయితే నేను ఒక్కవిషయము మనవి చేస్తాను. ఆ కేసులలో పోలీసువారు కాంగ్రెసువారని, కమ్యూనిస్టులని ఎలాంటిపక్ష

పాతము లేకుండా అందరినీ కూడ arrest చేశారు. ఆ కేసులకు సంబంధించిన వారి పేర్లజాబితా నావద్ద ఉన్నది. అందులో ఎంతమంది కాంగ్రెసువారో, ఎంతమంది కమ్యూనిస్టులో చెప్పగలను. జాబితాలోని పేర్లు కావాలంటే చదువుతాను. (Interruption)

మిస్టర్ స్పీకర్ : అక్కరలేదు.

శ్రీ బి. నరసింహారెడ్డి (సూర్యాపేట - జనరల్) : మంత్రిగారు అన్నీ అబద్ధాలు చెబుతున్నారు.

శ్రీ ఎమ్. నరసింగరావు : నేను అబద్ధాలు చెప్పడంలేదు. వాటికి సంబంధించిన files నావద్ద ఉన్నవి, తీసుకునివచ్చాను. Files లో ఉన్న విషయములే చెబుతున్నాను.

శ్రీ బి. నరసింహారెడ్డి . నల్గొండజిల్లాలో 107 వ సెక్షను Cr. P. C. అమలులో ఉన్నది. ఆ సమయములో వీరిపైన, వారిపైన ఎన్ని కేసులు పెట్టారో ఎవరెవరిమీద పెట్టారో చెప్పమనండి.

*Mr. Speaker* : I am not going to allow all these details. It will be simply waste of time. Let the Hon. Minister finish his speech.

శ్రీ ఎమ్ నరసింగరావు : ఉభయ పార్టీవారి పైనను కూడ కేసులు పెట్టి, prosecute చేశారు. ఎన్నికలు జరిగినతరువాత కొంతమంది మిత్రులు చేసిన representation పైన, నేను, ముఖ్యమంత్రిగారు సంప్రదించుకున్నాము. ఏమని అంటే, ఎన్నికలు ఏమో జరిగిపోయినవి. ఇకమీదట ఈ కేసులు ఎందుకు? వాటిని withdraw చేయడము మంచిదని అనుకొన్నాము. అటుతరువాత 52 మంది కాంగ్రెసుకార్యకర్తలమీద పెట్టిన కేసులున్ను 111, 112 మంది కమ్యూనిస్టు కార్యకర్తలమీద పెట్టిన కేసులు withdraw చేశాము. ఇవిగాక ఇంకను మిగిలిన కేసులు కొన్ని ఉన్నవి. అవి grievous hurt కు సంబంధించినవి. అలాంటివి మాత్రము withdraw చేయలేదు. అలాంటి కేసును గురించే నిన్నటిదినము కె. ఎల్. నరసింహారావుగారు చెప్పారు. ఖమ్మంకు సంబంధించిన కేసు ఒక్కటే ఒకటి చెప్పారు. అలాంటి కేసులు withdraw చేయడము అంటే, కొంచెం ఆలోచించవలసి ఉంటుంది. పంచాయితీ ఎన్నికలు జరిగిన ఆరు, ఏడు మాసాలకు పంచాయితీ సమితి ఎన్నికలు జరిగినవి. అప్పుడు కూడ అక్కడక్కడ కొన్ని సంఘటనలు జరిగాయి. అవి ముగిసిన తరువాత కూడ కేసులు withdraw చేయకుండా ఉన్నవి. అందులో తప్పు ఏమీలేదు

అని నా అభిప్రాయము. ఈ సందర్భములో ఒక్క విషయము మనవిచేయ దలచుకున్నాను. కాంగ్రెసు అని, కమ్యూనిస్టు అని Democratic Party అని విచక్షణ లేకుండా అందరిపైకూడా prosecute చేయడము జరిగింది. అందరిమీద చర్య తీసుకున్నాము. ఈవిషయములో ప్రభుత్వానికి ఎలాంటి పార్టీ ద్వేషము కూడ లేదు. కాని రాష్ట్రములో శాంతి భద్రతలు ఉండాలి. వాటికి భంగము కాకుండా చూచుకోవలసిన బాధ్యత మాత్రము ప్రభుత్వముమీద ఉన్నది అందుకు భంగముకలిగిస్తే, ప్రభుత్వము ఊరుకోజాలదు. Law abiding citizensకు రక్షణ ఇవ్వడము ప్రభుత్వముయొక్క బాధ్యత. Lawlessness కలుగుతుంటే ప్రభుత్వము ఎంతమాత్రము సహించి ఊరుకోదు అని గుర్తించవలసి ఉంటుంది ఎవరైనాసరే, ఎలాంటివారైనాసరే, ఏపార్టీకిచెందినవారైనాసరే, ప్రభుత్వానికి భేదభావము పెట్టుకోకుండా చర్య తప్పకుండా తీసుకుంటుందని అంటున్నాను Law and order గురించి, అధికార్లను గురించి నిన్న కొంత మంది మిత్రులు చెప్పారు. Security cases were filed against political workers అని అన్నారు. అధ్యక్షా, శాంతిభద్రతలు భంగపరచటానికి political workers interfere అయితే, వారిపైన కేసులు పెట్టవలెనా? లేదా? అని అడుగుతున్నాను. ఈ విషయమును మాత్రము ఆలోచించమని మనవిచేస్తున్నాను. ప్రభుత్వాధికార్లలో చాలామంది inefficient అధికార్లు ఉన్నారని చెప్పారు. వారు చెప్పినదానిలో ముఖ్యంగా పోలీసు ఉద్యోగస్తులే ఎక్కువ మంది ఉన్నారని అన్నారు. ఇదిగాక మరొక విషయము కూడ చెప్పారు. ఉద్యోగస్థులు ఏలాంటి పిటిషను పెట్టుకోవాలన్నా, దానికి stamp అంటించవలెనని రూలు ఉన్నది. Andhra Court Fee and Suit Valuation Act ప్రకారము ప్రతి పిటిషనుకు కూడ stamp అంటించడము అంటే, ఇది పేదవాళ్ళ విషయములో చాలా hardship గా ఉన్నది. ఆ యాక్టులో Refunds and Remissions అనే heading క్రింద వ్రాయబడినది ఏమంటే, "petitions, applications, charges or information respecting any office when presented, made or laid to or before a Police Officer, or before Heads of Villages or Village Police" అని ఉన్నది. ఇప్పుడు ఈ విషయము Remissions అనేదానిక్రింద చూపబడింది. అయితే ఆ విషయములో అవసరము లేదు. పోలీసు అధికారి దగ్గర పెట్టే పిటిషనులపైన stamps అంటించనక్కరలేదని మనవిచేస్తున్నాను. తరువాత మాధవరావుగారు ఒక విషయమును గురించి చెప్పారు. Nizamabad లో కొంతమందిని arrest చేశారని, వారిని తీసుకునివస్తూంటే కొంతమంది వచ్చి పోలీసువారిని కొట్టి murder చేశారని చెప్పారు. దాని విషయములో నేను రిపోర్టు తెప్పించి చూచాను. ముగ్గురు పోలీసువారు వాళ్ళను interrogation

కోసము తీసుకుని వస్తున్నారు వారు వస్తుండగా దారిలో పది, ఇరవై మంది గూండాలు వచ్చి వారిపైన పడి attack చేశారు. వాళ్ళు గొడ్డళ్ళతోటి, లారీల తోటి వచ్చి కొట్టి చంపారు ఆ సమయములో పోలీసువారివద్ద ఆయుధములు లేవు. వారిని చంపినమాట నిజమే తరువాత పోలీసువారు 12 మందిని arrest చేశారు. కేసులు జరిపించారు. Sessions Judge accused ను acquit చేశారు. ఈ సంగతి నిజమే. ఇప్పుడు ఆ కేసు హైకోర్టులో appeal కు పోతున్నది. కాబట్టి ఈ కేసునుగురించి అంతవరకే చెప్పగలను.

మిస్టర్ స్పీకర్ : పోలీసువారి సాక్ష్యము జడ్జి నమ్మలేదా? లేకపోతే పోలీసువారే లంచము తీసుకుని సాక్ష్యము చెప్పలేదా? ఇది పబ్లికుగా జరిగిందే గదా?

శ్రీ ఎమ్ నరసింగరావు : ఏమి జరిగిందో నేను చెప్పలేను. ఏ విధముగ evidence record చేశారో తెలియదు. కేసు commit అయినతరువాత (Interruption).

شری مادھو راؤ (حوکل) — میں نے بھی یہی کہا تھا کہ اون لوگوں کو
حب کہ وہ پولیس کی حفاظت میں تھے قتل کیا گیا ۔

శ్రీ బసవ మానయ్య (ఆందోల్): ఈ సందర్భములో ఆ Judge ని suspend చేశారని వింటున్నాము.

మిస్టర్ స్పీకర్ : Suspend చేయడము కూడ న్యాయమే. దీనిని బట్టి వారు వీరు లాలూచి అయి, acquit చేశారని అనుకుంటాను.

శ్రీ ఎమ్. నరసింగరావు : అక్కడ ఏమి జరిగిందో నాకు తెలియదు. కాని అప్పీలు చేయటానికి మాత్రం ప్రభుత్వము పోతున్నదని మనవిచేస్తున్నాను.

పోలీసువారి pay scales పెంచినాము. ఈ సంవత్సరం ఒక కోటి రూపాయల స్కీము వేసి పోలీసు వారు ఉండేటందుకు హైదరాబాద్‌లో, కర్నూలులో, కాకినాడలో quarters కడుతున్నారు. పోలీసువారి యొక్క సౌకర్యంకోసం కూడ గవర్నమెంటు ఆలోచిస్తూనే ఉన్నది. దాని యొక్క కార్యక్రమంకూడ ఆరంభించబడ్డది. పోలీసువారిలో discipline ఉండడానికి, అవినీతి లేకుండా ఉండడానికి వారిమీద ఏవిధమైన కఠినచర్య తీసుకోడానికి ప్రభుత్వం వెనుదీయదు. Police Welfare Activities కు సంబంధించికూడా Government తగు కార్యక్రమం అవలంబిస్తున్నది. వారి యిండ్లకోసం, వారి పిల్లల education కోసం అన్ని సౌకర్యాలు కల్పించబడుతున్నాయి. నేను

కోరింది 20 నిముషాలు. యింకా ఎక్కువ time తీసుకున్నాను. తమకు కృతజ్ఞత తెలుపుతూ ఈ demand ను మంజూరు చేయవలెనని కోరుతున్నాను.

*(ముఖ్యమంత్రి) శ్రీ డి. సంజీవయ్య : అధ్యక్షా, సాధారణ పరిపాలన శాసనసభల పద్దు, న్యాయస్థానాలకు సంబంధించిన పద్దు, రక్షకభటులశాఖకు సంబంధించిన పద్దుమీద గత రెండు రోజులుగా చర్చ జరిగింది. 29 మంది గౌరవనీయులైన సభ్యులు పాల్గొన్నారు. చాల ప్రశాంతమైన వాతావరణంలో చర్చలు జరిగినందుకు నాకు చాల సంతోషం అందుకు వారిని అభినందిస్తు న్నానుకూడ. అన్ని విషయాలు చెప్పారు. ఒక్కొకసారి నాకు అనిపించింది "యిది జనరల్ డిబేటా" అని. కాని General administration, Head quarters staff, Ministers, Governor's staff కు సంబంధించినదికాబట్టి అన్నీ చెప్పడం భావ్యమే. చాల సలహాలు యిచ్చారు. చాల సంతోషం కలిగింది. వారికి ధన్యవాదాలు కూడ అర్పిస్తున్నాను. మొట్టమొదట శాసనసభ పద్దును గురించి రెండు విషయాలు మనవిచేయదలచుకున్నాను. నాకంటె ముందు తమరే కొన్ని విషయాలు తెలవిచ్చారు. శాసనసభలకు సంబంధించిన కార్యాలయం ప్రత్యేకంగా ఉండవలెనా, లేదా అనే విషయం ఆలోచనలో ఉన్నది. రెండు, మూడు పర్యాయములు ప్రభుత్వమువారు పరిశీలన చేశారు. శాసన సభలకు అధ్యక్షులుగా ఉండేటటువంటివారి సమావేశాలు అప్పుడప్పుడు జరుగుతూ వచ్చినవి. ఇటీవలనే Hyderabadలో జరిగినటువంటి సమావేశంలో చర్చలు జరపడం, తీర్మానాలు చేయడంకూడ జరిగింది. తమరు తెలవిచ్చినట్లు మిగతా రాష్ట్రాలలో ఏ విధంగా ఉన్నది. పార్లమెంటులో ఏవిధంగా ఉన్నది, ఈ విషయాలన్నీ తమరు, Legislative Council కు అధ్యక్షులుగా ఉండే పెద్దలు, నేను, Finance Minister గారు అందరము కూర్చుని, మాట్లాడుకుని ఒక నిర్ణయం చేసుకుందాము. దానిని గురించి విశేషంగా చర్చించాల్సిన అవసరం లేదు.

శాసనసభ్యులయొక్క సౌకర్యాల విషయం చాలమంది చెప్పారు. ఇది ప్రతిసూరి చెబుతూనే ఉన్నారు. నల్లుల బాధ అనో, కట్టెమంచాలను తీసివేసి యినుప మంచాలు వేయాలనో, servants ను పెట్టాలనో, యింకా కొంతమంది దొంగతనాలు జరుగుతున్నాయి watchmen ను వేయాలనో ఏదో చెపుతూనే ఉన్నారు. నేను యివన్నీ తెప్పించి చూచాను. Watchmen ను వేయడానికి sanction యివ్వబడింది. అది సెక్రటరీగారే నియమించవలసి ఉంటుంది. అమ్మన్నరాజాగారు చెప్పినట్లు మామూలు Watchmen ను గాకుండా ఘూర్ఖా వాళ్ళను వేస్తే మంచిదేమో, కొంచెం ఎక్కువ భద్రత ఉంటుందేమో అనుకుం టున్నాను. Secretary గారు దానివిషయం పరిశీలనచేసి మామూలు Watch-

men ను కాకుండా ఘూర్కా వాళ్ళను వేస్తే మంచిదని వ్రాస్తే ప్రభుత్వం తప్పకుండా మంజూరు చేస్తుంది. ఇంకా కొంతమంది servants ను పెట్టే విషయంలో కూడ మాకేమి అభ్యంతరం లేదు. ఇనుప మంచాల విషయం, Furniture విషయం అన్నీ వ్రాసినారు. 90 వేలు దాదాపు ఖర్చు అవుతుంది అన్నారు. అది యివ్వడానికి ప్రభుత్వాని కేమి అభ్యంతరం లేదు. ఇక్కడ జరిగిన చర్చలలో వివిధ department లలో coordination లేదని వింటున్నాము. కాబట్టి అలా కాకుండా Secretary గారు, Speaker గారు నేను, యింకా నలుగురు కూర్చొని ఒక్కసారే దీనికి సంబంధించిన విషయాలన్నీ finalise చేస్తే మంచిదేమోననికూడ నేను అనుకుంటున్నాను. అందువల్ల అవన్నీ తరువాత మనం చూచుకుందాము. Legislative Assembly లో సీట్లవిషయం, మైక్ లవిషయం చెప్పారు. ఇంకా 20 మైక్ లు పెట్టి అందరికీ సౌకర్యం చేయడం మంచిది. సీట్లవిషయం కూడ తప్పకుండా ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. ఇంతడబ్బు ఖర్చుఅవుతుందే అని అనుకోకుండా గౌరవ సభ్యులకు సరైనటువంటి సౌకర్యాలు ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉన్నదని నేను మనవిచేస్తున్నాను.

చర్చల సందర్భంలో Department లకు సంబంధించిన ఉద్యోగులు వచ్చికూర్చుని మంత్రులు ఏవైన assurances యిచ్చినట్లయితే వాగ్దానాలు చేసినట్లయితే, వాటివిషయం వ్రాసుకుని, 10 రోజులలో 15 రోజులలో ఎంత త్వరగా వీలుఅయితే అంతత్వరగా ఆ సమాచారాన్ని ఎవరికిఅయితే వాగ్దానం యివ్వబడిందో వారికి అందజేస్తే మంచిదని చాలమంది గౌరవనీయులైన సభ్యులు చెప్పారు. దానితో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. ప్రతి డిపార్టుమెంటు నుంచి సూపరింటెండెంట్ గాని, అసిస్టెంట్ సెక్రటరీగాని రోజుకు ఒకరు వచ్చికూర్చుని వ్రాసుకుని, దానివిషయంలో చర్య తీసుకుంటే మంచిదని అనుకుంటున్నాను. ఇక్కడ ప్రత్యేకంగా ఒకశాఖ ఉన్నదని విన్నాను. U. D. C., Superintendent ను sanction చేసినట్లు వారంతా వ్రాయడం, అది వెంటనే ఏ Minister కు సంబంధించినదో ఆ Minister కు పంపించడం జరుగుతూ ఉన్నది. ఏమైన ఆ శాఖకు సంబంధించిన ఉద్యోగులు రావలసిందే, Legislature Secretariat లో దీనికి సంబంధించిన వారు ఉన్నారన్నారు. వారు వ్రాయవలసిందే. Personal Assistants to Ministers కూడ వ్రాసుకుని వెంటనే department లకు పంపించి ఆ శాఖకు సంబంధించిన మంత్రి గారు శ్రద్ధతీసుకుంటే తప్పకుండా జరుగుతుంది. ఎవరిచేతనైన చేయించండి. Department నుంచి Assistant Secretary వచ్చి వ్రాసుకున్నా సరే, personal staff వ్రాసుకున్నా సరే, legislature secretariat దగ్గరనుంచి

తెప్పించుకున్నా సరే ఏ విధంగానైన సరే చేసినటువంటి వాగ్దానాలకు సంబంధించిన సమాచారం తెప్పించి ఎంత త్వరగా వీలుఅయితే అంతత్వరగా అందజేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని నేను మనవిచేస్తున్నాను. అంతే కాకుండా Assurances Committee అని ఒకటి ఉన్నది. ఆ కమిటీవారు వెంటనే department ను ఫలానా assurance విషయం మాకు పంపండి అని అడగవచ్చు. వారు report అందజేయవలసి ఉంటుంది. ఇదివరకు ఒక report వచ్చినట్లు, దాదాపు 69 assurances లో 50 కి పైగా సమాధానాలు వచ్చినట్లు కూడ విన్నాను. ఎన్ని assurances అయితే యివ్వబడినాయో వాటన్నిటికి కూడ సకాలంలో సమాధానాలు యిచ్చి ఆ report లు కూడ శాసనసభముందు పెట్టడం చాల మంచిదని నేను అంగీకరిస్తున్నాను.

Justice ను గురించి చాలమంది పెద్దలు సలహాలు యిచ్చారు. ఉండే లోపాలు కూడ చెప్పారు. Delay చాల జరుగుతోంది అన్నారు. దీనివిషయంలో నేను కొన్ని statistics తెప్పించాను. High Court లో 16 మంది జడ్జీలు ఉన్నారు. జిల్లా జడ్జీల సంఖ్య కూడ నాదగ్గర ఉన్నది. 34 మంది District Sessions Judges ఉన్నారు. 39 మంది Sub-ordinate Judges ఉన్నారు. 159 మంది District Munsifs ఉన్నారు అంతేకాకుండా ఎక్కువ work ఉన్నచోట్ల temporary courts పెట్టి, అక్కడ పని అయిపోగానే ఆ courts ఎత్తివేయడం జరుగుతోంది. Sub-ordinate courts కు సంబంధించిన Statistics లో ఈవిధంగా ఉన్నది. 1-4-1957 మొదలుకొని 31-3-58 వరకు Civil Suits, Institutions— 71, 117, disposals-76,507. criminal cases: Institutions: రు 4, 51, 112, disposals 4, 41, 721. అదేవిధంగా 1-4-58 నుంచి 31-3-59 వరకు Civil cases: Institutions: 76,179, disposals 74,980; criminal cases: Institutions 4, 18, 339, disposals 4,18,121— ఈ విధంగా ఉన్నాయి. ఎక్కువ delays జరగడంలేదని, బాగానే ఉన్నదని నాకుఅనిపిస్తున్నది. బెంగాల్, U. P. హైకోర్టులతో పోల్చిచూస్తే అక్కడ ఉండేటటువంటి జడ్జీల సంఖ్యను బట్టి, అక్కడ ఉండే pending cases సంఖ్యనుబట్టి, disposal అయినవాటి సంఖ్యనుబట్టి చూచినట్లయితే మన High Court బాగాపనిచేస్తున్నదని చెప్పక తప్పదు. ఎలాటి ఆలస్యము జరగడము లేదని నేను అనుకుంటున్నాను. Civil cases లో ఆలస్యం కావడానికి కారణం పూర్తిగా కోర్టులదే కాదు. Parties adjournment అడుగుతారు. Medical certificate మీద వాయిదా కోరుతారు. Witnesses రాలేదు అంటారు. Witnesses ను కూడ examine చేయవలసి ఉంటుంది. ఈ రకంగా civil cases లో ఆలస్యాలు జరుగుతూ

ఉంటాయి. ఒక గౌరవసభ్యులు చెబుతూ తెలంగాణాలో civil, criminal powers రెండూ కొంతమంది Officer లకు ఉన్నాయి, ఈ విధంగానే ఆంధ్రలో కూడ ఉంటే మంచిది అన్నారు. ఆరకంగా Munsiff-cum-Magistrate Courts ఆంధ్రలో 13 చోట్లఉన్నవి. శ్రీకాకుళం, పార్వతీపురం, సోంపేట మొదలైనచోట్ల మొత్తం 13 ఉన్నవి. ఇంకా ఎక్కడైనా అవసరమని తోచిన చోట్ల ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది.

Court fees ఎక్కువగా ఉన్నదని గౌ. సభ్యులు చర్చచేశారు హెచ్చుగా ఉన్నమాట వాస్తవమే. కాని ప్రభుత్వానికి అయ్యే ఖర్చులు కూడ దృష్టిలో పెట్టుకోవాలి. ఏదో దానివల్ల ప్రభుత్వం లాభం పొందాలని, జనరల్ రెవెన్యూస్‌కు ఆదాయం రావాలనికాదు. రిట్ పెటిషన్ రు 100 లు ఉన్నది. కాని దానికి average cost లెక్కకట్టితే ప్రభుత్వానికి 1 రిట్ పెటిషన్‌కు రు. 250 లు ఖర్చుఅవుతోంది కోర్టుఫీజు ఎక్కువ ఉండుట వల్లనే కోర్టుకు పోలేకుండ ఉన్నారనుట సమంజసముకాదు. ఇంకా వకీల్సుకు యివ్వాలి, ఖర్చులకు యివ్వాలి ఎన్నో కారణాలవల్ల పోలేకుండ ఉన్నారని అనుకొంటు న్నాను. ఇప్పుడు కోర్టుఫీజు తగ్గింపువిషయం ఆలోచించుటకు వీలులేదు. యథా తథంగానే ఉంటుంది

జనరల్‌గా సర్వసాధారణ పరిపాలన గురించి గౌ. సభ్యుల నుంచి చాల సలహాలు వచ్చాయి అందరి ఉపన్యాసములు పరిశీలిస్తే రెండు విషయాలు ప్రధానంగా కనిపిస్తున్నవి : (1) delay (2) corruption. ఈ చర్చలో పాల్గొన్న సభ్యులలో వీటిని గురించి నూటికి 90 మంది చెప్పారు Delays ఉన్నవని, corruption ఉన్నదని మంత్రులకు, ముఖ్యమంత్రులకు, గవర్నర్సుకు, పెద్దలకు అందరికీ తెలుసు. కాని ఆ delays ఎలా తగ్గించాలనేది ఈనాడు మనముందు ఉన్న సమస్య. అందుకు ప్రభుత్వం తీసుకొన్నచర్యలు మనవిచేస్తాను. గత సంవత్సరమో, అంతకుముందు సంవత్సరమో ముగ్గురు గవర్నమెంటు సెక్రెటరీస్‌తో, ఈ delays ఎట్లా తగ్గించాలనేదానిమీద పరిశీలన చేసి ఒక నివేదిక యివ్వవలెనని, ఒక కమిటీని వేసినారు. సర్క్యులేటింగ్ ఆఫీసర్సు అని ఫైల్సు చూడవలసిన ఆఫీసర్సు, క్రింద లోయర్ డివిజన్ క్లార్కు మొదలుకొని పైన సెక్రెటరీవరకు, ఆ మధ్యన జాయింట్ సెక్రటరీ, డిప్యూటీ సెక్రటరీ, అడిషనల్ సెక్రెటరీ, ఇంతమంది ఉంటారు. ఇంతమంది చూడటంవల్ల ఒక్కొక్కరి వద్ద రెండుమూడురోజులు, వారంరోజులు ఆలస్యం అవుతోందనీ, సర్క్యులేషన్ విషయంలో ఎవరెవరు చూడాలనేవిషయం పరిశీలనచేసి ఆ కమిటీవారు ఒక నివేదిక యివ్వడం జరిగింది; ఆప్రకారం మార్పులుకూడ జరిగినవి. అయితే ఇది Heads of Department కు గాని, జిల్లాలకుగాని సంబంధంలేదు.

తరువాత Economy Committee వేచ్చింది. దానికి మన ఆర్థికశాఖా మాత్యులు అధ్యక్షులుగా ఉన్నారు. కేవలం economy యే కాకుండ efficiency ని improve చేయుటకు ఏమైనా సూచనలు యివ్వమని అడిగాము. వారు కొన్ని సూచనలు యివ్వడం, కొన్ని అమలుపరచడం జరిగింది. దానివల్ల కూడ delays కొంత తగ్గాయని చెప్పవచ్చును పోతే organisation and methods అనే ఒక శాఖ ఏర్పాటుచేశాము. Finance Department లో ఉన్న ఉన్నత ఉద్యోగిని జాయింట్ సెక్రెటరీగా జనరల్ అడ్మినిస్ట్రేషన్ లో ఉంచి యివి చూడమన్నాము. వారు మొదట సెక్రెటేరియట్ కే ఆయన కార్యక్రమాన్ని పరిమితం చేసుకొన్నారు. కాని తరువాత Heads of Departments అన్నాము. అంతేకాకుండ ఇది District Administration కు కూడ విస్తరింప జేయాలని నిర్ణయం జరిగింది. ఆయనకు ఇంకా కావలసిన staff యిచ్చి ఆయన చేయవలసిన సూచనలు సకాలములో చేయడానికి, delays తగ్గించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఈ delays జరగడానికి ఇంకా కొన్ని కారణాలు ఉన్నవి. ఏదైనా ఒక ప్రతిపాదన వస్తే, financial implications ఉన్నవి కాబట్టి Finance Department కు వెళ్ళాలని, legal implications ఉన్నవి కాబట్టి Legal Department కు వెళ్లాలని పంపితే అక్కడ ఒక్కొక్క డిపార్టుమెంటులో ఆ ఫైలు కొన్ని రోజులు నిద్రచేయుట జరుగుతోంది హెచ్చు ఫైల్సు Finance department కు పోతుంటవి. Legal Department కు పోయేవి అరుదుగా ఉంటవి Complicated గా ఉండి, legal difficulties ఉన్న ఫైల్సు Legal Department కు వెళ్ళుతవి సర్వసాధారణంగా అధికసంఖ్యలో ఫైల్సు Finance Department కు పోతుంటవి. Delays తగ్గించుటకు ఆలోచించి మంత్రివర్గం ఒక నిర్ణయం చేసింది,—Finance Department యొక్క representative ను—ఒక డిప్యూటీ సెక్రటరీ కాడర్ ఆఫీసరు ఆయా డిపార్టుమెంట్సుకు attach చేయబడితే మంచిదని నిర్ణయం చేయడం జరిగింది ఆ రకంగా P.W.D. లో Health, Local Administration, Agriculture లో ముగ్గురు సెక్రెటరీలు ఉన్నట్లు నాకు తెలుసు. వారు అక్కడ ఉండడంవల్ల వెంటనే ఆ Finance Department Advisor తో ఆ డిపార్టుమెంటు సెక్రటరీయో, డెప్యూటీ సెక్రటరీయో కూర్చొని మాట్లాడుకొని ఆ ఫైలును త్వరగా పంపుటకు వీలుగా ఉంటుందని ఆరకంగా చేశాము. ఇది ఇటీవల జరిగిన కార్యక్రమము. ఇది బాగా జరుగుతోందని అనుకొంటున్నాను. మిగతా డిపార్టుమెంట్సుకు కూడ విస్తరింప జేయడానికి ప్రయత్నిస్తాము.

ఎక్నోశేగారు తమ ఉపన్యాసంలో సెలవిచ్చారు వెనకటి హైదరాబాదు గవర్నమెంటు, కరప్షన్ తగ్గించుటకు, administration లో efficiency పెంచుటకు ఒక కమిటీని వేశారని, ఆ కమిటీ ఏమి అయినదని అడిగారు. ఆ కమిటీ సిఫార్సులు నావద్ద ఉన్నవి. వాటిని అమలు పరిచారు. కొంత improve అయినది హెచ్చుగా జరగలేదు.

కొంతమంది సభ్యులు మాట్లాడుతూ రాజగోపాలనాయుడుగారు వాడూ గోర్వాలా కమిటి రిపోర్టు, ఆపిల్ బీ రిపోర్టు– ఆ రిపోర్ట్సు అన్నీ చర్చించారు. ప్రభుత్వం కొన్ని రికమెండేషన్సు అంగీకరించింది. అయితే మొన్న ఆర్థిక శాఖామాత్యులు ఇక్కడ సర్వసాధారణ చర్చకు సమాధానము యిస్తూ చెప్పిన విషయం జ్ఞాపకంచేస్తున్నాను. మేము ఒక Administration Reforms Committee వేయాలనుకొన్నాము. ఆ కమిటీని వేసిన తరువాత వారు ఈ గోర్వాలా రిపోర్టు, ఆపిల్ బీ రిపోర్టు లేక ఇంతకుముందు హైదరాబాదు గవర్నమెంటు నియమించిన కమిటీరిపోర్టు, Economy Committee's recommendations, ఇంకా సెక్రెటరీస్ చెప్పే విషయాలు ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని సమగ్రంగా పరిశీలనచేసి త్వరలో ఒక నివేదిక ఇస్తారని భావిస్తున్నాము. ఆ నివేదిక ప్రకారము రిఫారమ్సుచేసుకుంటే delays తగ్గుతాయని, delays కూడ corruption కు కారణం అంటున్నారు కాబట్టి corruption కూడ తగ్గించడానికి వీలుఉంటుందని నేను భావిస్తున్నాను.

గౌ. సభ్యులు corruption సంగతి చెప్పారు. దాని విషయం కూడ ఆర్థిక శాఖామాత్యులు తమ జవాబులో చెప్పారు. Anti-corruption Department ఒకటి create చేద్దామనుకొంటున్నాము. పాత హైదరాబాదు రాష్ట్రములో దీనికి సంబంధించి ఒక చట్టము చేశారని వింటున్నాము. ఆచట్టాన్ని కూడ పరిశీలన చేయవలసియున్నది. కొంతమంది మిత్రులు మాట్లాడుతూ లంచగొండితనం తగ్గించడానికి బొంబాయి ప్రభుత్వంవారు ఏవో కొన్ని చర్యలు తీసుకొన్నారని అన్నారు. ఆ రాష్ట్రములో ఏవిధముగా జరుగుతున్నదో తెప్పించి పరిశీలనచేయవలసియున్నది. తరువాత కాన్‌స్టిట్యూషన్‌లో fundamental rights గాని, ఇంకా service conditions కు సంబంధించి గాని కొన్ని హక్కులు ఉద్యోగులకు ఉన్నవి. ఆ హక్కులకు భంగముకలగకుండ ఏదైనా చేయుటకు అనగా ultra vires కాకుండచేయుటకు వీలుంటే ఆవిధముగా చేసి ఈ లంచగొండితనం తగ్గించుటకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. అయితే ఈ లంచగొండితనం ఒక్క ఉద్యోగులలోనే ఉన్నదా, ఇతరులలో లేదా? ఇది one way traffic గానే ఉన్నదా? ఆఫీసర్సునే నిందించాలా? లంచం ఇచ్చేవారిని నిందించ నవసరంలేదా? మైనింగ్ లైసెన్సు కొరకు వచ్చేవారు

ఒకాయన రు. 4 వేలు యిస్తానంటే, ఇంకొక ఆయన వచ్చి రు. 10 వేలు యిస్తాను— లైసెన్సు యివ్వమని, మరొకఆయన వచ్చి రు. 20 వేలు యిస్తాను— తనకు యివ్వమని అంటారు. ఇది ఏమి న్యాయమని అడుగుతున్నాను. అందువల్ల ప్రజలలో కూడ morale అనేది పెరగాలి గాని, కేవలం ఉద్యోగులకే అవినీతిని పరిమితంచేసి, వారే దుర్మార్గులు అనుట పొరపాటేమో ! ఉద్యోగులలో కూడ మంచివారు ఉన్నారు.

ఎక్స్ప్రెస్‌గారు చెప్పినట్లు ఉద్యోగులు అంతా లంచగొండులు అని పదేపదే చెప్పడమువల్ల కూడ వారిలో demoralization వస్తుందేమోననే భయము నాకు కలుగుతోంది ఇట్లా చెప్పడంవల్ల ఆఫీసర్సును protect చేస్తున్నానని కాదు. ఎవరైనా దుర్మార్గుడైన ఆఫీసరు ఉంటే, అటువంటివారిమీద కఠినమైన చర్య తీసుకొని dismiss చేయుటకు కూడ ప్రభుత్వము సిద్ధముగా ఉన్నదని మనవి చేస్తున్నాను. జనరల్‌గా సొసైటీ కూడ బాగుపడే విధానాలు మనం ఆలోచించాలి డా. రాధాకృష్ణన్‌గారి పుస్తకం చదువుతుంటే ఒక వాక్యం కనబడింది— సొసైటీని బాగుచేయాలి. దేశం బాగుపడాలి, నైతికంగా మనం ఉద్ధరణకావాలి, అనే మాటలు చెబుతూంటారు— అంటే సొసైటీ ఎట్లా బాగు పడుతుంది ? సొసైటీ బాగుపడటం అంటే ఈ కోట్లాది జనమును ఒక్కసారి బాగుచేస్తామా ? అనికాదు—సంఘంలో ఉండే ఒక్కొక్క వ్యక్తి బాగుపడితే, తనకుతాను ఉద్ధరించుకొనుటకు ప్రయత్నము చేస్తే, అప్పుడు సంఘము బాగు పడుతుంది— అని డా. రాధాకృష్ణన్‌గారు వ్రాసిన మాట నాకు జ్ఞాపకం వస్తోంది. అందువల్ల అతను ఉద్యోగిగాని, ఉద్యోగేతరుడు గాని ఎవరైనాసరే తన నైతికస్థాయిని పెంచుకొనుటకు, దేశం యొక్క కీర్తిప్రతిష్ఠలను ఇనుమడింప జేయుటకు ప్రయత్నముచేయుట అవసరం. అందులో ఉద్యోగస్తులు, రాజకీయవేత్తలు, వ్యాపారస్తులు, వకీల్సు, డాక్టర్సు, అందరూ వస్తారు. ఆ రకంగా అందరూ ప్రయత్నం చేయాలి. అంటే ఇప్పుడు మనము తలపెట్టిన ప్రయత్నము మానుకోవడం అని కాదు. ఈ ప్రయత్నము చేస్తూ సర్వసాధారణంగా ప్రజల నైతిక స్థాయిని పెంచుటకు మనమందరం కూడ ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : యూనివర్సిటీస్‌లో ఏమైనా Moral Education ప్రవేశపెడతారా ? ఇదివరకు లేదు.

శ్రీ డి. సంజీవయ్య : ఉంటుంది. కాని అవి అటానమస్ బాడీస్. వారి సిలబస్, వారి కార్యక్రమాలు వారు ఆలోచన చేసుకోవాలి. అందులో విశ్వవిద్యాలయాలకు సంబంధించి నాబోటివాడు సలహాలుయిచ్చే పరిస్థితిలో ఉండదేమో ! అది ఒక technical aspect అయిపోయింది.

మిస్టర్ స్పీకర్ : అక్కడనుంచే ఈ గ్రాడ్యుయేట్సు ఉద్యోగస్థులు వస్తున్నారు.

శ్రీ డి. సంజీవయ్య. అవును. అక్కడ తయారయినవారే ఇక్కడ ఉద్యోగులుగా వస్తున్నారు. ఆ విషయంలో ఆలోచనలు చేయుటకు పెద్దలు అంతా ఉన్నారు. డా రాధాకృష్ణన్‌గారు, డా. లక్ష్మణస్వామి మొదలియార్ గారు, మొదలైన పెద్ద పెద్ద విద్యావేత్తలు, యూనివర్సిటీ గ్రాంట్సుకమిషన్ చైర్మన్, మెంబర్సు వారంతా చాలమంది ఉన్నారు వారు ఈవిషయం ఆలోచించి ఒక నిర్ణయానికి వస్తారని, ఆ నిర్ణయాన్ని అమలుపరచిననాడు మన దేశానికి తప్పక లాభదాయకంగా ఉంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ బద్దం ఎల్లారెడ్డిగారు చర్చను ప్రారంభిస్తూ procedure change కావాలి అని చెప్పారు."Administrative Reforms Committee వేస్తామంటున్నారు ఇదివరకు ఎన్నో కమిటీలు వేశారు. ఆ report లన్నీ బుట్టదాఖలా అయినాయి" అని అన్నారు. ఏవి బుట్టదాఖలా అయినాయో నాకు అర్థంకాలేదు ఒకటి రెండు ఏమైన బుట్టదాఖలా అయి ఉంటే ఉండవచ్చు. ఇటీవల హనుమంత రావు కమిటీ వచ్చింది. ఆ కమిటీ సిఫార్సులను implement చేశాము Pay Committee report వచ్చింది. వచ్చిన మరునాడే implement చేశాము. Pay Committee రెండవ report వచ్చింది. వచ్చిన మరుక్షణమే implement చేయడం జరిగింది. Agricultural Minimum Wages Committee report వచ్చింది. దానిని కూడ వెంటనే అమలు జరపడానికి Cabinet meeting లో పెట్టమని నేనుకూడ వ్రాశాను. త్వరలోనే నిర్ణయం జరుగు తుంది. Financial implications ఉండేటటువంటి reports నన్నిటినీ శీఘ్రంగా పరిశీలనచేసి అమలు జరుపుతున్నది. అందువల్ల యిది న్యాయమైన విమర్శ కాదేమోనని నా భావం. Assurances గురించి కూడ వారు చెప్పారు నేను యిదివరకే సమాధానం యిచ్చాను. రామకృష్ణరాజుగారు లలితకళలకు యింకా ఎక్కువ ప్రాధాన్యత యివ్వాలి. వీలు అయితే లలితకళలకు సంబంధించి ఒక మంత్రి ఉంటే బాగుంటుంది. మంత్రి లేకపోతే ఒక శాఖనైన ఏర్పాటుచేస్తే మంచిది అన్నారు. దానికి ఎక్కువ ప్రాధాన్యత ఆంధ్రప్రభుత్వమే యిచ్చినదని నేను అనుకుంటున్నాను, ఇప్పటికే సాహిత్య అకాడమి, సంగీత నాటక అకాడమి ఉన్నవి. లలిత కళలకు యింకొకటి అకాడమి ఏర్పాటు చేస్తానని మన విద్యాశాఖ మంత్రిగారు సెలవిస్తున్నారు. Theatre సంగతి కూడ వారు చెప్పారు. దాని విషయమై Government of India తో సంప్రదింపులు జరిగిన సంగతి రాజుగారికి తెలుసు. ఇటీవలనే గోపాలరెడ్డిగారు ఉత్తరం వ్రాశారు. Income Tax Department వారు కూడ site మేము యిస్తు

న్నాము, **Theatre** కట్టుకోండి అని చెప్పినారు. దానికి **budget** లో 10 లక్షల ధనం కేటాయించబడింది. అది చాల ఆదర్శప్రాయమైన **theatre** అవుతుందని అనుకుంటున్నాను. సినిమాలవల్ల నాటకకళ అదృశ్యమైపోతోంది అని అన్నారు నాటకకళను ఉద్ధరించడానికి సర్వవిధాల ప్రయత్నం చేస్తాము. పాండవ ఉద్యోగ విజయాలు అనే సినిమా **pre-view** లో 10నిముషాలు కూర్చునే భాగ్యం కలిగింది. వారి ప్రక్కనే కూర్చోవడం తటస్థించింది నాటకకళలో నాకెంత అభిరుచి ఉన్నదో వారికి తెలుసు ఇప్పుడు ఉండే మంత్రులు అంతా ఉత్సాహం చూపు తున్నారు. కాబట్టి కళలకు చాల ప్రాధాన్యత వస్తుందని నేను భావిస్తున్నాను. "పటాస్కర్ కమిటి రిపోర్టు **First April** నుంచి అమలులోకి వస్తుంది. 100 కి 100 వాళ్ళు అరవవాళ్ళు ఉన్న ప్రాంతాలు అక్కడికి పోతున్నాయని. 100 కి 100 వాళ్ళు తెలుగువాళ్ళు ఉన్న ప్రాంతాలు యిక్కడికి వస్తున్నాయనికాదు 51, 49 అనే **principle** ప్రకారం పోతున్నారు. కాబట్టి తెలుగుపిల్లలకు అక్కడ చదువుపర్పాట్లు ఏమైన చేస్తారా ?" అని అన్నారు ఊటీలో మన ఆర్థికశాఖమంత్రి • బ్రహ్మానంద రెడ్డిగారు, పట్టాభి రామారావుగారు, మద్రాసు మంత్రులు **border areas** లో ఉన్న మిగతా మంత్రులంతా కూర్చుని **minorities** యొక్క విద్యాసౌకర్యాల విషయం మాట్లాడినారు అటువంటి వారికి రక్షణ కల్పించడానికి మద్రాసు ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి వారికి ఆ ఏర్పాటు ఈ ప్రభుత్వం చేయగలదని నేను హామీ యిస్తున్నాను **Rural Communication** మొదలైనవన్ని బాగుచేయాలి గ్రామాలకు వైద్య, విద్యా సౌకర్యాలు ఏర్పాటుచేయాలి **Electricity** కి సంబంధించి, రోడ్లకు సంబంధించి **Master Plans** తయారుచేయాలి అన్నారు. **Master Plans** కొంతవరకు రోడ్లకు సంబంధించి తయారు అయినాయి **Electricity** కి సంబంధించి నేను చెప్పలేను. ఒక **plan** ప్రకారం అభివృద్ధి చేసుకుంటే మంచిదని నేను భావిస్తున్నాను.

శ్రీమతి అమ్మన్న రాజాగారు చెప్పిన విషయాలకు నేను యిదివరకే సమాధానం చెప్పాను. **Food** విషయం చెప్పారు. "ఎక్కడచూచినా కల్తీ ఆహారపదార్థాలు అమ్ముతున్నారు. ఇది చాల అన్యాయంగా ఉన్నది. ఆరోగ్యమే చెడిపోతున్నది. ప్రజలకు నష్టకరంగా హానికరంగా ఉన్న"దని వారు అన్నారు. వారితో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. ఇదివరకే చట్టాలు ఉన్నాయి. వాటిని అమలు పరచే ఉద్యోగులు **Municipality** లోని **Sanitary Inspectors**. నేను కొంత కాలం ఆరోగ్యశాఖకు మంత్రిగా ఉన్నానుకాబట్టి వారు ఎట్లా పనిచేస్తారో నాకు తెలుసు. వారివిషయం చాల జాగ్రత్తగా చూడాలని ఆరోగ్యశాఖ మంత్రిగారికి నేను మనవిచేస్తున్నాను. ఈ **Sanitary Inspectors** ప్రొద్దునే

బయలుదేరి సైకిలుమీద 4 rounds తిరిగి ఏ కాఫీహోటలులోనో కూర్చుంటారు అక్కడ వారికి free tiffin, free coffee కావలసినవన్నీ జరుగుతూ ఉంటాయి. నేను స్వయంగా చూశాను. వారిచే చక్కగా పనిచేయించడానికి ఆరోగ్యశాఖ మంత్రిగారు శ్రద్ధ తీసుకుంటారని, నేనుకూడ సర్వవిధాల ప్రయత్నం చేస్తానని మనవిచేస్తున్నాను. వారు గట్టిగా పనిచెసినట్లయితే towns కు సంబంధించి కల్తీ ఆహారపదార్థాలు అమ్మబడవని నాకు గట్టిగా తెలుసు గ్రామాలలో యిటువంటివి జరగవు. మంచిపాలు, మంచినెయ్యి దొరుకుతాయి. పట్టణాలలో కల్తీ ఉంటుంది. కనుక తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

Promotions లో న్యాయం చేయాలి అన్నారు. Promotions లో న్యాయమే జరుగుతుంది. ఒకవేళ ఎక్కడైన అన్యాయం జరిగినప్పుడు ఎవరు అయితే promoting authority గా ఉంటారో ఆయనపైనఉండే authority కి appeal చెసుకుంటే వాళ్లు పరిశీలన చేయడానికి వీలుఉంటుంది కాబట్టి ఎక్కడైన పొరపాటు జరిగి ఉన్నట్లయితే వారు ఆవిధంగా appeal చెసుకుంటే పై officer లు...............

శ్రీ పి. రాజగోపాలనాయుడు (తవనంపల్లి): Promotions లో confidential sheets ఉండడంవల్ల అన్యాయం జరుగుతున్నది

శ్రీ డి సంజీవయ్య: Confidential sheets లేవనుకోండి తీసివేస్తాము. తీసివేసి ఏపద్ధతిమీద promote చేద్దాము. నలుగురు ఉన్నారు నలుగురిలో ఎవరికి promotion యివ్వాలి? దేనిమీద ఆధారపడి యివ్వాలి? అదికూడ సలహాయిస్తే సంతోషిస్తాను

మిస్టర్ స్పీకర్ Seniority ఒక qualification.

శ్రీ పి. రాజగోపాలనాయుడు: Record sheets పెట్టమని చెప్పాను. Record sheets పెట్టినట్లయితే బాగుంటుంది.

శ్రీ డి. సంజీవయ్య: అధ్యక్షులవారు శెలవిచ్చినట్లు seniority ఒక qualification. ఇద్దరు B. A. చదువుకున్నవారు ఉన్నారు. ఒక ఆయన సీనియరు. ఒక ఆయన జూనియరు. కాని Junior అయిన ఆయన చాల దిగ్విజయంగా పనిచేస్తున్నాడు. Very efficient, very able, sparkling brilliance గలవాడు. అట్లాంటప్పుడు అతనికి promotion యివ్వవలెనా, లేక దద్దమ్మ అయినా, ఏమీ పనిచేయకపోయినా, ఎంచగొండి అయినా, B. A. చదువుకొన్నాడు అని senior అని ఆయనకు యివ్వవలెనా? అందువలన confidential records కొంతవరకు సహాయపడతాయి. Confidential records లో కూడ కొంత లోటు ఉన్నది. పై ఆఫీసరు inspection కు వచ్చి

నప్పుడు క్రింది ఆఫీసరు సరిగామూస్తే సరిగా వ్రాస్తాడు. సరిగా మూడకపోతే 'inefficient' అని వ్రాస్తాడు అనే అపవాదు ఉన్నది. కాని అతను ఒక్కడే కామి వ్రాయవలసింది. ఇంకా చాల మంది వ్రాయవలసి ఉంటుంది. ముందు ఒక కలెక్టరు వ్రాస్తాడు. ఆయన transfer అయితే యింకొక కలెక్టరు వస్తాడు. ఆ కలెక్టరు మంచివాడుగా ఉండవచ్చు, బాగా వ్రాయవచ్చు. Throughout ఒక ఆఫీసరే ఉంటే ఆ ఆఫీసరు క్రింద ఈయన నలిగి పోతున్నాడు......

శ్రీ పి సుందరయ్య. ఒక ఉద్యోగిమీద ఒక officer adverse remark వ్రాస్తాడు. తరువాత వచ్చిన officer ఆ confidential records చూసి నప్పుడు అంతకుముందు వచ్చిన officer అతనిమీద adverse remark వ్రాశాడు కాబట్టి అతనిని గురించి prejudice ఏర్పరచుకునే అవకాశం కలుగుతుంది. అందుచేత records ను బట్టి గాకుండా promotions సమయంలో public test పెట్టి అందులో బాగా వచ్చినవాళ్ళను promote చేయవచ్చు. ఆ పద్ధతి చేస్తే ఉపయోగం ఉంటుందేమో ఆలోచిస్తారా?

మిస్టర్ స్పీకర్. Confidential records తీసివేయమంటారు.

శ్రీ డి. సంజీవయ్య : ఎవరిమీద అయితే adverse remark వ్రాయబడిందో అది వెంటనే ఆ ఉద్యోగికి తెలియపరచాలి "నా మీద చేసిన adverse remark న్యాయమైనది కాదని" ఆయన సంతృప్తికరమైన సమాధానం యిస్తే ఆ adverse remark ను expunge చేయడంకూడ జరుగుతుంది సుందరయ్య గారు చెప్పినట్లు ఒక officer adverse గా వ్రాసివెళ్ళాడు ఇంకొక ఆఫీసరు వచ్చి "Previous officer adverse గా వ్రాశాడు కాబట్టి నేను కూడ దీటో వేస్తాను. మక్కీకిమక్కీ వ్రాస్తాను" అంటే అతను సరైన ఆఫీసరు కాదని నా అభిప్రాయం. క్రింది ఉద్యోగి యొక్క మనస్తత్వాన్ని తెలుసుకుని, బాగా పని చేస్తున్నాడో, లేదో తెలుసుకుని, అతని యొక్క work ను బట్టి, తన యొక్క experience ను బట్టి వ్రాయాలిగాని ఇంతకుముందు ఉన్న Collector. యింతకుముందు ఉన్న పెద్ద ఉద్యోగి adverse గా వ్రాశాడు కాబట్టి నేను కూడ దానికి concur వేస్తాను అంటే ఆయన ఎందుకు ఆ పెద్ద ఉద్యోగంలో ఉండాలో నాకు అర్థంకాలేదు. ఆ రకంగా జరగదు. ఒకవేళ జరిగిఉండవచ్చునేమో నేను చెప్పలేను. ఆ విధంగా జరగకూడదు. జరగదని కూడ నేను హామీ యిస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య : చాలమంది బాధ్యత కలిగిన ఉద్యోగస్థులే confidential reports గురించి నాతో వ్యక్తిగతంగామాట్లాడుతున్నప్పుడు—పేర్లు

చెప్పడం న్యాయం కాదు. "సామాన్యంగా ఒక officer వ్రాస్తే రెండవ officer prejudice అవుతూఉండడం సహజం" అని చెప్పారు. 20, 30 ఏళ్ళ నుంచి service లో ఉన్న ముఖ్యమైన ఉద్యోగస్తులు చెప్పిన మాట యిది.

శ్రీ డి. సంజీవయ్య : వారి అనుభవం అట్లా ఉన్నదేమో. అట్లా ఉన్నట్లయితే officer లు న్యాయం చేయడంలేదని నా అభిప్రాయం. ఆ రకంగా జరగకుండా చూడడానికి......

మిస్టర్ స్పీకర్ : ప్రతి case లోను అతనికి inform చేస్తే బాగుంటుందేమో!

శ్రీ డి. సంజీవయ్య . Adverse remarks రెండు రకాలు. ఎవరి మీద అయితే adverse remark వ్రాయబడిందో అతనికి communicate చేస్తే అతను improve కావడానికి వీలుఉంటుంది. "He is lazy" అని అన్నారు అనుకోండి. "నన్ను lazy అంటున్నారు, శ్రద్ధగా పనిచేద్దాము" అని అతను improve కావడానికి వీలుఉంటుంది. Improve కానటువంటివి కూడ కొన్ని ఉన్నాయి. అటువంటివి communicate చేసికూడ లాభంలేదు He is dull, he is not intelligent అంటారనుకోండి. Intelligence ఎక్కడ కొనుక్కు తెచ్చుకుంటాడు. ఎట్లా improve చేసుకుంటాడు. అందువల్ల improve చేసుకోడానికి scope కలిగినటువంటి adverse remarks అయితే communicate చేస్తారు.

శ్రీమతి సి. అమ్మన్నరాజా (అత్తిలి) . 'Tactless' అని వ్రాస్తూ ఉంటారు confidential records లో. Tactless అంటే వాళ్ళు ఎలా improve కావాలి ? ఏమిచేయాలి ?

శ్రీ డి. సంజీవయ్య : అది improve కావచ్చు. 10 మంది వచ్చినప్పుడు వాళ్ళతో ఎట్లా మాట్లాడాలి ? రండి, కూర్చోండి, ఏమిటి సమాచారం అని విచారించాలి గాని, "ఆ, ఏమి, వచ్చినారు" అంటే- అది tactful గా ఉన్నట్లా? అందుచేత tactless అని కూడ వ్రాయవచ్చు. "How are his relations with the public?" అనేది కూడ ఒక item. అందువల్ల tactful గా courteous గా......

శ్రీ పి. సుందరయ్య : వాళ్ళు దిద్దుకొని improve అయ్యేందుకు గాను ప్రతి adverse remark—"He is not intelligent" అని వ్రాసినా సరే, వాళ్ళకు చూపించేటట్లు చేస్తారా ?

శ్రీ డి. సంజీవయ్య : ఆ పద్ధతి యిప్పుడు లేదు. ఈ రకంగా జరిగితేనే బాగుంటుందని అనుకుంటున్నాం.

శ్రీ యస్ వేమయ్య (బొబ్బిలిరెడ్డిపాలెం-రిజర్వుడు) ఒక చిన్న విషయం. అమెరికా మొదలైన యితర దేశాలలో **confidential files** కు బదులుగా **open files** వుంటాయి. 'ఇదిగో నువ్వు యీ పనిలో **delay** చేశావు' అని అందులో వ్రాస్తారు ఆ విధంగా వారి **merit** ను గమనించడానికి యిక్కడ మనకున్న అభ్యంతరా లేమిటి? నా అనుభవంలో యీ **confidential files** వలన చాలా యిబ్బందులు ఏర్పడడం నాకు తెలుసు నూటికి ఏ ఒకటో, రెండో శాతము తప్ప తక్కినవాటిలో **adverse remarks communicate** చేయడంలేదని నేను గట్టిగా చెప్పగలను అట్లా **communicate** చేస్తే కొంత వరకు **rectify** చేయవచ్చు. అదికూడా జరగడంలేదు.

శ్రీ డి సంజీవయ్య: **Communicate** చేయడం, కొన్ని సందర్భాలలో **expunge** చేయడం నా అనుభవంలో నాకు తెలుసు. **As Minister I have done it.** ఆయన అనుభవం వేరుగా వుంటే నేనేమి చెప్పలేను.

ప్రతి కమిటీలోను **ladies** కు **representation** యివ్వాలి అన్నారు. అది సాధ్యమైనంతవరకు చేస్తున్నాం. ఇటీవల, తిరుపతి దేవస్థానమునకు సంబంధించిన కమిటీలో తప్పకుండా **representation** యిస్తామని మంత్రిగారుకూడ అమ్మన్న రాజాగార్కి సమాధానం యిచ్చారు

శ్రీ బత్తిన రామకృష్ణారెడ్డిగారు అనేక విషయాలు చెప్పారు వారు చెప్పిన వాటిలో ముఖ్యమైనది—"గ్రామాలను చూడండి, గ్రామాలను అభివృద్ధి చేయండి, గ్రామాలను మరచిపోతున్నారు" అన్నారాయన. గ్రామములను మరచిపోలేదని మనవిచేస్తున్నాను. **Community Development Programmes. National Extension services** యివన్నీ వాటికొరకు ఉద్దేశింపబడినవే. **Rural Electrification, Rural Communications** కొరకు హెచ్చుగా ధనము ఖర్చుపెట్టబడుతున్నది. వికేంద్రీకరణ సిద్ధాంతమును బట్టియే మన దృష్టి గ్రామములవైపు వున్నట్లుగా గుర్తించవచ్చును. పంచాయితీలకు, పంచాయితీ సమితులకు ఆర్థిక సంపత్తిని చేకూర్చడం, ఎక్కువ అధికారాలను యివ్వడంవంటివి జరుగుతున్నవి. గ్రామములు బాగుపడతవనే ఆశ నాకున్నది. ఇంతవరకు జరిగినది కొద్దియే అయినప్పటికి, ఇంకను జరుగవలసినది చాలా వున్నదనే విషయముతో నేనుకూడ ఏకీభవిస్తున్నాను. గ్రామములను అభివృద్ధి చేయాలి. ఆంధ్రదేశమేగాక, భారతదేశము అంతయు పల్లెసీమలతో నిండి యున్నది. ఈనాడు నూటికి 83 వంతుల మంది పల్లెటూళ్ళయందు జీవించుచున్నారు. మిగతా 17 వంతులమంది మాత్రమే పట్టణములయందు జీవించుచున్నారు. విద్యా, వైద్యం, రహదారి మొదలైన సౌకర్యాలు పల్లెపట్టులకు కలిగించాలి. రైతులు పంటలను సక్రమముగా పండించుకొనుటకు వీలుగా

సక్రమమైన నీటివసతులు కలిగించాలి. మంచి విత్తనాలు, మంచి ఎరువులు అందజేయాలి. అయితే నీటి పంపకములో ఏజన్సీలయందు కొంత లోపము జరుగుతున్నమాట వాస్తవము. ఈ లోపములను సవరించి మనం రైతుకు సదుపాయం కలుగజేయవలసి యున్నది.

శ్రీ ఎక్కోబేగారు చెప్పిన విషయాలకు నేను సమాధానం చెప్తాను సిటీ కోర్టులు అధ్వాన్నంగా వున్నవని, చేపలమార్కెట్టులలాగా వున్నవని, వాటికి ప్రత్యేకంగా భవనాలు కట్టించవలయునని చెప్పారు. బడ్జెటులో ప్రొవిజన్ వుంది. ఈ సంవత్సరం సిటీకోర్టుల కొరకు తప్పక భవనాలు నిర్మింపబడతాయి.

**'High Court Press needs improvement'** అని ఆయన చెప్పారు. హైకోర్టు ప్రెస్ మాత్రమే కాదు, ప్రభుత్వముయొక్క ప్రెస్ ఎలాగున్నదో పరిశ్రమల మంత్రిగారి సమాధానములో తెలిసేవుంటుంది. ప్రెస్సులు సంతృప్తికరముగా పని చేయడములేదు. ఇదివరకు నేను ముఖ్యమంత్రిగారి తరపున ఒక ప్రశ్నకు సమాధానం చెబుతున్నప్పుడు వావిలాల గోపాలకృష్ణయ్యగారు నాకు చెప్పారు. "అయ్యా! మీకు తెలియదు. అక్కడ చాలా మెషినరీ దుమ్ములో పడివుంది. మీరు వి. వి. సుబ్రహ్మణ్యంగారిని తనిఖీ చేయమని పంపించారు. ఆయన వచ్చినప్పుడు అవి కనిపించకుండా చేశారు. దానిని దాచేస్తున్నారు. అందువలన **surprise visits** చేసి, అక్కడవున్న మెషినరీనంతా వుపయోగము లోనికి తీసుకొనివచ్చి, హెచ్చుగా **print** చేయడానికి, బాగా **print** చేయడానికి, త్వరగా **print** చేయడానికి ప్రయత్నం చేయండి; బయటవుండే ప్రెస్సులకు ఎంతో **work** యిస్తున్నారు." అని చెప్పారు. ఇటీవల నాకు దానికి సంబంధించిన ఒక **file** వచ్చింది. ఆ విషయంలో కొంత చర్య తీసుకొనబడింది అని మనవిచేస్తున్నాను,

త్వరగా వాటిని అభివృద్ధిచేయుటకు ప్రయత్నిస్తున్నాం. ఇక్కడవున్న గవర్నమెంటు ప్రెస్ కంటే కర్నూలులో ఉన్న ప్రెస్సు కొంచెం పనిబాగుగా చేస్తుందని నేను విన్నాను. దానిని కూడా అభివృద్ధి చేయవలయు ననుకుంటున్నారు. అన్ని ప్రెస్సులకు సంబంధించి అభివృద్ధికొరకు కృషి జరుగుతున్నదని మనవిజేస్తున్నాను.

డాక్టర్ రంగయ్యగారు కొల్లేటి ద్వారా కైకలూరుకు రోడ్డు వేయమన్నారు. అది రెండు జిల్లాలకు అనువగు రోడ్డు అవుతుందని చెప్పారు. అది సాధ్యమో, కాదో చూడాలి. అవినీతినిగురించి వారుకూడ మాట్లాడినారు.

శ్రీ వాగినేని వెంకయ్యగారు తాలూకాస్థాయిలోకూడ పరిపాలన తెలుగు భాషలో చేస్తున్నందుకు అభినందనలు తెలిపారు. వారికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. పరిపాలనలో జాప్యం ఉన్నదని అన్నారు.

లంచగొండితనం హెచ్చుగా ఉన్నదని ఆనందరావుగారు, మిగతావారు చెప్పారు

శ్రీ మాధవరావుగారు చెప్పిన విషయాలకు హోంశాఖామాత్యులు జవాబు చెప్పారు

శ్రీ కాశిం వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ మంత్రులేమీ ప్రజలు చెప్పిన మాటలు వినడంలేదు అన్నారు. మేము ప్రజలు చెప్పేమాటలు ఎప్పుడు వినలేదో నాకు తెలియదు. మేము ప్రజల మధ్యనే ఉన్నామే! ప్రజలలోకే పోతున్నామే! పట్టణాలకే పోవడంలేదే! అందువలన వారు నన్ను మరల కలుసుకుని మాట్లాడి, ఎక్కడ మేము ప్రజలకు దూరంగా ఉన్నామో చెబితే దగ్గరకు వెళ్ళడానికి ప్రయత్నిస్తామని వారికి మనవిజేస్తున్నాను. వారు గండిపాలెం ప్రాజెక్టువిషయం చెప్పారు. P. W D పద్దు వచ్చినప్పుడు ఆ మంత్రిగారు దానికి సమాధానం చెబుతారు

శ్రీ ప్రసాద్‌గారు పోలీసువిషయం చెప్పారు. హోంశాఖామంత్రిగారు సమాధానం చెప్పారు.

శ్రీ సి. పి. తిమ్మారెడ్డిగారు మాట్లాడుతూ "అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నవి, ఎక్కడ చూచినా పనులు జరుగుతూనే ఉన్నవి, కొత్తకొత్త కార్యక్రమాలు అమలులోనికి వస్తున్నవి, అంతా బాగానేవుంది; కాని ఏమిటో ప్రజలలో అసంతృప్తి ఉంది" అన్నారు. అది ఏమిటో, ఎక్కడ ఉందో, ఎందుకు ఉందో కనుక్కోవాలి. దానికి తగిన మందు పెట్టాలి. మఠంపల్లి చెరువుగురించి నాకు కూడా ఆయన ఒకసారి చెప్పారు. జర్మన్‌వారు 6 లక్షల రూపాయలు సహాయంగా యిస్తామంటున్నారు. ఆ సహాయమును పొంది, తప్పకుండా ఆ ప్రాంతప్రజలకు సౌకర్యం కలుగజేస్తామని తెలుపుతున్నాను. P. W. D. మంత్రిగారు యీ విషయములో శ్రద్ధ తీసుకుంటారని నేను ఆశిస్తున్నాను.

శ్రీమతి సీతాకుమారిగారు మాట్లాడుతూ నిరుద్యోగాన్ని నిర్మూలించడానికి ఒక మందును చెప్పారు. షావుకార్లకు, బాగా పొలాలుగలవారి పిల్లలకు ఉద్యోగాలు లేకుండా చేయండి, అప్పుడు బీదవారికి ఉద్యోగాలు వస్తాయి అన్నారు. **Constitutional** గా అది వీలుకాదని నేను అనుకుంటాను.

**శ్రీమతి వై. సీతాకుమారి (ఘన్పూర్)** : అధ్యక్షా, ఉద్యోగాలు యివ్వవద్దని కాదు; **first preference** లేకుండా చేయమని చెప్పాను.

**శ్రీ డి. సంజీవయ్య** : అవిధంగా చేయడానికి కూడా వీలు కాదు వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డు ట్రైబ్సు అయినవారికి కొంత రిజర్వేషన్ ఉంటే తప్ప—ఇతను షావుకారు కాబట్టి ఉద్యోగము యివ్వడానికి వీలులేదు అని చెప్పడానికి వీలు కాదనుకుంటాను.

న్యాయంకాదు. ఖర్చుచేయడానికి సత్వరంగా మార్గాలను కనిపెట్టి ఖర్చుచేసి తీరాలి"ని వారికి ఉత్తరువు లిచ్చాను. వారు తప్పకుండా ఖర్చుచేస్తారని నేను భావిస్తున్నాను. Public Prosecutorsను appoint చేయడంవిషయం ఇద్దరు గౌరవసభ్యులు చెప్పారు. కలెక్టరు, జడ్జి పంపించిన పేర్లుకాక వేరే పేరులను ఇక్కడ మేము నిర్ణయిస్తున్నామన్నారు. అట్లా ఎప్పుడూ జరగలేదు. నేను పాత files అన్నీ చూచాను నేను వచ్చినతరువాతకూడ 2, 3 appointments జరిగాయి. కలక్టరు, జిల్లాజడ్జి—ఇద్దరుకలిసి వ్రాసినపేర్లను మినహాయించి ఇంకొక పేరునుమేము import చేయటమనేది జరగనేలేదు. ఒకవేళ జరిగివుంటే, నా దృష్టికితెస్తే, నేను దానిని మార్చడానికికూడ సంసిద్ధంగా ఉన్నాను. అట్లా ఎప్పుడు కూడ జరగలేదు. కాని కొన్నికొన్ని సందర్భాలలో మూడుపేర్లు పంపిస్తారు. సరిగా పరిశీలన చేయకుండా—ఒకరకమైన చరిత్ర గలవారిని ఒకరిని, ఒక కేసులో ఏదోవిధంగా చేసిన ఇంకొకరినీ—యీవిధంగా Police Reports, C I. D. Reports ను బట్టి అసలు bar లోంచే తీసేయాలనేవిధంగా ఉంటేకూడ, అటువంటివి కప్పిపుచ్చి పేర్లు పంపిస్తే అట్లాంటివారిని నియమించడం మంచిదికాదనే ఉద్దేశ్యంతో ఆ పేరుకాక వేరేపేరు పంపించమని అడగడం న్యాయంకాదా అని అడుగుతున్నాను. తిరిగి ఏ పేరు పంపిస్తారో ప్రభుత్వానికి ఏమీ తెలియదుకదా! ఒక bar లో 40 మందో, 50 మందో, 100 మందో ఉండవచ్చు. వారు పంపించిన పేర్లలో మంచివారుగా ఉన్నవారినే appoint చేస్తున్నాము కాబట్టి ప్రభుత్వం ఎవరినో import చేస్తోందనడం న్యాయంకాదు. ఒకవేళ, యీవిధంగా ఉంటే, నా దృష్టికి తెస్తే చర్య తీసుకుంటానని మనవిచేస్తున్నాను

P.W.D. లోను Excise Department లోను corruption ఎక్కువగా ఉన్నదన్నారు. Excise Department లో ఎవ్వరినీ ఏమీ చేయలేదన్నారు. నేను ఆ గౌ॥ సభ్యులు మాట్లాడేటప్పుడే సమాధానం చెప్పాను. నేను నా కలంతోనే ఒక Excise Superintendent ను, ఒక జిల్లా అధికారిని, కొంతమంది ఇన్‌స్పెక్టరులను suspend చేయడం జరిగింది. ఇప్పుడు enquiries జరుగుతున్నాయి. మరి శ్రీ లక్ష్మణ్ గారు వచ్చినతరువాత ఎంతమంచి హితమైనారో తెలియదు. ఆ డిపార్టుమెంటులో తప్పుచేసేవారిపైన తప్పకుండా చర్యతీసుకుంటాము. Excise Department కు సంబంధించి 'మామూలు' అనే పేరు ఉన్నది. కొంతమంది Deputy Collectors ను, ఇతర డిపార్టుమెంటుల నుంచి కొంతమందిని తెచ్చి new blood introduce చేసి ఆ వాతావరణాన్ని మార్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. Direct recruitment కూడ హెచ్చుగా చేసినట్లయితే బాగుంటుందని నేను భావిస్తున్నాను. ప్రభుత్వం ఆలోచిస్తోంది. Corruption లేకుండా చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

ఇక పంచాయతి ఎన్నికలకు సంబంధించి deposits వెనక్కు ఇవ్వలేదని ఒకరు చెప్పారు. 1956 లో మీ ఎలక్షనులు లేవు 1959 లోనే ఎన్నికలు జరిగాయి. ఆ తరువాత డిపాజిట్టులు వాపసు ఇవ్వమని Returning officers గా ఉన్న Deputy Collectors కు ఉత్తరువులు ఇవ్వబడినాయి. అప్పటికే 'ఇవ్వలేదు' అనే complaints వస్తే వెంటనే వాపస్ ఇవ్వవలసినదిగా మళ్ళా instructions యిచ్చాము

శ్రీ రాజగోపాలనాయుడుగారు "Heads of Departments కు కొన్ని అధికారాలున్నాయి; ఆ అధికారాలను వారే నిర్వహిస్తే మంచిది, కాని మంత్రులు జోక్యం కలుగజేసుకుంటున్నారు" అన్నారు. మరి మంత్రులు ఎక్కడ జోక్యం చేసుకొంటున్నారో నాకు తెలియదు కాని Heads of departments చేసిన ఒక పని తప్పు అని ప్రభుత్వానికి తెలిసినప్పుడు ప్రభుత్వం తప్పకుండా ఆ అధికారిని పిలిపించి న్యాయం చేయడం ధర్మమేనని నేననుకుంటున్నాను. లేకపోతే ఇక, ఇక్కడ మంత్రులుండడమెందుకు? Heads of departments, సెక్రటరీలు ఉన్నారు. వారే పనులు చేస్తారు ప్రభుత్వం సాగుతూ ఉంటుంది. ఇక మంత్రులెందుకు? ఎక్కడైనా అన్యాయం జరుగుతూంటే న్యాయం జరిగేటట్లు చేయడానికే మంత్రులు ఇక్కడ ఉన్నారు. మంత్రులు బంధు ప్రీతితో ఎవరికో అక్రమంగా ఉద్యోగం ఇప్పించడానికి ప్రయత్నం చేస్తే అది తప్పు అవుతుంది. కాని ఒక అధికారి Head of Department కాని, సెక్రటరీ గాని తప్పుచేశాడని తెలిసినప్పుడు ఆ కాగితాలు వారి అధికారంలో ఉండినా కూడ వారిని పిలిపించి న్యాయంచేసే అధికారం మంత్రులకు ఉన్నదనే నేను భావిస్తున్నాను.

Co-ordination విషయం కూడ చెప్పారు. నిజంగా co-ordination కావాలి ఊరికే ఆ డిపార్టుమెంటుకూ, యీ డిపార్టుమెంటుకూ files తిరగడం జరుగుతోంది. మంత్రులలో కూడ co-ordination కావాలని నేను భావిస్తున్నాను. ఒక్కొక్కసారి ఒక్క file నలుగురు మంత్రులు చూడవలసి ఉంటుంది. Concerned Minister, ఆ శాఖ మంత్రి. ఆర్థికశాఖ మంత్రి, ముఖ్యమంత్రి— ఈలోపున ఇంకొక మంత్రిగారు ఏదైనా అన్యాయం జరుగుతోంది అంటే వారుకూడ పిలవబడడం జరిగి వారు.... ఈ విధంగా 5, 6 మంత్రులకు సంబంధముంటుందనుకోండి. వీరందరి దగ్గరకు files వెళ్లాలంటే 5, 6 నెలలు పడుతుంది. అట్లాకాకుండా 5, 6 మంది మంత్రులు కలిసి ఒక time fix చేసుకొని, సమగ్రంగా చర్చించుకొని నిర్ణయాలు తీసుకొంటే బాగుంటుందని నా అభిప్రాయం. గత మూడు సంవత్సరాలలో మేము యీవిధంగా చాల సందర్భాలలో చేశాము. విద్యామంత్రిగారు, ఆర్థికమంత్రిగారు, నేను—

ముగ్గురు, నలుగురు మంత్రులం కూర్చుని సమస్యలు పరిష్కారంచేశాము ఇక ముందు కూడ యీ పద్ధతిని అవలంబిస్తాము. Departmental Heads కూడ co-ordination సూత్రాన్ని అనుసరిస్తారని ఆశిస్తున్నాను. ఇప్పుడు planning కు సంబంధించి co-ordination జరుగుతోంది Chief Secretary గారు దానికి Chairman గా ఉన్నారు మిగతా సెక్రటరీలు, డిపార్టుమెంటు అధికార్లు, అందరూ కలిసి మాట్లాడుకుంటారు. Co-ordination ఇంకా ఎక్కువగా వచ్చేటట్లు చెయడానికి ప్రయత్నిస్తాము Irrigation Projects గురించి నిన్న చెప్పిన మాటలు నాకు జ్ఞాపకం ఉన్నాయి. P. W. D. అన్ని విషయాలు చూచినా కూడ రెవిన్యూబోర్డు నుంచి రిపోర్టు రాకపోవడం వల్ల సంవత్సరాల తరబడి పనులు వెనుకబడిపోతున్నాయన్నారు. ఇకముందు అట్లా జరగకుండా శీఘ్రగతిని in a co-ordinated manner చేయించడానికి ప్రయత్నంచేస్తామని మనవిచేస్తున్నాను. Promotions based on confidential reports మంచిది కాదని వారు చెప్పారు

శ్రీ బాగారెడ్డిగారు corruption, delays గురించి చెప్పారు. వారు తమాషాకోసం చెప్పారో, లేక ఒక ఉత్ప్రేక్షాలంకారం కోసం చెప్పారో తెలియదు కాని సెక్రటేరియట్‌లో ఒక order బయటకు వచ్చేటప్పటికి 500, 600 మంది సంతకాలు చేయాలి అన్నారు. Secretariat కు సంబంధించి 500, 600 మంది ఉండరు, హెచ్చుగా ఉన్నదనేమాటగా అట్లా చెప్పారనుకొంటాను. మెదక్ జిల్లాలోని medium irrigation project ఇంకా ప్రారంభించలేదన్నారు. ఈ విషయం P W D మంత్రిగారు గమనించి, తగుశ్రద్ధ వహిస్తారు. బంజరు భూములవిషయం కూడ చెప్పారు. ఇందులో చాల ఆలస్యాలు జరుగుతున్నాయి, 10, 15 సంవత్సరాలైనా కూడ పెనాల్టీలు వేయడం; పేద హరిజనులకు ఇబ్బందులు కలుగచేయడం జరుగుతున్నదన్నారు. ఈ విషయం నేనుకూడ ఆలోచన చేశాను. మిగతా మంత్రులతో కూడ సంప్రదింపులు జరిపాను. ఒక నిర్ణీతమైన సమయం నిర్ణయించి—సంవత్సరం లేకపోతే 14 నెలలు ఆ time లోపల ఈ సమస్యను పరిష్కారం. చేయాలనుకొంటున్నాము. మళ్ళీ మాకు పట్టాలు ఇవ్వలేదు అనిగాని; ఇదిగో అక్కడ పొలం ఉంది, మాకు ఇప్పించండి అనిగాని ఎవరూ, అడుగనక్కరలేకుండా చేయడానికి ప్రయత్నిస్తాము. ఇప్పుడు ఉన్న పొలాన్నంతా ఎవరో ఒకరు దున్నుకొంటూనే ఉన్నారు. అటువంటి భూములను హరిజనులకు పట్టాలపై ఇప్పించాలి. ఒక్కొక్కచోట పెద్దభూస్వామి ఆక్రమించుకొనివుంటే ఆయనను తొలగించాలి; హరిజనులకు ఇప్పించాలి ఈ విషయాలన్నీ ఉన్నాయి కాబట్టే దీనికోసం special staff ను కూడ వేయాలని ప్రభుత్వం consideration లో ఉన్నది. ఈ సమస్యను పూర్తిగా పరిష్కారం చేయాలనే దృఢమైన సంకల్పం యీ

ప్రభుత్వానికి ఉన్నదని నేను మనవిచేస్తున్నాను. శ్రీ పోతరాజుగారు, నర్సింహారావుగారు అనేక విషయాలు తెలియజేశారు. శ్రీ ఒంజయ్యగారు I. A. S. Officers ను technical posts లో వేస్తున్నారన్నారు. వారికేమి అర్థమవుతుందన్నారు ఇప్పుడు మనకున్న Director of Agriculture గారు Agricultural Department లో పుట్టిపెరిగినవారు. Director of Medical Services ఆ డిపార్టుమెంటులోనివారే. Health Department కూడ ఆ విధంగానే ఉన్నది Engineers ఉన్నారు. ఎక్కడైనా administration బాగా లేనిచోట administration ను improve చేయడానికి I. A. S Officers ను వేస్తున్నారేకాని ఇతరత్రా లేదనుకొంటున్నాను. శ్రీ కృష్ణావతారం గారు కూడ అనేకవిషయాలు చెప్పారు. Prohibition ను Police Department నుంచి వేరుచేస్తున్నందుకు చాలసంతోషమన్నారు వారు క్రిందటి సంవత్సరం బడ్జెటుపై general discussion సందర్భంలోకూడ యీ విషయం చెప్పారు. Co-ordination విషయం చెప్పారు. ఇంకా stamps గురించి విశేషంగా చెప్పారు. దానికి హోంశాఖామాత్యులు కొంతవరకు సమాధానం చెప్పారు. మిగతా విషయాలు కూడ ఆలోచించాలి పేదలైన హరిజనులు పొలాలు, బావులు మున్నగు విషయాలలో వారికి ఉండే కష్టాలను తీర్చుకోడానికి కోర్టుకు వస్తే కోర్టు ఫీజు చెల్లించమని వారినడగడం భావ్యంకాదు. ఇదివరకే తీసేశారని తెలుస్తోంది. చాల సంతోషం.

తరువాత శ్రీ బొజ్జా అప్పలస్వామిగారు గోదావరి ఆనకట్ట తలుపులను గురించి కట్టలనుగురించి మాట్లాడారు. వారికి తెలుసు, ఈ బడ్జెటులోనే ఆవిషయమై ప్రస్తావన చేయబడింది. అల్లూరి సత్యనారాయణరాజుగారు, పట్టాభిరామారావుగారు, పల్లంరాజుగారు ఈ విషయంలో తప్పకుండా శ్రద్ధవహించి అందుకు కావలసిన ధనాన్ని ప్రజలనుంచి అప్పురూపంగా సేకరిస్తారని ఆ పని త్వరగా ప్రారంభించబడుతుందని, ఈనాడు 3 అడుగులు ఉండేవి 6 అడుగులు తలుపులుగా మారి ఇంకా హెచ్చు ఎకరాలకు నీటిపారుదల వసతి కలిగి సస్యశ్యామలంగా ఆ ప్రాంతం అంతా అభివృద్ధిచెంది తద్వారా దేశానికంతకు ఆహారధాన్యాలు సరఫరా కావాలని నేను ఆశిస్తున్నాను.

శ్రీమతి కమలాదేవిగారు మాట్లాడుతూ లేడీమినిష్టరుగారికి ప్రశ్నలు వేస్తే ఇంకొకరు జవాబు చెబుతున్నారు, అట్లా చెప్పవచ్చునా అన్నారు కాబినెట్‌కు జాయింటు రెస్పాన్సిబిలిటీ ఉంటుంది కాబట్టి ఆ విధంగా చెప్పవచ్చు. అదీగాక ఆ మంత్రిగారు ఇంతకుపూర్వం అదే శాఖను నిర్వహించారు కాబట్టి కొంచెం హెచ్చు సమాచారం తెలిసివుండడంవల్ల వారు చెప్పారు. శాంక్షన్ అయిన డబ్బు సకాలంలో ఖర్చుకావడంలేదని కూడా వారు అన్నారు. నిజమే.

సోషల్ వెల్ఫేర్‌కు కేటాయించిన ధనం అక్కడక్కడ lapse అవుతున్నది. పేదలకోసము ఏదో వందరూపాయలో, వెయ్యిరూపాయలో చిన్న ఇల్లు కట్టుకోడానికి ఏర్పాటుచేసిన మొత్తాలు lapse కావడం న్యాయంకాదు. అందుచేతనే జిల్లాపరిషత్తులకు ఈ పని అప్పచెప్పినట్లయితే, వారు అక్కడ స్థానికంగా ఉంటారు కాబట్టి త్వరగా ఖర్చుపెడతారనే నమ్మకం ప్రభుత్వానికి ఉంది. అందువల్ల ఆ విధంగా చేయాలనే ప్రయత్నం చేస్తున్నాను. పట్టాభూములలో ఇండ్లు కట్టుకునేటపుడు గ్రామకంఠంగా మార్చినట్లయితే బాగుంటుంది; లేకపోతే రెవెన్యూవారికి పన్ను, మునిసిపాలిటీవారికి పన్ను, అనేకరకాలైన ఇబ్బందులున్నాయని వారు అన్నారు దీని విషయమై రెవెన్యూమంత్రిగారిచ్చిన సమాధానంవల్ల సంతృప్తి కలుగలేదని వారు అన్నారు. నేను కూడా చాలాచోట్ల విన్నాను మిర్యాలగూడా వెళ్ళినపుడు, అనేక ప్రాంతాలకు వెళ్ళినపుడు, ఏ ఊరు వెళ్ళినా, ఏ పట్టణానికి వెళ్ళినా ఇదే విన్నాను. అక్కడ స్థలాలు చాలడం లేదు. ప్రక్క పట్టా భూములున్నాయి. ఏదో రైతుదగ్గర కొనుక్కుంటారు. కొనుక్కొని పదిమంది పది ఇండ్లు కట్టుకుంటారు. రెవెన్యూ పొలం కాబట్టి రెవెన్యూ పన్ను, మునిసిపాలిటీక్రింద ఉంది కాబట్టి మునిసిపాలిటీ పన్ను, ఎన్నో రకాలైన ఇబ్బందులు వస్తున్నాయి. రాష్ట్రం మొత్తంమీద ఉన్న ఇబ్బంది ఇది. ఒకగ్రామానికి, ఒకపట్టణానికి మాత్రమే సంబంధించినది కాదు నేను చాలాచోట్ల విన్నాను. దీనిని తక్షణమే పరిష్కరించవలసిన అగత్యం ఉంది. ఏమీ లేదు-అది అంత పెద్ద సమస్యకూడా కాదు. రివెన్యూనుంచి తీసి వేసి గ్రామకంఠంలో చేర్చామని ఒక ఉత్తరువు వేయడం—అంతే. అందులో procedural గాను legal గాను ఏమైనా difficulties వుంటే పరిశీలనచేసి త్వరగా చేయించడం మంచిది. రివెన్యూ మంత్రిగారు చెప్పింది ఏమిటంటే— పట్టా పొలాల్లో ఇండ్లు కట్టుకోబోతున్నాము; రివెన్యూనుంచి తీసివేసి గ్రామకంఠంగా మార్చండి అని అడిగి ఉండవలసింది; పర్మిషన్ లేకుండా కట్టుకున్నారు అని, ఏమో— దేశంలోని పరిస్థితులదృష్ట్యా, గ్రామాలు పెరుగుతున్నాయి. జనాభా పెరుగుతోంది. అటువంటప్పుడు ఒక గ్రామానికి సంబంధించిన విషయం కాదు ఇది. ఆంధ్ర దేశం మొత్తంమీద ఉన్నది.

మిస్టర్ స్పీకర్ : వారికి అడగాలని కూడా తెలియదు, పాపం !

శ్రీ డి. సంజీవయ్య : అడగాలని కూడా తెలియదు. ఎక్కడ తెలుస్తుంది పల్లెటూళ్ళలో ఉండేవాంకి? అందుచేత దీనిని సత్వరం పరిష్కారంచేయడానికి ఒక జనరల్ ఆర్డర్ —ఒక గ్రామానికి ఒక పట్టణానికి సంబంధించి కాకుండా— మొత్తం మీద వేయాలనే నా అభిప్రాయం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : 1956 లో జి వో. 368 ఇచ్చారు. దానిని ఇంతవరకు implement చేయలేదు. ప్రక్కన ఉన్న వాటిని గ్రామ కంఠంలో కలపాలని ఆ జీ. వో. లో ఉంది.

శ్రీ డి. సంజీవయ్య జీ. వో. ఉంటే ఇంతా చాలా స ం దానిని అమలు జరపండి అని కలెక్టర్లకు గట్టిగా ఉత్తరువులు ఇస్తాం. ఎన్నెన్ని గ్రామాలకు అమలుజరిపారో ఒకరిపోర్టు పంపించండి అని అడగ . ఈరకంగా కట్టుదిట్టాలు చేయవచ్చు ఈవిషయమై తప్పకుండా చేస్తామని హామీ యిస్తున్నాను. Shops and Establishments Act ఇంకా in 'ggrate కాలేదని ఆమె చెప్పారు. దాని విషయమై చట్టం తయారైనది; ఇక సభలో time దొరకడమే. మిగతా బిల్సులో ఇది unimportant అయి న్నది. రేపు జూన్, జూలై సెషన్ వచ్చిందంటే land reforms చాలా ప్రధానమైన figure అవుతాయి. దీనికి time దొరుతుందో లేదో? కష్టం ఒక రోజులో అయిపోతుంది అనుకుంటాను. మరల రీజియనల్ కమిటీకి జాయింటు కమిటీకి పోవలసిన పరిస్థితి వస్తుందేమో? ఏమైనా integration of laws విషయం జాగ్రత్తగా ప్రభుత్వం పరిశీలన చేస్తోంది త్వరగా జరుగుతుందని ఆశిస్తున్నాము,

గోపాలరెడ్డిగారు బంజరు భూములనుగురించి, టాకా సెంట్రైన కో-ఆపరేటివ్స్ సరిగా జరగడంలేదని చెప్పారు. కో-ఆపరేషన్ మంత్రిగారుకు ఇక్కడే వున్నారు. కొన్ని వందల టాకాలు వుంటే దాదాపు 60 బాగా జరుగుతున్నాయని . నేను కో-ఆపరేషన్ మంత్రిగా ఉన్నపుడు నాకు రిపోర్టు వచ్చింది. ఆ 60 ని అయినా marketing societies గా convert చేసి బాగా పని చేయించాలని జిల్లా మార్కెటింగ్ సొసైటీలను పెట్టాలని అపుడ నుకున్నాము. ఇపుడేమి జరిగిందో విచారణచేస్తాము. కోటిరెడ్డిగారు మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధిచేయండి, గ్రామాలను అభివృద్ధిచేస్తే పట్టణాలకు ఎక్కువ జనం రారు, ఇపుడు పట్టణాలలో ఎక్కువ జనసమ్మర్దం ఉందికనుక చాలా కష్టాలున్నాయి అని అన్నారు ఒక example కూడా చెప్పారు.. ప్రొద్దుటూరు తాలూకాకు అంతకు ఒక్కటే హైస్కూలు ప్రొద్దుటూరులో ఉంది. అక్కడ ఉండే నాలుగు ఫిర్కాలలోను నాలుగు హైస్కూల్సు వుంటే ఎక్కడి పిల్లలు అక్కడే చదువుకుంటారు. ఇపుడు చాలా జరుగుతున్నాయి; గ్రామప్రాంతాలలో కూడా రెండువేలు జనాభా ఉన్న చిన్న చిన్న చోట్ల కూడా మిడిల్ స్కూల్సు, హైస్కూల్సు ఏర్పాటుచేస్తున్నారు. అక్కడి ప్రజల అశ్రద్ధో ఏమిటో తెలియదు. ఒక ప్రొద్దుటూరు తాలూకాలోనేకాదు, మొత్తం మీద గ్రామీణ ప్రాంతాలలో విద్యాసౌకర్యాలు మోదలైనవి కలుగజేస్తే పట్టణాలకు జనాభా ఎక్కువగా రాకుండాఉంటుందని మనవిచేస్తున్నాను. మంచయ్యగారు, అనేక విషయాలు

చెప్పారు డిపార్టుమెంట్లుకు సంబంధించిన administrative reports త్వరగా రావడంలేదని చెప్పారు. ప్రతి సంవత్సరం చెప్పడమేతప్ప సరిగా రాకపోవడమే జరుగుతోంది. దానికి కారణాలు కూడా వారే చెప్పారు. 'మీరేమి చెబుతారు-మీ ప్రింటింగ్ ప్రెస్ సరిగా పనిచేయడంలేదు, అది లేదు, ఇది లేదు అని సాకులు చెబుతారు' అని అన్నారు. సాకులు చెప్పడంతో సంబంధంలేకుండా గవర్నమెంటు ప్రింటింగ్ ప్రెస్‌లో ప్రింట్ చేస్తారా, అక్కడ సాధ్యంకాకపోతే మరొకచోటనైనా ప్రింట్ చేస్తారా అనేది ముఖ్యవిషయం. ఏమైనా ఇక్కడ బడ్జెటు సమావేశానికి మనం వచ్చునప్పటికి 1959 వ సంవత్సరానికి కాకపోయినా 1958 వ సంవత్సరానికైనా administrative reports శాసన సభ్యుల చేతులలో లేకపోతే ఏమి ఆధారంగా పెట్టుకుని విమర్శచేస్తారు? 1958 వ సంవత్సరానికి సంబంధించి అయినా ఈరకంగా ఈరకంగా ఈ డిపార్టుమెంటులో జరిగింది, ఇన్ని ఆసుపత్రులు కట్టారు, ఇన్ని రోడ్లు వేసారు. ఇన్ని కార్యక్రమాలు అమలు జరిగాయని దృష్టిలో ఉంటే- 1957 లోను 1958 లోను జరిగిన వాటిని గురించి comparative study చేయడానికి వీలుంటే—1959 కి సంబంధించిన information కొంత డిపార్టుమెంటులనుంచి తెప్పించుకొని—for the first six months కు తెప్పించుకొని - compare చేసి చూస్తే ముందుకు పోతున్నామో, వెనుకకు పోతున్నామో తెలుసుకోవచ్చు. డిపార్టుమెంటులకు సంబంధించిన administrative reports తప్పకుండా అందజేయడానికే సర్వవిధాలా ప్రయత్నం చేస్తాము. సాకులు చెప్పడం లేకుండా అందజేయండి—ఎట్లా అందజేస్తారో, ఏమిబాధ పడతారో—అని మేము ఉద్యోగులకు తెలియజేస్తున్నాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : రాష్ట్రం మొత్తానికి administrative report తయారుచేసి ఇచ్చారు. అవి state administrative officer కు రావడం, అక్కడ edit కావడం - ఈ procedure మూలంగా రెండుమూడు సంవత్సరాలు అవుతోంది

శ్రీ డి. సంజీవయ్య : Procedural delay కాని ప్రింటింగు ప్రెస్సువల్ల delay కాని—I am not interested in knowing the reasons. Administrative reports ఇక్కడకు రావాలి. ఆ విధంగా రావడానికి ఉద్యోగులు ఏమి ప్రయత్నాలు చేయాలో వాటిని చేసి అందజేయాలని ఖచ్చితంగా చెబుతున్నాను.

*Mr. Speaker* : Who will restore the old position. మద్రాసులోను ఆంధ్రలోను కూడా మనకు వచ్చేవి.

శ్రీ డి. సంజీవయ్య : Administrative reports శాసనసభ్యుల చేతుల్లో ఉండేటట్లు సర్వవిధాలా ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను. Justice కు సంబంధించి - కేసుల statistics ఉంటే మంచిదని అన్నారు ఇప్పుడు కొన్ని తెగలిగినాను, హైకోర్టుకు సంబంధించి నా దగ్గరలేవు. హైకోర్టులో కూడా బాగా జరుగుతున్నదనే విన్నాను. డిపార్టుమెంటల్ ఆఫీసర్లు వచ్చి అక్కడ నోట్సు తీసుకోవాలని, legislature secretariat గురించి కూడా, వారు చెప్పారు పబ్లిక్ సర్వీస్ కమిషన్ రికమెండేషన్లతో గవర్నమెంటు differ అయిన కేసులు గురించి వారు చెప్పారు ఒకటి transport కు సంబంధించినది. ఆ ఫైలు తెప్పించి నేను చూశాను, ఎప్పుడో 1951 లోనో 1952 లోనో ఉద్యోగం, అపుడు R T S అని దాని పేరు పెద్దపెద్దవారు సెలెక్టు చేశారు ఆయనను. ఆయన పెద్ద ఇంజనీయర్. సెలక్టుచేసిన తరువాత ఉద్యోగంలో కొంత కాలమైన తరువాత R. T. S వారు తమకు unfit అని వ్రాశారు అప్పుడున్న ప్రభుత్వము 'unfit అని మీరు అంటున్నారు కాని ఇంకా కొంత సమయం ఇవ్వండి, ఒక సంవత్సరం ఎట్లా పనిచేస్తాడో చూచి-watch his work' అనే ధోరణిలో చెప్పింది. మరల అక్కడకు వెళ్లాను. కొన్ని తర్జన భర్జనలైన తరువాత unfit అనే నిర్ణయానికి ప్రభుత్వం వచ్చింది పబ్లిక్ సర్వీసు కమిషన్ వారిని కూడా consult చేసారు. వారు అంగీకరించారు—నిజమే; unfit తీసివేయాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడకపూర్వం, ఆంధ్రరాష్ట్రం కూడా ఏర్పడకపూర్వం, 1951 లోనో 1952 లోనో జరిగినవిషయం ఇది. ఇపుడు ఏమి భావించారంటే పెద్ద technical man అయన, R. T. C. కి సంబంధించి ఆయన unfit అంటే అనవచ్చు, మిగతా డిపార్టుమెంటులలో ఆయన technical knowledge ఉపయోగించుకోడానికి వీలుంటుందేమో పరిశీలన చేయండి అని ఆ technical విషయాలు తెలిసిన ఎల్ వెంకట కృష్ణయ్యర్ గారిని ప్రభుత్వంవారు ఏర్పాటుచేసారు. ప్రభుత్వం ఆయన విషయా లన్నీ పరిశీలన చేస్తుండగానే R.T.C. ఏర్పడింది. ఆయన R.T.S. లో ఉన్నవాడు కదా; R. T. C. ఏర్పడింది కాబట్టి వారినే పంపిస్తామనేరకంగా పంపించడం జరిగింది. అంతేకాని పబ్లిక్ సర్వీస్ కమిషన్ రికమెండేషన్లతో అంగీకరించక పోవడం అనేది జరుగలేదు. ఇంకా పరిశీలనలోనే ఉంది. R. T. C. వారు పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు ఏమి చేసుకుంటారో మనకు తెలియదు.

శ్రీ పి. సుందరయ్య : ప్రభుత్వం ఇచ్చిన మెమోరాండంలో because the Andhra Pradesh Government has not accepted the recommendation of the Hyderabad Public Service Commission అని explanation ఇచ్చారు.

శ్రీ డి. సంజీవయ్య : పబ్లిక్ సర్వీస్ కమిషన్‌తో అంగీకరించలేదు అనే మాటతో నేను ఏకీభవించను. పొరపాటుపడి ఉండవచ్చును ఇంకా ఆ విషయం examination లోనే ఉంది. పబ్లిక్ సర్వీస్ కమిషన్ రికమెండేషన్ అంగీకరించడమా అనే సమస్య ఉండగానే R. T. C. ఏర్పడింది మనకు సంబంధించిన ఉద్యోగి కాదుకదా, R. T. S. గవర్నమెంటు డిపార్టుమెంటుగా ఉన్నపుడు, ఆయనను గవర్నమెంటు ఉద్యోగిగా పరిగణించి ప్రభుత్వంవారు పరిశీలన చేయడం, పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు refer చేయడం సంభవించింది. పబ్లిక్ సర్వీసు కమిషన్ వారి రికమెండేషనను అంగీకరించడమా, లేదా అనే తర్జన భర్జన జరిగే సందర్భంలో R. T. C ఏర్పడడం, వారికి సంబంధించిన ఉద్యోగి కాబట్టి మనకేమీ సంబంధం అని transfer చేయడంతప్ప P. S. C తో differ అయినట్లు నేను భావించను.

కృష్ణాజిల్లా Excise Officers గురించి చెప్పారు. దానివిషయం ఫైల్సు తెప్పించి చూచాను. ఆయన ఎక్కడో చెంగల్‌పట్టు జిల్లాలో చేసిన పనులను గూర్చి charges అది వాటిని గురించి charges frame చేయడం, Service Commission ను consult చేయడం, వారు compulsory retirement అని చెప్పడం జరిగింది అయితే compulsory retirement చేయడానికి మళ్ళీ ఆ charges ను pursue చేసి వాటిని examine చేసి అవన్నీ prove అయిన తరువాత చేయాలని వారు వ్రాశారు. మరి, అవన్నీ examine చేయాలంటే out of the state—చెంగల్పట్టు మదరాసురాష్ట్రములో ఉన్నది—అక్కడ నుంచి సాక్షులను పిలిపించడం విచారణ జరగడం అవుతుంది. విచారణ పూర్తయ్యేలోగా ఏదో తేదీన retire అవుతున్నారు. ఆయన retire అయి పోయేలోపల విచారణ పూర్తికాకపోతే extension ఇవ్వాల్సివస్తుంది. ఇవన్నీ చాలా complications ఉన్నాయి. కొంచెం delay జరగడం, extension యివ్వడం, యివన్నీ ఉన్నాయి కాబట్టి ఎట్లాగూ ఆయన "నేను పోతాను నాకీ ఉద్యోగం వద్దు" అంటున్నప్పుడు ఆ ఇబ్బందులను తొలగించడానికి ఆయనను పంపించడమే మంచిదనే భావంతో అది న్యాయమని తోచి చేసిఉంటారని నేను అనుకుంటాను. అందువల్ల అదీ దానికి సంబంధించిన సమాచారము. తరువాత "రెండుకోట్ల చిల్లర మొత్తం కరాచీలో ఉన్నది. Government of India తో కూడా సంప్రదింపులు చేయకుండా write off చేసుకున్నారు. ఇది న్యాయమేనా అడి అడిగారు. దానికి సంబంధించిన భోగట్టా ఆర్థికమంత్రిగారితో నిన్న సాయంత్రము చెప్పి తెచ్చాను. దానిలో ఈ విధముగా ఉన్నది.

"The position is that in 1948 immediately before the Police Action certain funds were remitted by the then Nizam's Government to the Branch of the Hydera-

bad State Bank at Karachi to be held as part of the paper currency reserve. But immediately after the Police Action and before any steps could be taken to recall this amount, the Agent General of the Nizam's Government, Sri Mushtaq Ahmed Khan appears to have withdrawn the money from the Bank by producing some false letters purporting to have been written by the Government The amount involved was Rs 2,35,46,000 After the Police Action, the Hyderabad Governmet wrote to the Government of India for taking necessary steps to recover this amount, but the Government of India expressed their inability to take any steps because of the unhappy relations between the two countries. Since then, we have written to the Government of India on more than one occasion but without any result. This amount was appearing in the statement under 'Loans and Advances' with the result that the balance sheet of Telangana was showing a distorted figure. It was, therefore, decided in 1957 to write off this amount from the accounts. There is, however, no intention of giving up further efforts for the recovery of the amount through the medium of the Government of India as and when circumstances are found to be favourable."

ఇది ఫైనాన్సు డిపార్టుమెంటు వారు ఇచ్చినది అందువల్ల ఇప్పుడు కొంచెం relations బాగా ఉన్నట్లు కనిపిస్తున్నది. అందువల్ల మళ్ళీ ఒకసారి Government of India కి వ్రాసి......

మిస్టర్ స్పీకర్ : Write off చేస్తే మళ్ళా వసూలు అవుతుందా ?

శ్రీ పి. సుందరయ్య : గవర్నమెంటు accounts లో write off అని చెప్పిన తరువాత legal position కూడా మనకు బలంగా ఉంటుందా ?

శ్రీ డి. సంజీవయ్య : అది examine చేయించాము. తక్షణమే చెప్ప లేను. తరువాత "తహసీల్దారు ౫ లక్షలు, 1½ సంవత్సరం" గురించి చెప్పారు. దానిగురించి file తెప్పించి చూచాను. వరంగల్లులో ఆ విధముగా చేసినవారు An official in the Tahsil office as Peshkar. నిజమే. అతను ౫,౯౮,౩౮౯ రూపాయలు 25-12-51 తేదీ మొదలుకొని (అనగా ఆంధ్రరాష్ట్రము, ఆంధ్ర ప్రదేశ్ పుట్టకపూర్వం) మే, 1953 వరకు రైతులు, పట్వారీలు కట్టిన డబ్బు కాజేసినాడు. ఆయనమీద case పెట్టినారు.

The official has been prosecuted and sentenced to undergo 20 years' rigorous imprisonment and to pay

a fine of Rs. 16,500 or in default to undergo further rigorous imprisonment for 7 years.

అంతేకాదు, అతనికి ఏదో కొంత property ఉంది ఉంటే

A civil suit has also been filed in 1954 to enable the Government to confiscate the property of the accused worth about Rs. 74,143.

అంతేకాదు. ఇంకా వారు చెప్పింది ఏమంటే "అతను ఏదో చేశాడు అయినమీద check చేసేవారు మిగతా ఆఫీసర్లు వారంతా ఏమైనారు వారి మీద చర్య తీసుకోలేదు" అన్నారు

The departmental enquiry under C. C. A. Rules is being pursued. The Collector had been asked to pursue the case against 21 officials who are also found responsible for the embezzlement due to lack of supervision, by taking, if necessary, the assistance of one of the officials of the Directorate of Treasuries.

అని ఇందులో ఉంది. కాబట్టి దానిమీదకూడా తప్పకుండా చర్య తీసుకోబడుతున్నది. ఏమైనాసరే మనం రాకపూర్వం అక్కడ జరిగిన విషయాలు, వాటి విషయంలో శ్రద్ధ వహించవలసినదే వాటినుంచి గుణపాఠం నేర్చుకోవలసినదే.

శ్రీ పి. సుందరయ్య: దాదాపు 6 లక్షల రూపాయలు సేకరిస్తే 75 వేల రూపాయలు ఆస్థి మాత్రమే ఎందుకు దొరికింది? మిగిలిన అరు లక్షలు ఏమిచేశారు? దానిని వసూలు చేయడానికి ఏమి చర్య తీసుకుంటున్నారు?

మిస్టర్ స్పీకర్: వాళ్ళదగ్గర ఆస్థిలేదు.

శ్రీ డి. సంజీవయ్య: వారికి ఉన్న ఆస్థి, కనిపించే ఆస్థి అది. వారు ఇంకొకరి పేరుతో అత్త పేరుతోనో కోడలి పేరుతోనో ఎక్కడ ఏమి పెట్టుకున్నారో విచారణచేయాలి. అందువల్ల ప్రభుత్వ దృష్టికి అతని property అని established title ఉంచనేటటువంటిదానిమీదనే proceed కావడానికి వీలుగా ఉంటుంది. Civil Supplies లో కొన్ని కోట్ల రూపాయలు loss అయినవని చెప్పారు. అదికూడా మనం ఇక్కడకు రాకపూర్వమే జరిగినవిషయము. దానివల్ల గుణపాఠం నేర్చుకోవడముతప్ప ఏమీచేయడానికి వీలులేదేమో. ఏమైనా చేయడానికి వీలుంటే తప్పకుండా చేద్దాము. Temporary ఉద్యోగులను గురించి చెప్పారు. Service Commission కి refer చేయకుండానే నియమించారని చెప్పారు. ఏమిచేస్తాము? Leave vacancies వస్తాయి. Unexpected గా కొన్ని vacancies వస్తాయి. Service Commission Candidates సమ

యానికి రారు. అటువంటప్పుడు కొన్ని temporary గా చేయాలి. ఆ temporary వాళ్ళకు కూడా రెండేండ్లు ఏవో తేదీలు నిర్ణయించేసి ఒక G.O. ఉన్నది. నేను ఒకసారి సమాధానం చెప్పాను. ఆ ప్రకారం వాళ్ళకి మళ్ళీ మామూలు Service Commission Examination కాకుండా ఒక special test రెండు పేపర్లతో పెట్టి వాళ్ళను కూడ regularize చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. పే-కమిటీ గురించి వారు అనేక విషయాలు చెప్పారు అనేకసార్లు చర్చ చేసుకున్నాం ఏదైనా anomalies ఉన్నట్లయితే, కష్టాలుంటే సరిదిద్దుకుందాము ఇదివరకు చెప్పినవి కొన్ని సరిదిద్దుకోవడం కూడా జరిగింది తప్పకుండా ఆరకంగా జరుగుతుందని ఆశిస్తున్నాను Second Pay Committee Report సంబంధించి service conditions గురించి నేను అప్పుడే ఆర్థికమంత్రిగారితో మాటలాడాను. "అది తప్పకుండా చేస్తాం, దానినిగురించి ఆలోచనచేస్తాం" అని వారు కూడా చెప్పారు. Public Service Commission కాక ప్రభుత్వమే recruit చేసే కొన్ని కమిటీలలో ఒక పార్టీ వారినే వేస్తున్నారు అన్నారు. ఒక పార్టీ అనేటటువంటిది ఏమీ లేదు ఆ ఉద్యోగులను select చేయడానికి ఎవరైతే యోగ్యులుగా ఉంటారో వారినే వేద్దామనే దృష్టితో పెట్టిఉంటారు వేరేరకంగా పార్టీ దృక్పథంతో ఉండదని నేను భావిస్తున్నాను.

శ్రీ పి. సుందరయ్య : ప్రతిపక్షాలలో సెలెక్టుచేసే అర్హత ఒకరికి కూడా లేదనే వారి ఉద్దేశమా ?

శ్రీ డి సంజీవయ్య : అట్లాకాదు. అర్హతలు కలిగినవారు పదిమంది ఉంటారు, ముగ్గురిని వేయవలసివస్తుంది. అంతమాత్రాన మిగిలినవారంతా అర్హతలేనివారని కాదు. The converse is not always true, Sir.

శ్రీ ఎన్. కె. లింగం : ఇప్పుడు కమిటీలోని సభ్యులను వేస్తున్నారు. Suppose ఒక Medical College లో medical students ను తీసుకోవడానికి కమిటీ వేస్తున్నారు. దానిలో experts గా ఉన్న Director of Medical Services డాక్టర్లను మాత్రమే కాక మిగిలిన సభ్యులను ఎందుకు వేయవలసి వచ్చింది ?

శ్రీ డి. సంజీవయ్య : Departmental Heads, technical people ఉండగా ఇంకా కొంతమందిని కూడా associate చేయడం మంచిది అనుకున్నాము. కేవలం వారికే విడిచిపెడితే ఎట్లా ? తరువాత ఉద్యోగులలో వారు ఎప్పుడో students గా ఉండగా communist activities లో ఉన్నారన్న కారణంచేత కొంతమందిమీద చర్య తీసుకోవడం జరిగింది అన్నారు.

అనేకమైన cases అటువంటివి నా దృష్టికి వచ్చాయి. పరిశీలన చేయాలి. ప్రస్తుత వాతావరణములో అతడు ఏమి చేస్తున్నాడు ? తన డ్యూటీని సరిగ్గా చేస్తున్నాడా లేదా అనే విషయాలు ఆలోచనచేసి చూడడానికి ప్రయత్నం చేస్తానని మాత్రం మనవి చేస్తున్నాను. ఇకపోతే ఢిల్లీలో ఎగ్జిబిషను జరిగింది. ఆ ఎగ్జిబిషనులో మన స్టాలు బాగా ఉంది. మంచిదే, ఇంకా బాగాచేస్తే సంతోషిస్తాం అన్నారు. బెంగుళూరు కాంగ్రెసు జరిగినప్పుడు ఎగ్జిబిషనులో మన స్టాలు ఎందుకు పెట్టాలన్నారు బెంగుళూరు కాంగ్రెసు జరిగినప్పుడు వివిధ రాష్ట్రాలనుంచి చాలమంది వస్తారు. లక్షలాది ప్రజలు మామూలుగా అటువంటి కాంగ్రెసు సెషనులకు వస్తారు మన రాష్ట్రంలో ఏమి జరుగుతున్నదో మిగత రాష్ట్రాలనుంచి వచ్చిన పెద్దలు ప్రజలు పరిశీలనచేస్తే మంచిది కనుక, publicity కూడా వస్తుంది. ఈ రాష్ట్రంలో జరుగుతున్న మంచిపనులు వారు adopt చేసుకోడానికి వీలుగా ఉంటుంది. అంతేతప్ప వేరు కారణములేదు. దాని గురించి కాంగ్రెసుకు వచ్చే లాభము ఏమీలేదు. మనకు, మనరాష్ట్ర ప్రభుత్వానికి లాభదాయకముగా ఉంటుందని నేను భావిస్తున్నాను. ఇక నేను అన్నిటికి కొంతమట్టుకు సమాధానం చెప్పానని భావించుకుంటున్నాను. మిగతా points ఉంటే ప్రశ్నలసమయంలో గాని మిగతా డిపార్టుమెంట్సు యొక్క డిమాండ్లపై చర్చ వచ్చినప్పుడు వాటికి సమాధానము దొరుకుతుందని మనవిచేస్తూ అందరికీ నేనుచెప్పిన సమాధానములు సంతృప్తిని కలుగజేసినవని ఆశిస్తున్నాను. Cut motions ను withdraw చేసుకుని యీ Demands ను ఏకగ్రీవంగా ఆమోదిస్తారని ఆశిస్తున్నాను. మీరు ఇంతసేపు విన్నందుకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఇపుడు కోతతీర్మానాలు vote కు పెడుతున్నాను.

## *DEMAND No. X—Heads of State, Ministers and Headquarters Staff - Rs. 1,46,16,700*

*Mr. Speaker :* The question is :

**To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Re. 1**

**For not omitting the charges in England in all Demands.**

**To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Re. 1**

For not reducing of Governor's expenses.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Re. 1

For not reducing the expenses for Ministers' salaries.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Re 1

For not reducing the compensation of rulers and jagirdars.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Re. 1

To point out the inefficiency in the administration.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Re. 1

To point out the nepotism, curruption, delay and irregularities of the administration..

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

To point out the increase in the expenses in the demand.

The motions were negatived.

*Mr. Speaker:* The question is:

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

For spending lavishly for the maintenance of Ministers' buildings.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

For criticising the Govt. for not having all Government Offices in one place and for not atleast providing a guide for the offices in Hyderabad.

The motions were negatived.

*Sri J. T. Fernandez :* I beg leave of the House to withdraw my cut motion:

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

To criticise the conduct of Secretariat and administration in issuing orders violating the letter and spirit of the Indian Constitution under Articles 30 and 31 governing fundamental rights of the minorities.

The cut motion was, by leave of the House, withdrawn.

*Mr. Speaker :* The question is:

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

To discuss the inordinate delay on the part of the Government in creating the first grade stenographers posts (U. D. C.) according to the Pay Committee's recommendation in para 68 of page 26 of the Pay Committee Report.

The motion was negatived.

*Mr. Speaker :* The question is:

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

To disapprove the policy of the Government in withdrawing the recognition for the State N. G. O. Association and to demand for the renewal of the same.

The motion was negatived.

A division was demanded.

The House then divided:

Ayes 29 Noes 91

The motion was negatived.

*Mr. Speaker :* The question is:

To reduce the allotment of Rs. 1,46,16 700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

To reconsider the recommendations made in Part-II of the Pay Committee Report in the light of the criticism made by various employees' organisations.

The motion was negatived.

*Mr. Speaker* : The question is:

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

For the failure of the Government to solve the beggar problem in the State.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

To urge on the Government to continue the policy of appointing one member to the Public Service Commission belonging to the Scheduled Castes forever.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

To express regret for imposing ban for the assignment to be made to the poor and no ban for the assignment to be made to the political sufferers in the State.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

To express regret for the ban on transfer of lands from poramboke to ayacut at present.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

To urge on the Government to enhance the accumulation of leave of Government servants to an extent of six months instead of 4 months now in practice.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by
Rs. 100

To urge on Government to reduce the tours of Governor and Ministers as they are upsetting the day-to-day administration.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by
Rs. 100

To urge on the Government to widen the scope of the Grievances Committee so as to redress the grievances of personnel from both Andhra and Telangana areas.

To reduce the allotment of Rs 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by
Rs. 100

To express regret for the red-tapism particularly in the top level-pending files years together.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by
Rs. 100

To express disagreement for spending money without the sanction of the Legislature, not spending money sanctioned by the Legislature properly and making appropriations and reappropriations without proper sanction.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by
Rs. 100

To express regret for the failure of the Govt. to observe economy in spending public money particularly in the Public Works Department.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by
Rs. 100

To express regret for the top heavy administrative expenditure in the State.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by
Rs. 100

To express regret for having no cooperation and co-ordination between one department to other in the State.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

To urge on Government to abondon the system of maintenance of confidential files of Government servants which was invented and imposed by the Britishers.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

పంచాయతీ ఎన్నికలలో రహస్య ఓటింగు పద్ధతిని అమలుపరచుటలో గవర్నమెంటు విఫలమైనందుకు, అసమ్మతి తెల్పుటకు.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

ఎడ్మినిస్ట్రేషన్ సెటప్‌ను ప్రస్తుత పరిపాలన విధానములకు అనుగుణ్యముగా సవరించి చట్టములు, రూల్సు, కోడ్సు వగైరాలలో పూర్తి మార్పులు తీసుకొని రాకున్నందుకు.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

పరిపాలన విధానమును, అన్ని స్థాయీలలో తెలుగులోనే నడుపవలెనను ప్రజల కోరికను ప్రభుత్వం మన్నించనందుకు.

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

To express regret for the abnormal delays in payment of pensions to the retired Government servants.

The motions were negatived.

*Mr. Speaker:* The question is:

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

To impress upon the Government to prepare Third Five Year Plan at least to the amount of Rs. 600 crores.

The motion was negatived.

A division was demanded.

The House then divided.

Ayes 29 Noes 92

The motion was negatived.

*Sri Vavilala Gopalakrishnayya:* I beg leave of the House to withdraw my cut motion (No. 34)

The motion was, by leave of the House, withdrawn.

*Mr. Speaker:* The question is:

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

To impress upon the Government to establish Standing Committees for each Department or to the Ministry to advise in the day to day administration whose advise will be binding.

The motion was negatived.

*Mr. Speaker:* The question is:

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

అనేక శాఖలలో ఉద్యోగస్థులను ఖాయము చేయక వందల, వేల సంఖ్యలో టెంపరరీగా ఉంచుచున్నందులకు.

The motion was negatived.

*Mr. Speaker:* The question is:

To reduce the allotment of Rs. 1,46,16,700 for Heads of State, Ministers and Headquarters Staff by Rs. 100

పబ్లిక్ సర్వీసు కమీషన్ ఆఫీసులో 110 మంది టెంపరరి ఉద్యోగస్థులున్నందుకుగాను.

The motion was negatived.

## *DEMAND No. XI—State Legislature - Rs. 33,17,300*

*Mr. Speaker*: The question is:

To reduce the allotment of Rs. 33,17,300 for State Legislature by Rs. 100

For non-arranging of bus pass for M.L.As. to travel in their constituency.

To reduce the allotment of Rs. 33,17,300 for State Legislature by Rs. 100

To point out the bad condition of the old M.L.As' quarters.

The motions were negatived.

*Mr. Speaker*: The question is:

To reduce the allotment of Rs. 33,17,300 for State Legislature by Rs. 100

లెజిస్లేచర్ సెక్రటేరియట్, ప్రభుత్వముక్రింద నుంచి తొలగించి ప్రత్యేక సర్వీసుగా ఏర్పాటుచేయు అవసరాన్ని గురించి చర్చించుటకు.

The motion was negatived.

*Mr. Speaker*: The question is:

To reduce the allotment of Rs. 33,17,300 for State Legislature by Rs. 100

To impress upon the Government to provide the Legislators' hostels with good furniture so as to avoid bug menace.

To reduce the allotment of Rs. 33,17,300 for State Legislature by Rs. 100

To know at what stage the communication of discussion of the Andhra Pradesh Legislative Assembly to the Government of India on the non-official resolution of amending the Constitution so as to confer foreign affairs, defence, communications, planning and finances to Centre and greatly enlarge the State List to ensure democratic decentralisation as assured to by the Chief Minister Sri N. Sanjeeva Reddy, stands which was discussed on 12th and 21st December, 1959.

The motions were negatived.

*DEMAND No. XIII—Administration of Justice - Rs. 1,03,90,400*

*Mr. Speaker:* The question is:

To reduce the allotment of Rs. 1,03,90,400 for Administration of Justice by Re. 1

To point out that curruption has come in the judicial staff specially after formation of Andhra Pradesh.

To reduce the allotment of Rs. 1,03,90,400 for Administration of Justice by Re. 1

To point out the pendency in cases in the judicial department.

The motions were negatived.

*Mr. Speaker:* The question is:

To reduce the allotment of Rs. 1,03,90,400 for Administration of Justice by Rs 100

To criticise the Government for increasing the court fee beyond the reach of the poor man.

The motion was negatived.

A division was demanded.

The House then divided.

Ayes 29 Noes 92

The motion was negatived.

*Mr. Speaker:* The question is:

To reduce the allotment of Rs. 1,03,90,400 for Administration of Justice by Rs. 100

To criticise the Government for the enormous delays in the courts in disposing of cases.

To reduce the allotment of Rs. 1,03,90,400 for Administration of Justice by Rs. 100

For the failure of the Government in establishing touring courts in every taluk.

The motions were negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 1,03,90,400 for Administration of Justice by Rs. 100

రాష్ట్రములో ఏండ్లతరబడిగా న్యాయస్థానములలో కేసులు పేరుకొని పడియున్న దృష్ట్యా వాటిని త్వరితగతిని పరిష్కరించుటకు ప్రభుత్వము పట్టించు కొనకపోవుచున్నందుకు గాను, న్యాయమూర్తుల నియామకములో నిమ్న జాతులకు తగు స్థానములు లేనందున

To reduce the allotment of Rs. 1,03,90,400 for Administration of Justice by Rs. 100

రాష్ట్రములో సంచారిక (మోబైల్) న్యాయస్థానములను (కోర్ట్సు) స్థాపించి న్యాయము త్వరితముగాను, ప్రజలకు ఆర్థిక ఇక్కట్లు తగ్గునట్లు చేయవలసినదిగా పదేపదే కోరినప్పటికి ప్రభుత్వము పట్టించుకొనక పోవుచున్నందులకు.

The motions were negatived.

*Mr. Speaker*: The question is :

To reduce the allotment of Rs. 1,03,90,400 for Administration of Justice by Rs. 100

To impress upon the Government to open a District Munsiff Court at Sattenapalli by the beginning of the next official year.

The motion was negatived.

*Mr. Speaker*: The question is :

To reduce the allotment of Rs. 1,03,90,400 for Administration of Justice by Rs. 100

ప్రభుత్వము రోజువారి కార్యకలాపాలు (ఎడ్మినిస్ట్రేటివ్ ఎఫైర్స్)లో అధికార పార్టీవారు జోక్యం కల్పించుకుంటూ న్యాయవిచక్షణ సక్రమంగా జరగటంలో ఆటంకాలు కల్పిస్తూ వున్నందుకు నిరసనగా.

To reduce the Allotment of Rs. 1,03,90,400 for Administration of Justice by Rs. 100

గవర్నమెంటు ఉద్యోగుల బదిలీలు (ట్రాన్స్ఫర్స్), సస్పెన్షన్సు, ప్రమోషన్స్ వ్యవహారాలలో అధికార పార్టీవారి జోక్యంవల్ల అధికారులు నానా ఇబ్బందులకు గురిఅయ్యే పరిస్థితులు వున్నందుకు.

The motions were negatived.

## DEMAND No. XV—Police - Rs. 6,10,76,300

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 6,10,76,300 for Police by Re. 1

To point out that there is no police in the village of P. S. Jogipet, Andole Taluq.

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 6,10,76,300 for Police by Re. 1

For stopping of lorries at every police station unnecessarily.

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 6,10,76,300 for Police by Rs. 100

To criticise the Government for conducting enquiries regarding the members of the Swatantra Party.

To reduce the allotment of Rs. 6,10,76,300 for Police by Rs. 100

To criticise the Government for not administering law and order in villages.

The motions were negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 6,10,76,300 for Police by Rs. 100

కొండపల్లి సబ్ యిన్‌స్పెక్టరు 10 మంది గుంటుపల్లి హరిపేటమీద దాడి చేసి హరిజనులను 1959 డిశంబరులో కొట్టినందుకు అసమ్మతి తెల్పుటకు, దీనిని గూర్చి విచారణ చేయించమని కోరుటకు.

The motion was negatived.

*Mr. Speaker:* The question is:

To reduce the allotment of Rs. 6,10,76,300 for Police by Rs. 100

రాష్ట్రములో శాంతిభద్రతలు లేక ప్రజల ప్రాణ, మాన, ఆస్తులకు ముప్పు వాటిల్లుచున్నను, రక్షణశాఖ కంచెయే చేను మేసిన రీతిగా ప్రవర్తించుచున్నందులకు అసమ్మతి తెల్పుటకు.

To reduce the allotment of Rs. 6,10,76,300 for Police by Rs. 100

నెల్లూరుజిల్లా సూళూరుపేట తాలూకా అత్తలవాతెం పేదలు, హరిజనులకు ఆస్తులకు నష్టము వాటిల్లి, వారు అక్రమముగా కొట్టబడినను యీ రక్షణశాఖ అశ్రద్ధగాను.

The motions were negatived.

*Mr. Speaker:* The question is:

To reduce the allotment of Rs. 6,10,76,300 for Police by Re. 1

నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టుపార్టీ పంచాయితీబోర్డు అధ్యక్షులపై, మరియు పంచాయతి ఆఫీసులపై దాడులుచేస్తున్న పెత్తన్దార వర్గం, భూస్వామివర్గం యొక్క చట్టవ్యతిరేకచర్యలను చేయకుండా స్థానిక పోలీసులు ఏలాంటి చర్యలు తీసుకోనందున.

To reduce the allotment of Rs. 6,10,76 300 for Police by Rs. 100

పోలీసు స్టేషన్లున్న ప్రతిచోట హరిజనులతో, చాకలి కుమ్మరి వారితో వెట్టిచాకిరి చేయించుకొనుట మానుకోనందులకు.

To reduce the allotment of Rs. 6,10,76,300 for Police by Rs. 100

నల్లగొండ జిల్లాలో స్థానిక పోలీసు అధికారులు రాజకీయ వివక్షత చూపుచు నగ్నంగ పక్షపాతవైఖరి అవలంబించే విధానమును అనుసరించుచున్నందుకు.

To reduce the allotment of Rs. 6,10,76,300 for Police by Re. 1

నల్లగొండ జిల్లా రామన్నపేట తాలూకాలో పల్లెపాడు గ్రామంలో 30-10-59 నాడు పంచాయతి ఆఫీసుపై స్థానిక పెత్తన్దారి వర్గం, 23-11-59 అయిలయ్య పంచాయతీబోర్డు అధ్యక్షుడు దెబ్బలు కొట్టిన వెనువెంటనే

మోద్యూకూరు స్టేషన్ అమీనుకు దరఖాస్తులు పెట్టినను రతుణను యివ్వ నిరాకరించిన ఫలితంగా 31-1-60 తేదీన అయలయ్యతల చితుకగొట్టారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అయినా నేటివరకు సాంబయ్య, రాములు మొదలగు వారిపై ఏలాంటి చర్య తీసుకోనందుకు.

The motions were negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 6,10,76,300 for Police by Rs. 100

యీ శాఖలో 28481 మంది ఉద్యోగస్థులను ఖాయము చేయక టెంపరరీగా అట్టిపెట్టి వుంచినందువల్ల విచారము తెల్పుటకు.

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 6,10,76,300 for Police by Rs. 100

ప్రభుత్వ యంత్రాంగంలో అతి ప్రధానమైన పోలీసు శాఖలోని అవినీతి, లంచగొండితనము ఇంతవరకు నిర్మూలించనందుకు గాను.

To reduce the allotment of Rs. 6,10,76,300 for Police by Rs. 100

పోలీసుశాఖలో సాధారణముగా హెడ్ కాన్‌స్టేబుల్ - సబ్ ఇన్‌స్పెక్టర్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ స్థాయివరకు గ్రామాలకు వెళ్ళినప్పుడు మీరు ఏ పార్టీకి చెందినవారని విచక్షణ చూపుతూండటం, అంతేకాకుండా కమ్యూనిస్టువారని తెలిస్తే ప్రత్యేకంగా దబాయింపు దౌర్జన్యముచేయు పద్ధతులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 6,10,76,300 for Police by Rs. 100

పోలీసు శాఖలోని ఉద్యోగులు తమకు ఏయే పార్టీవారు వెళ్ళి దరఖాస్తులు యిచ్చినా పార్టీ దృష్టిలో కాకుండా ఆ యా విషయాల (మెరిట్సు) వాగోగులపైననే విచారణ నిష్పక్షపాతంగా నిర్భయంగా జరుపుటకు వెనుకాడుతూ వున్నందుకు నిరసనగా.

The motions were negatived.

*Mr. Speaker :* The question is :

To reduce the allotment of Rs. 6,10,76,300 for Police by Rs. 100

పోలీసుశాఖలో మేము పెత్తనానికి కాకుండా ప్రజాసేవకులమనే దృష్టితో పనిచేసే అలవాటు ముఖ్యంగా జిల్లాల స్థాయివరకు గూడ లేకపోవడమును, తన్మూలంగా ప్రజలకు పోలీసులంటే రక్షణశక్తిగా గుర్తింపు వుండటానికి బదులు ఏవగింపు కలిగించే పరిస్థితులు ఇంకా కొనసాగుతూ వున్నందుకు నిరసనగా.

The motion was negatived.

A division was demanded.

The House then divided.

Ayes : 29 Noes : 92

The motion was negatived.

*Mr. Speaker :* The question is :

That the Government be granted a sum not exceeding Rs. 1,46,16,700 under Demand No. X- Heads of State, Ministers and Headquarters Staff.

The motion was adopted.

*Mr. Speaker :* The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 33,17,300 under Demand No. XI - State Legislature."

The motion was adopted.

*Mr. Speaker*: The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 1,03,90,400 under Demand No. XIII - Administration of Justice."

The motion was adopted.

*Mr. Speaker*: The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 6,10,76,300 under Demand No. XV - Police."

The motion was adopted.

*DEMAND No. I—Land Revenue - Rs. 3,29,69,000*

*DEMAND No. XII—District Administration and Miscellaneous —Rs. 4,16,33,000*

*DEMAND No. XXXVII—Compensation to Zamindars - Rs. 1,29,86,000*

*Sri K. V. Ranga Reddy:* Sir, I beg to move on the recommendation of the Governor that the Government be granted a sum not exceeding Rs.3,29,69,000 under Demand No. I Land Revenue.

Sir, I beg to move on the recommendation of the Governor that the Government be granted a sum not exceeding Rs 4,16,33,000 under Demand No. XII District Administration and Miscellaneous.

Sir, I beg to move on the recommendation of the Governor, that the Government be granted a sum not exceeding Rs. 1,22,86,000 under Demand No. XXXVII - Compensation to Zamindars.

*Mr. Speaker:* Motions moved.

గా. పక్ష్యాలు ఇప్పుడు కోత తీర్మానములను move చేయగోరుతాను.

*DEMAND No. I - Land Revenue - Rs. 3,29,69,000*

*Sri P. Rajagopal Naidu:* Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

For collecting surcharge on sugarcane crop in famine areas where production is decreased very much.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

For not amending Survey and Boundaries Act to permit persons to whom 9 notices have not been served personally to appeal.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

For not finishing settlement operations in 600 estates in Chittoor District.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

For conducting operations of consolidation of holdings compulsorily.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by  Rs. 100

For forcing the peasants of Ragimanipenta village in Chittoor Taluq to pay the arrears of land revenue without explaining how much of arrears accrued in their name.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by  Rs. 100

For not issuing pass books to the peasants having details of their properties particulars of land revenue to be paid etc.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by  Rs. 100

For not issuing No. 18 receipts to the peasants.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by  Rs. 100

To discuss the arrogance of village officers in not furnishing the property partculars when asked by the peasants.

*Mr. Speaker:* Motions moved.

*Shri K. Ramchandra Reddy:* Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by  Re. 1

తెలంగాణా ప్రాంతములో 1954, 55 కాలము నుండి కౌలుదారుల స్వాధీనములో వున్న భూములు మరియు భూస్వాముల నుండి భూములను కొన్న రైతాంగం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఖాస్రాపహాణీలో నమోదు అయిన ప్రకారం ఆ భూములపై పట్టా హక్కును ప్రభుత్వం గుర్తించనందున

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by  Re. 1

భూసంస్కరణలను ప్రభుత్వం వాగ్దానము చేసిన ప్రకారము అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఒక చట్టంను రూపొందించక తిరిగి మరికొన్ని మాసాలు సెలక్టు కమిటీకి అవకాశము తీసుకొనిగూడ నేటివరకు చట్టంచేసి భూమి లేని పేదవారికి పంపకం చేయనందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Re. 1

ప్రభుత్వ భూములగు బంచరాయి, పోరంబోకు, ఖారిజుఖాత, చెరువులో దట్టు, నది గర్భము మొదలగు భూములను భూమిలేని పేదవారు గత 15 సంవత్సరాలనుండి సేద్యంచేస్తూ ప్రభుత్వం విధించుతున్న తాహానులను చెల్లించుకుంటూ వస్తున్న రైతాంగం పేర నేటికి పట్టా హక్కును గుర్తించక బేదఖలాలు చేయుటకు నోటీసులు జారీ చేసినందుకు

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

తెలంగాణా ప్రాంతములో భూమిశిస్తు వసూళ్ళ సందర్భమున మరియు గ్రామాధికారులు ప్రతిఫలము లేకుండ హరిజనులతో చాకిరి చేయించుకుంటున్నప్పటికి ప్రభుత్వంకు తెలిసివుండికూడా ఏలాంటి చర్యలు గైకొని వెట్టిచాకిరి ఆపనందులకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Re. 1

తెలంగాణా ప్రాంతము గ్రామాధికారులగు పటేళ్ళు, పట్వారీలను వంశపారంపర్యముగా యీ పదవులలో ఉంచబడుతున్నందున, యీ వారసత్వ హక్కును రద్దుచేయుటకుగాను.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Re. 1

తెలంగాణా ప్రాంతములో సేతు సింధీలు మరియు నీరడీలకు నెలసరి జీతం 6 రూపాయలకు బదులు 20 రూపాయలు ప్రభుత్వం చేయనందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

గ్రామాదులలో భూమి శిస్తు రైతాంగమునుండి వసూలు చేసినట్టు సర్వే నెంబరు. ఎకరాలు, ఖాత నెంబరు. ఎకరాన ఎంతరకం, మొత్తం ఎంత చెల్లించినదిగా ఒక అచ్చు డూప్లికేటుగావుండే రశీదులుంచే పద్ధతిని ప్రభుత్వం ప్రవేశపెట్టనందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

తెలంగాణా ప్రాంతములో గ్రామాధికారుల పదవులలో మాలి పటేలు పదవిని రద్దు చెర్చనందుకు

To reduce the allotment of Rs. 3,29,69 000 for Land Revenue by Rs. 100

భూమిశిస్తు పన్ను రైతులు ప్రభుత్వానికి చెల్లించవలసిన శిస్తు భకాయిలను గ్రామ చావడిపై అంటించడానికి గ్రామ సిబ్బందికి సరియైన సూచనలిచ్చి అమలు చేయించనందులకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

నల్లగొండ జిల్లా, రామన్నపేట తాలూకాలో కోటమర్తి గ్రామంలో 270 ఎకరాల మాగాణి భూమిని పర్మి కాల్వక్రింద సేద్యం చేయబడుతుంది. దానికి ఎకరా యితర పర్మి కాల్వల క్రింద సేద్యం చేయుచున్న భూమికి వానాకాలం 5-00 వేసంగి 2-50 వసూలు ప్రకారం చేయక ఎకరాకు 12-00, 15-00 రూపాయలు చేస్తున్నందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Re. 1

లోగడ ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం రు. 10 భూమిశిస్తు చెల్లించే రైతాంగమును యీ భూమిశిస్తునుండి మినహాయించటానికి ప్రకటించిన పాలసీని నేటి వరకు గూడ అమలు పర్చనందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

తక్కావి బకాయీలు చెల్లించవలసిన పెద్ద, మధ్య తరగతి రైతాంగంకు కిస్తుల వారీగా చెల్లించే అవకాశము యివ్వక ఆస్తులను వేలములో వేయడము దీనివలన రైతాంగం గ్రామాలను వదలిపెట్టి పట్టణాలకుపోయే పరిస్థితిని ప్రభుత్వం కల్పించినందుకు

*Mr. Speaker :* Motions moved.

*Sri D. Narasaiah* : Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

భూ సంస్కరణలు సమగ్ర రూపంలో తెచ్చుటకు వెనుకాడుతున్న ప్రభుత్వ ధోరణిని మార్చుకోనందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

రు 3600 నికరాదాయంగల గరిష్ట ప్రమాణం నిర్ణయించే భూసంస్కరణల బిల్లు తీసుకురాక పోవడమును గురించి.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

లావుని భూముల సాగుదారులకు భూములు పట్టాలు చేయుటకు ఒక గడువు నిర్ణయించి పూర్తిచేయుటకు బదులు ప్రజా ఒత్తిడిమీద ఆధారపడి చర్యలు తీసుకొనే ధోరణిని విమర్శించుటకు

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

నాగార్జునసాగర్ ఆయకట్టు ఏరియాలో లావుని భూముల సాగుదారులకు నామమాత్ర విలువ నిర్ణయించి ఆ భూములు పట్టాచేయకపోవడంవల్ల జరుగుచున్న ఇబ్బందులను దూరం చేయనందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

భూమి శిస్తు విధానంలో వ్యవసాయ ఆదాయమును బట్టి గ్రేడెడు పద్ధతి అమలు జరుపకపోవడం గురించి.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

రైతాంగముమీద అదనపు పన్నులు వేసే వైఖరి చేపట్టినందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

పది రూపాయలలోపు శిస్తుపున్న సన్నకారు రైతాంగము భూమి పన్నులు రద్దు చేయకపోవడం గురించి

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

రక్షిత కౌలుదారులను భూస్వాములు కోర్టులచుట్టూ త్రిప్పి భూముల నుండి తొలగించుటను అరికట్టకపోవడంను గురించి.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

తెలంగాణా జిల్లాలలో సాదా ఎగ్రిమెంట్లుమీద రైతులు కొనుగోలు చేసుకున్న భూములకు లీగలు రూపం ఇవ్వకపోవడంవల్ల పెద్ద అన్యాయంకు ఆస్కారం కలిగించుకున్న పాలసీని గురించి.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

వ్యాపార పంటల శిస్తు విధానం మార్చుకోనందుకు, సదరు చట్టంను రద్దుచేయనందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

ఈ సంవత్సరం నల్లగొండ జిల్లాలో వేరుశనగపంట పోయినప్పటికి వ్యాపార పంటల శిస్తు రద్దుచేయకపోవడంను గురించి.

*Mr. Speaker :* Motions moved.

*Sri G. Yellamanda Reddy :* Sir, I beg to move.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

పేద రైతాంగము మీద రోజురోజుకు పన్నుల భారాన్ని పెంచుతూ ఆదాయాన్ననుసరించి పన్ను విధించి, తద్వారా పేదరైతులకు పన్ను భారము తగ్గించు విధానము అవలంబించనందుకు.

To reduce the allotment of Rs, 3,29,69,000 for Land Revenue by Rs. 100

ఆంధ్రప్రదేశ్ లో అనేక సంవత్సరాలనుంచి బంజరుభూముల, బంచ రాయి భూములను, భూమిలేని నిరుపేదలు అనేక సంవత్సరాలుగా సాగుచేయు చున్నారు. వారి విషయమై విచారించి అర్హులందరికి పట్టాలిచ్చుటకు బదులు, వారందరిని ముందు భూములనుంచి వెంటనే తొలగించవలసిందని జి.ఓ. పంపించి నందుకుగాను.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

ఆంధ్రప్రదేశ్ లో నున్న సాగుకు లాయకైన బంజరు (బంచరాయి) భూములను యింతవరకు ఒక పద్ధతి ప్రకారము పేద సాగుదార్లకు పంచి, ఆహారోత్పత్తిని పెంచుటకు ప్రభుత్వము యింతవరకు సక్రమమైన పద్ధతి అవలం బించనందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

ఇంతవరకు రాష్ట్రములో సరైన భూసంస్కరణలు, 5 గురుకల కుటుం బానికి రు. 3,600 నికరాదాయము వచ్చునట్లు ఉంచి (సీలింగు పెట్టి) తక్కిన భూమిని పేద వ్యవసాయ కార్మికులకు పంచనందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

నెల్లూరు జిల్లా, కనిగిరి తాలూకా నేరేడుపల్లి గ్రామములో మురుగుమ్మి వాగుమీద ఆనకట్టకట్టి గ్రామ పడమరగానున్న 80 ఎకరాల భూమిని సాగులోకి తెచ్చు విషయమును గూర్చి.

*Mr. Speaker :* Motions moved.

*Sri S. Vemayya :* Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

For the failure of the Government to come to a decision regarding the abolition or retention of the Board of Revenue.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

రైతువారీ గ్రామములలోని యీనాము ఖండ్రికలలోని రైతులకు రక్షణ యిచ్చు నిమిత్తం తగు రీతిని శాసనము తీసికొనిరావడములో జాప్యము జరుగుచున్నందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

భూమి గరిష్ట పరిమితి నిర్ణయించుటలో సాలుసరి నికరాదాయము రూ. 3,600 గరిష్ట పరిమితిలో భూసంస్కరణములు త్వరితములో కమిటీలమీద కమిటీలను వేసికొనిపోవుచు సమస్యను పరిష్కారముగాకుండ నానబెట్టుచున్నందులకు, కౌలుదారులకు రక్షణ కల్పించడములో కూడా సంగ్రహణమైన చట్టం లేకుండ జాప్యము చేయుచున్నందుకు బంజరు భూములు పంపక విధానము స్తంభించిపోయినందుకు, రాజకీయ బాధితులకు పేదలు చేయుచున్న భూములను పేదలను భూములనుండి తొలగించి రాజకీయబాధితులకు భూమి ఇచ్చుచున్నందుకుగాను అసమ్మతి తెలుపుటకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా పురిడిగ్రామ సర్వే నంబరు 740 బ్రిటీషు ప్రభుత్వమువారు పురిడి హరిజనులకు ఇచ్చివుండగా ఈ ప్రభుత్వమువారు సదరు భూమిలో కొంతభాగము రాజకీయ బాధితులకు ఇచ్చినందులకు అసమ్మతి తెలుపుటకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for
Land Revenue by Rs. 100

నెల్లూరుజిల్లా ఆత్మకూరు తాలూకా పడగండ్ల గ్రామములో షుమారు 50 ఎకరములు బంజరుభూమిని సుమారు 9 సంవత్సరముల క్రిందటినుండి గండ్లవీడు హరిజనులకు ఇవ్వవలసినదిగా ఉత్తరువులున్నను సదరు ఉత్తరువులు ప్రభుత్వము అమలుపరచక, సదరుభూమిని ఆక్రమించుకొని ఉన్న భూస్వామిని భూమినుండి తొలగించక జాప్యముచేయు విధానమునకు అసమ్మతి తెలుపుటకు.

To reduce the allotment of Rs. 3,29.69,000 for
Land Revenue by Rs. 100

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా పెదపుత్తేడు మజరా మల్లింగపురము యానాదులకు ఇండ్ల స్థలమునకు పట్టాలు ఇచ్చికూడ చాలాకాలమైనను పేదలు రాళ్ళు, చెట్ల క్రయములు చెల్లించియున్నను వారికి భూమిమీద రాళ్ళునాటి వారివారి ప్లాట్లు వారికి చూపక సంవత్సరాల పర్యంతము జాప్యము జరుపుచున్నందులకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for
Land Revenue by Rs. 100

వ్యవసాయం నిమిత్తము, గ్రాంటుగా యివ్వబడిన బావులు సరిగ త్రవ్వించకపోయి వారివద్ద పైకం వసూలు చేయనందుకున్నూ, బాగుగ బావుల త్రవ్వినవారినుండి, డిమాండ్లు యిచ్చి వసూలు చేయుచున్నందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for
Land Revenue by Rs. 100

శిస్తు వసూళ్ళు క్షామపరిస్థితులు దృష్టిలో పెట్టుకొన్న పేదరైతుల నానాయిబ్బంది పెట్టి శిస్తులు వసూలుచేయ పెద్ద భూస్వాములవద్ద క్రమముగ వసూలు చేయకుండుటవల్ల అసమ్మతిగాను.

*Mr. Speaker :* Motions moved.

*Sri U. Malsoor :* Sir, I beg to move

To reduce the allotment of Rs. 3,29,69,000 for
Land Revenue by Rs. 100

రాష్ట్రములో భూసంస్కరణబిల్లు తక్షణమే శాసనముచేసి అమలుజరిపి జమీందారులనుండి లభించే భూమిని పేదప్రజలైన వ్యవసాయ కూలీలకు పంపకంచేసి అధికపంటలు పండించే వసరులు కల్పించి వారి జీవనస్థాయి పెంచకున్నందుకు.

**To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100**

సూర్యాపేట తాలూకాలోని గ్రామాలలో పట్టాభూములలో వెనుకబడిన కులాలవారు కట్టుకున్న ఇండ్లస్థలాలకు గూడా శిస్తులు వసూలు చేస్తున్న వాటిని ఆపుచేయవలసిందని దరఖాస్తులు పెట్టుకున్నా యింతవరకు ఆపుచేయించనందుకు.

**To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100**

సూర్యాపేట తాలూకాలో సిరికొండ గ్రామములో రాళ్లగొట్టే కాశీ వారు పోరంబోకు భూమిలో 10 సంవత్సరములనుండి యిండ్లు కట్టుకొని మాకు యీ భూమి శిస్తును రద్దు చేయవలసినదని తహశీలుదారుగారికి దరఖాస్తు పెట్టుకున్నా యింతవరకు నిలుపుదల చేయనందుకు.

**To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100**

సూర్యాపేట తాలూకాలో హరిజనులు దున్నుకునే బంచరాయి భూము లకు పట్టాలు యివ్వకుండా ఏ తారతమ్యము లేకుండా తొలగిస్తున్న దాన్ని గురించి.

**To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100**

సూర్యాపేట తాలూకాలో గ్రామాలలో పటేలుపట్వారీలు వెనుకబడిన కుటుంబాలు సేద్యముచేసిన బంచరాయి భూములకు లంచాలు పుచ్చుకుంటు న్నది విచారించనందుకు.

**To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100**

హరిజనులు, వెనుకబడిన కులాలవారు సేద్యముచేసిన బంచరాయి భూములకు పటేలుపట్వారీలు అధిక తావానులు వేసి వసూలుచేస్తూ సక్రమ రసీదులు కూడా యివ్వకుండా అట్టి డబ్బు ప్రభుత్వానికి రాకుండా దుబారా చేస్తున్న దానిగురించి.

**To reduce the allotment of Rs. 3,29,69,100 for Land Revenue by Rs. 100**

గ్రామాలలోని గ్రామాధికారులు సేద్యముచేసిన బంచరాయి భూము లకు తావానులు, శిస్తులు చెల్లించనప్పటికి అద్దె భూములు సేద్యముచేస్తున్నట్లు నమోదు చేయకుండా గత పది సంవత్సరాలనుండి ప్రజల డబ్బు దుర్వినియో గము చేస్తున్నందున.

To reduce the allotment of Rs. 3,29,69,000 for
Land Revenue by Rs. 100

సూర్యాపేట తాలూకాలో గతంలో లావుని కమిటీలు బంచరాయి పోరంబోకు భూములను సిఫార్సుచేసినవాటిని కూడా యింతవరకు పట్టా హక్కులు యివ్వకుండా వాటిని కొన్ని రికార్డు కూడా చేయకుండా ఉన్నందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 3,29,69,000 for
Land Revenue by Rs. 100

గ్రామాలలో శిస్తు వసూలు సందర్భంలో రైతుల సౌలభ్యము కొరకు శిస్తుబందీలను ప్రకటించకుండా గ్రామాధికారులు తమ యిష్టమువచ్చిన రీతిగా వసూలుచేసికొని సక్రమమైన రసీదు యివ్వనందులకు

To reduce the allotment of Rs. 3,29,69,000 for
Land Revenue by Rs. 100

సూర్యాపేట తాలూకాలోని హరిజనులకు అలాటుచేసిన యిండ్ల స్థలాల భూములు భూ యజమానులు అమ్ముకుంటున్నారని తహశీలుదారులకు దరఖాస్తులిచ్చి మొరపెట్టుకున్నా నిర్లక్ష్యముచేస్తూ భూకామందులపై చట్టరీత్యా చర్య తీసుకోనందులకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for
Land Revenue by Rs. 100

సూర్యాపేట తాలూకాలో హరిజనులకు యిండ్లస్థలాల కొరకై భూమి అలాటుచేసిన నాగారం, కర్విరాల, చిననెమిల, ధర్మాపురం, చీదెళ్ళ, ఆత్మకూరు, చివ్వెంల, కోమటికుంట, తుమ్మల, పెనుగొండ, సిరికొండ లాంటి గ్రామాలలో యింతవరకు ప్లాట్సు చేయుచు హరిజనులకు స్వాధీనం చేయనందులకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for
Land Revenue by Rs. 100

కేంద్రప్రభుత్వము 1948 లో కనీస వేతనాల చట్టము పాస్ చేసినా రాష్ట్రప్రభుత్వము యింతవరకు అమలుజరపనందున నిరసించుతూ వ్యవసాయ కార్మికులకు రక్షణలు అమలుచేయించి వారి జీవనప్రమాణం పెంచనందులకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for
Land Revenue by Rs. 100

గ్రామాధికారులు మరియు తహసీలు ఆఫీసులలో గ్రామ తలారీలకు వేతనము సకాలంలో అందించనందులకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

బంచరాయి భూములను నూటికి పది పర్సెంటు అని, యీ పర్సెంటు ఉన్న గ్రామాలు మరియు గ్రామాలను విచారించకుండా సేద్యముచేసిన బంచరాయి భూములనుండి పేద రైతులను తొలగించటం, పంటలు జప్తుచేయించుచున్నందున

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

ల్యాండు ఎక్విజేషన్ చట్టాన్ని సవరించి హరిజనులకు యిండ్ల స్థలాల భూమిని తీసికొనుటలో ప్రభుత్వము నిర్లక్ష్యము చేస్తున్నందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

రాష్ట్రములోని బలవతా యీనాముభూములను రద్దుచేసి ఎవరి భూముల వారికి పట్టాలు యిచ్చి, యీ ఈనాము పేరుమీద గ్రామాలలోని వివిధకులాలకు జరుగుతున్న నిర్బంధ బానిసత్వమును తొలగించనందులకు

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

తెలంగాణాలో 1948 లో వెట్టి చాకిరీ రద్దుచేసి ఎవరైనా అవిధంగా వెట్టిచాకిరీ చేయించుకుంటే శిక్షలు వేయవలననే సర్క్యులర్‌ను ప్రభుత్వము సక్రమంగా యింతవరకు అమలుజరుపనందులకు.

To reduce the allotment of Rs, 3,29,69,000 for Land Revenue by Rs. 100

గ్రామపటేలు, పట్వారీలు హరిజనులచేత నిర్బంధంగా భూములు సర్వే చేసే సందర్భంలో గొలుసు లాగుటకొరకు వంతులవారీగా యిద్దరు, ముగ్గురు రాళ్లకు సున్నము వేయుటకు చాకలివారిని, దఫ్తరం మోయుటకు మంగలి వారిని వెట్టి చేయిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

గ్రామాధికారులు శిస్తు వసూలు సందర్భంలో హరిజనులను వంతుల వారీగా వారి పనులు చేసుకోకుండా రైతులను పిలిపించుటకు గ్రామములో గాని, లేక చుట్టుపట్ల శివారు గ్రామాలలోనికి పంపి నిర్బంధంగా వెట్టిపనులు చేయిస్తున్నందున.

*Mr. Speaker* : Motions moved.

*Sri B. N. Reddy :* Sir I beg to move:

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

నల్లగొండ జిల్లాలో ప్రభుత్వభూములను ఇంకను పేదరైతుకూలీలకు పూర్తిగా పట్టా యివ్వనందుకు, వేలాది రైతు కూలీలను ఇంకను వేదఖలి ప్రమాదంలో ఉంచినందులకు.

*Mr. Speaker :* Motion moved.

*Sri G. Nageswar Rao :* Sir I beg to move.

To reduce the allotment of Rs. 3, 29,69,000 for Land Revenue by Rs. 100

ప్రభుత్వ భూములను అధికారం లేకుండా ఆక్రమించుకుని సాగుచేసే వారిని తొలగించాలని లోగడ ప్రభుత్వము ఒక ఆర్డరు జారీచేసి, చాలా కాలంగా అభ్యంతరంలేని భూములను సాగుచేసుకుంటూన్న పేదప్రజలను భూములనుండి తొలగిస్తూన్నందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

ప్రభుత్వభూములను సాగుచేసుకుంటూన్నవారి విషయములో పూర్వము హైదరాబాద్ ప్రభుత్వము జారీచేసిన 14 వ సంవత్సరం సర్క్యులరును ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము అమలుజరపనందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

25-7-58 తేదీన ప్రభుత్వము జారీచేసిన 1406, 1407 జి. ఓ. ల్లో చాలా కాలంగా పేదప్రజలు సాగుచేసుకుంటూన్న ప్రభుత్వభూములను మినహాయించకుండా నిషేధజాబితాల్లో చేర్చి సాగుదార్లను తొలగించడానికి పూనుకున్నందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

చాలా కాలంగా పేదప్రజలు—హరిజనులు—సాగుచేసుకుంటూన్న ప్రభుత్వ భూములనుండి సాగుదార్లను తొలగించి ఆ భూములను రాజకీయబాధితులకు యిస్తూన్నందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

ఫీల్డు లేబరు సొసైటీలు చాలా కాలంగా లీజుమీద సాగుచేసి పట్టాలు యిప్పిస్తామనిచెప్పి లంచాలు తీసుకునే ఉద్యోగులకు అవకాశములు కల్పిస్తున్నందుకు

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

ప్రభుత్వ పోరంబోకు భూముల్లో యిండ్లు వేసుకొని చాలా కాలంగా నివసిస్తూవున్న పేదప్రజలను అనేకవిధాల బాధలకు గురిచేస్తూ యింతవరకు పట్టాలు యివ్వనందుకు

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

గోదావరి లంకభూములను రైత్వారీశిస్తుకు రెట్టింపు సొసైటీలు ఎక్కువ భాగం యీ అధిక రేటును చెల్లించలేక బకాయిలు పడుతున్నాయి. బకాయిలు పడిన సొసైటీలకు లంకభూములు యివ్వడములేదు. అందుచేత యీ అధిక రేటును రైత్వారీ రేటుకు రెట్టింపు రేటుకు తగ్గించి యివ్వనందుకు

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

లంకభూములను సాగుచేసే సొసైటీలు మార్చి 10 వ తేదీ లోపల పన్నులు చెల్లించలేకపోవడమువల్ల కూడా లంకభూములను సొసైటీలకు లీజుకు యివ్వడములేదు. అందుచేత పన్నులు చెల్లించేగడువును ఏప్రిల్ నెలాఖరుకు పొడిగించనందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

లంకభూములను వేలములో పాడుకునే వ్యక్తికి ఆ లంకల్లో వ్యాపార పంటలుకూడా పండించుకునేందుకు యిచ్చే అవకాశాన్ని ఫీల్డు లేబరు సొసైటీలకు లీజుకు యిచ్చే లంకల్లోకూడా యివ్వకుండా అదనంగా వ్యాపారపన్ను విధిస్తున్నందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

100 ఎకరములకు పైబడి వున్న లంకభూముల్లో 8 వ వంతు భాగాన్ని సొసైటీలకు యివ్వకుండా పశువుల మేతపేరుతో వేలానికిపెట్టి భూస్వాములు పంటలు పండించుకోడానికి ప్రభుత్వము అవకాశమిస్తున్నందుకు.

*Mr. Speaker* : Motions moved.

*Sri D. Kondiah Choudary* : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs 100

For not assigning lands to the landless poor who have occupied and done reclamation on the lands within the Rallapadu Project ayacut area.

*Mr. Speaker* : Motion moved.

*Sri Vavilala Gopalakrishnayya* : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

To impress upon the Government to abolish the Revenue Board and not to substitute it by Divisional Commissioners.

*Mr. Speaker* : Motion moved.

*Sri N. Peddanna* : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

బల్వాతా యినాందార్లైన హరిజనులకు, తాము చేసుకొను ఇనాములను రద్దుపరచి, వారికి పట్టాలు ఇవ్వనందులకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

బంచరాయి, పోరంబోకు మరియు సర్కారుతా భూములు వ్యవసాయ కూలీలు, పేదరైతులు మరియు హరిజనులు సేద్యం చేసుకొను భూములకు పట్టాలు యివ్వనందులకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

ఆహార వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోవుచున్నను, అట్టి ధరలను పెరుగుట ప్రభుత్వం అరికట్టలేకపోయినందుకు.

To reduce the allotment of Rs. 2,29,69,000 for Land Revenue by Rs. 100

ఖమ్మంజిల్లా, తాలూకా బూర్గుంపాడు. రుద్రమ్మకోట వరదలవల్ల నష్టపడినందున, తమకు తక్కావి అప్పులు ఇవ్వవలసినదిగా పెట్టుకొన్న దరఖాస్తులు మంజూరి ఇవ్వక జాప్యం చేయుచున్నందులకు.

*Mr. Speaker* : Motions moved.

*Srimathi A. Kamala Devi* : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Re. 1

తెలంగాణాలో నున్న అధిక పన్నులను తగ్గించి ఆంధ్రతో సమానము చేయకపోవటము గురించి చర్చించుటకై.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

హరిజనులకు యిండ్లు కట్టుకొనుటకై భూవసతి కల్పించకపోవుటము గురించి.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Re. 1

భువనగిరి తాలూకాలోని కొలనుపాక హరిజన యిండ్ల స్థలముకు సంబంధించిన కేసు యింకా పరిష్కారము కాకపోవుట గురించి చర్చించుటకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

భూసంస్కరణల బిల్లును యింకా అసెంబ్లీ ముందుకు తీసుకరాకపోవడం గురించి చర్చించుటకై.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

సేట్ సింధీల జీతాలు పెంచటము గురించి, మరియు నెలనెలకు వేతనాలు అందజేయకపోవుటము గురించి చర్చించుటకై.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

పటేలు పట్వారీలకు జీతాలు నిర్ణయించకపోవుటము, వారి స్వంత హక్కును రద్దుచేయటము గురించి.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

10 సంవత్సరాలనుండి బీద ప్రజానీకము సేద్యంచేయుచున్న పోరంబోకు బంచరాయి భూములకు యింకా పట్టాలు వేయకపోవుటము గురించి.

*Mr. Speaker* : Motions moved.

*Sri K. Ramchandra Reddy :* Sir, I beg to move :

To reduce the allotment of Rs. 3,29 69,000 for Land Revenue by Rs. 100

మైనరు ఇరిగేషన్ స్కీము ఎడల ప్రభుత్వము ప్రధానంగా శ్రద్ధ తీసుకొని పని సాగించలేక విఫలత చెందినది. అందువలన అధికోత్పత్తిని పండించడములో రైతాంగానికి సక్రమంగా తోడ్పడనందులకు.

To reduce the allotment of Rs 3,29,69,000 for Land Revenue by Rs 100

నల్లగొండజిల్లా, రామన్నపేట తాలూకాలో మాసాంపల్లిలో తెగిపోయిన చెరువును మరమ్మత్తుచేయడానికి లోగడ హైదరాబాదు ప్రభుత్వం సర్వేచేయించి సుమారు 80 వేల డబ్బు కూడ మంజూరు చేసినది. కాని యీ ప్రభుత్వము నేటివరకు దాన్ని అమలు పెట్టనందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

నల్లగొండజిల్లా, రామన్నపేట తాలూకాలో ఎన్నారం గ్రామంలో తెగిన చెరువును మరమత్తు చేయడానికి హైదరాబాదు ప్రభుత్వం సర్వే పూర్తి చేసినది. డబ్బుగూడ మంజూరి అయినది. కాని నేటివరకు యీ ప్రభుత్వము ఆ చెరువు మరమ్మత్తును మొదలుపెట్టనందున.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

నల్లగొండజిల్లా, రామన్నపేట తాలూకాలో భీమలింగం కత్వ మూసి నదికి సగం దగ్గరవుంది యీ భీమలింగ కాల్వను విస్తృతపరచి వెలిగొండనుండి అమ్మాపురు గ్రామానికి సర్వే చేయబడింది. కాని ఇంతవరకు పని ప్రారంభించ నందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

నల్లగొండజిల్లా, రామన్నపేట తాలూకాలో బికేరునదినుండి ప్రస్తుతము మోత్కూరు గ్రామ చెరువులోనికి కాల్వవుంది. ఈ కాల్వ అనకట్టను పెంచి కొండగడ, పాటిమట్లి కంచనపల్లి, అడ్డగూడూరు గ్రామాల చెరువులోనికి సర్వే చేయబడింది. గ్రామాలనుండి డిపాజిట్ 4 వ వంతు ప్రకారం వసూలు చేయ బడిగూడ పని ప్రారంభించనందున.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

నల్లగొండజిల్లా రామన్నపేట తాలూకాలో ఆత్మకూరు గ్రామ చెరువు లోకి బికేరునుండి కాల్వ కావాలని 4 సంవత్సరాల క్రితం సుమారు 4 వేల డబ్బుకూడ ప్రజలు డిపాజిట్ కట్టారు. ప్రభుత్వం నేటివరకు ప్రారంభించనందున.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

నల్లగొండజిల్లా, రామన్నపేట తాలూకాలో కొటమర్తి గ్రామ చెరువు లోకి బికేరునదినుండి లోగడ కాల్వ తీయబడివుంది తిరిగి, దానిని సర్వేచేసి మరమ్మత్తుచేయుటకు

To reduce the allotment of Rs. 3,29 69,000 for Land Revenue by Rs. 100

నల్లగొండజిల్లా, రామన్నపేట తాలూకాలో వాడగ్రామ చెరువులోకి బిక్కేరునదినుండి కాల్వ కావాలని ప్రజలు దరఖాస్తు పెట్టారు. డిపాజిట్ కట్టబడింది. సర్వే అయినది. కాని పని ప్రారంభించనందున.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

నల్లగొండజిల్లా, రామన్నపేట తాలూకాలో పెద్దలి గ్రామానికి మూసి నదినుండి ప్రరెకాల్వ తీయబడిన నీరు సప్లయి అవుతుంది. మూసినదికి ఆనకట్ట కావాలని రైతులు కోరినమీద సర్వేచేయబడింది స్కీము మంజూరు అయినది. నేటివరకు ప్రభుత్వం పని ప్రారంభించనందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Re. 1

నల్లగొండజిల్లా దేవరకొండ తాలూకాలో మేళ్ళమ్మ చెరువును సర్వే చేయించి మరమ్మత్తు చేసినయెడల 8 వేల ఎకరాల భూమి సేద్యంలోకి వస్తుంది. కాని ప్రభుత్వదృష్టికి అన్నివిధాల 5 సంవత్సరాలనుండి తెచ్చినా పరిశీలించి అమలులో పెట్టనందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

నల్లగొండజిల్లా, రామన్నపేట, తాలూకాలో మూసీనదినుండి సంగము గ్రామమునుండి గోకారం చెరువులోకి కాల్వఉంది. ఈ ఆనకట్టను అన్నివిధాల పెంచి సిరిపురం, ఎలంక, రామన్నపేట మొదలగు గ్రామాలకు యీ కాల్వ కావాలని 6, 7 సంవత్సరాలనుండి ప్రభుత్వదృష్టికి తెబడినా పరిశీలించనందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

సాధారణముగా రాష్ట్రములో తెగిపోయిన చెరువులను తిరిగి మరమ్మత్తులు చేయు సందర్భమున పి. డబ్ల్యు. డి శాఖకు చెందిన ఉద్యోగస్తులు చెరువులకట్ట ఎత్తులను తగ్గించడం, అలుగుకత్వాల ఎత్తును తగ్గించడమువలన తక్కువనీరు నిలుస్తుంది దీనివలన చెరువులక్రింద లోగడ సేద్యమౌతున్న భూమి పైవిధంగా తగ్గించడంవలన కొంత భూమి సేద్యంలోకి రాకుండా పోతున్నందుకు

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

సాధారణముగా సర్వేవార్కి తగిన ఉద్యోగస్తులు లేనందున సకాలములో సర్వే చేయకపోవడము జాగుకు కారణము. అందుకుగాను తగిన ఉద్యోగస్తులను నియమించి సర్వేపనులను చురుకుగా అమలుపరచనందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

తెలంగాణా ప్రాంతములో గ్రామాదులను సర్వే సెటిలుమెంటు నేటి వరకు పూర్తిచేసి ఖాల్సా గ్రామాదుల భూమిశిస్తుకు సమానంగా చేయక జాగీరు దారులు వసూలు చేసేదానికి ఏదో కొంత తక్కువచేసి భూమిశిస్తు వసూలు చేస్తున్నందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

సర్వే సెటిలుమెంటుకు తొందరగా పూర్తిచేయుట అవసరమైన ఉద్యోగస్తులను తీసుకొని సర్వే కార్యక్రమం జాగీరుగ్రామాలది పూర్తిచేయనందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

రెవెన్యూశాఖనుండి రైతాంగంకు లభించే తక్కావీ అప్పులు సులభంగా రైతాంగానికి దొరికేవిధంగా రూల్సును యింతవరకు గూడ సవరించనందుకు.

To reduce the allotment of Rs. 3.29,69,000 for Land Revenue by Rs. 100

హరిజనులకు ఇండ్లస్థలములు యివ్వడానికి మంజూరి చేయడంలో ఎంతో తరబడి జరుగుతున్న జాగును జరగకుండ భూమికి సంబంధించిన చట్టంలో మార్పు తీసుకురానందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for
Land Revenue by Rs. 100

తాలూకాల స్థాయిలో గ్రామాలనుండి రైతాంగం వివిధ సమస్యల పరిష్కారము కొరకు పెట్టుకొనే దరఖాస్తులను తహశీలుదారులు పక్షపాతంతోనె నడుస్తు ఏండ్లతరబడి పరిష్కారం చేయకుండ రైతాంగంను ఆఫీసులచుట్టు త్రిప్పుకునే పద్ధతినిమాని ఏలాంటి కేసులైన మూడుమాసాలలో పరిష్కారంచేసే పద్ధతిని చేపట్టనందుకు

To reduce the allotment of Rs. 3,29,69,000 for
Land Revenue by Rs. 100

రెవెన్యూశాఖకు 100 ఎకరాల ఆయకట్టు యింతకులోపుగల చెరువు కుంటల మరమ్మతులను సకాలములో పనులను పూర్తిచేయక జాగుచేయడం వలన రైతాంగము తమ భూములను సేద్యంలోకి తేలేకపోతున్నందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for
Land Revenue by Rs. 100

రైతాంగము భూమిశిస్తులు బకాయివుండే ప్రభుత్వం ఆస్తులనుగూడ వేలము వేసి బకాయలు వసూలుచేస్తుంది కాని నైజాంనవాబుగారు ఏండ్లతరబడి భూమిశిస్తు బకాయి 1 లక్ష 25 వేలకుపైన ప్రభుత్వానికి చెల్లించవలసివున్నా ప్రభుత్వము వసూలు చేయనందుకు.

To reduce the allotment of Rs. 3,29,69,000 for
Land Revenue by Rs. 100

మాగాణి భూములకు 8 మాసాలు గ్యారంటీగా నీరు యిచ్చే చెరువుల క్రింది ఆయకట్టు భూములకే నీటిపన్ను వసూలు చేయడం 8 మాసాలకంటె తక్కువ నీరుయిచ్చే చెరువులక్రింది మాగాణి భూములకు భూమిపన్ను మాత్రమే వసూలు చేసే విధానం మార్చనందుకు.

*Mr. Speaker :* Motions moved

*Sri S. Vemayya :* Sir, I beg to move:

To reduce the allotment of Rs. 3,29,69,000 for
Land Revenue by Rs. 100

For the failure of the Government to bring in a piece of Legislation to amend the L. A. Act to speed up the Land Acquisition cases.

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

1959–60 లో 3697 సర్వే ఉద్యోగస్థు లుంటే సర్వే ఉద్యోగులు 1960-61 లో 1819 సర్వే ఉద్యోగస్తులున్నారు. 241+878 మందిని నిరుద్యోగంపాత వేసినట్లు బడ్జెట్‌లో చూపినందుకు అసమ్మతిని తెల్పుటకు.

*Mr. Speaker :* Motions moved.

*Sri S. Kasireddy* : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

రాష్ట్రములో గల బంజరుభూములను భూమి లేని పేదప్రజలకు పంపకం చేయు పథకాన్ని గురించి ప్రస్తావించనందులకు

*Mr. Speaker :* Motion moved.

*Sri Dhrma Bhiksham* : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 3,29,69,000 for Land Revenue by Rs. 100

రెవిన్యూ బోర్డును రద్దుపరచి రెవిన్యూశాఖ పనిని సులభం చేయుటకు అవసరమైన చర్యగై కొనకపోవటం గురించి చర్చించుటకుగాను.

*Mr. Speaker :* Motion moved.

*DEMAND No. XII - District Administration & Miscellaneous Rs. 4,16,33,000*

*Sri P. Rajagopal Naidu :* Sir I beg to move :

To reduce the allotment of Rs. 4,16,33,000 for District Administration and Miscellaneous by Rs. 100

To criticise the Government for delaying the papers for a long time without making any decision.

To reduce the allotment of Rs. 4,16,33,000 for District Administration and Miscellaneous by Rs. 100

To criticise the Collector, Chittoor for not sending revenue report regarding Kootalavanka Project in Chittoor Taluk.

To reduce the allotment of Rs. 4,16,33,000 for District Administration and Miscellaneous by Rs. 100

For not issuing Taccavi loans properly.

To reduce the allotment of Rs. 4,16,33,000 for District Administration and Miscellaneous by Rs. 100

For not protecting revenue forests in Chittoor District.

To reduce the allotment of Rs. 4,16,33,000 for District Administration and Miscellaneous by Rs. 100

For not scrutinising the pattas issued to the landless people in Chittoor Dist.

To reduce the allotment of Rs. 4,16,33,000 for District Administration and Miscellaneous by Rs. 100

For not repairing chavadis in villages.

To reduce the allotment of Rs. 4,16,33,000 for District Administration and Miscellaneous by Rs. 100

For not reporting the seasonal conditions correctly.

To reduce the allotment of Rs. 4,16,33,000 for District Administration and Miscellaneous by Rs. 100

To criticise the Government for not evicting the encroachments on pathways.

To reduce the allotment of Rs. 4,16,33,000 for District Administration and Miscellaneous by Rs. 100

To criticise the Government for not implementing their decision of introducing Telugu in at least Taluk administration.

To reduce the allotment of Rs. 4,16,33,000 for District Administration and Miscellaneous by Rs. 100

To criticise the Government for their failure in completing the distribution of waste land to the landless.

*Mr. Speaker :* Motions moved.

*Sri S. Vemayya :* Sir, I beg to move :

To reduce the allotment of Rs. 4,16,33,000 for District Administration and Miscellaneous by Rs. 100

చేపలుపట్టుకొను హక్కును, చేపలుపట్టు సహాయ సంఘములకు సహకార శాఖవారు సిఫార్సు చేసినను రెవిన్యూశాఖ నిర్లక్ష్యము చేసేతీరు యిష్టంవచ్చిన రీతిగా చేయుచున్నందుకు అసమ్మతి తెలుపుటకు.

*Mr. Speaker :* Motion moved.

*Sri D. Kondaiah Chowdary* : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 4,16,33,000 for District Administration and Miscellaneous by Rs 100

For not taking any efforts to eradicate corruption at the District level of administration.

*Mr. Speaker :* Motion moved.

*Sri Vavilala Gopalakrishnayya* · Sir, I beg to move :

To reduce the allotment of Rs, 4,16,33,000 for District Administration and Miscellaneous by Rs. 100

To criticise the Govt. for appointment of Appointments Committee for the Zilla Parishads and Panchayat Samithis.

To reduce the allotment of Rs. 4,16,33,000 for District Administration and Miscellaneous by Rs. 100

To criticise the Gavernment about the policy of the Government in lack of coordination between district officials and delay in execution of works and running all the developmental works in time.

*Mr. Speaker :* Motions moved

*Sri S. Vemayya :* Sir I beg to move :

To reduce the allotment of Rs, 4, 16,33,000 for District Abministeration and Miscellaneous by Rs. 100

తాలూకాస్థాయిలో 1085 మంది, ఉద్యోగస్తుల ఉద్యోగాలను ఖాయం చేయనందుకు.

*Mr. Speaker :* Motion moved.

శ్రీమతి వై. శీతాకుమారి : అధ్యక్షా ! గత సంవత్సరం మంత్రులు ప్రవేశ పెట్టే డిమాండులకు సంబంధించిన వివరాలను మాకు అందచేసేవారు. ఈ సంవత్సరం తెలుగులో ఇప్పిస్తారా ?

శ్రీ కె. వి. రంగారెడ్డి : తెలుగులోనే ఇస్తున్నాము.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : మంత్రిగారు ఒకటి రెండురోజులు ముందు ఇస్తే చదువుకొని మా అభిప్రాయం చెప్పటానికి వీలుంటుంది. ఇక ముందైన మంత్రులు ఏదైనా note ఇవ్వదలచుకొంటే ఒకరోజు ముందుగా ఇస్తే మంచి దేమో ఆలోచిస్తారా ?

మిస్టర్ స్పీకర్ : డిమాండు అడగనిదే నోట్ ఇవ్వటం ఎలా ?

శ్రీ కె. ఎల్. నరసింహారావు : ఇది ఉపన్యాసం కాదు నిరుటివరకు administration లో డిపార్టుమెంటు చేసిన పనులుగురించి తెలుపబడింది. 1959-60 కు రెవిన్యూశాఖ పరిపాలనకు సంబంధించిన నోటు అని దానిపై వుంది. కాబట్టి అది ఉపన్యాసం కాదు కనుక ఒకరోజు ముందు ఇవ్వవచ్చుకదా!

శ్రీ కె వి. రంగారెడ్డి : ఉపన్యాసం వేరేవుండదు. ఇది ఉపన్యాసమే

మిస్టర్ స్పీకర్ : ఉపన్యాసం అయితే ఆరోజే ఇవ్వాలి ఉపన్యాసం ముందుగా ఇవ్వటానికి వీలులేదు. ఇది ఉపన్యాసం కనుక ఈరోజే ఇవ్వాలి.

శ్రీమతి సి. అమ్మన్నరాజా : అధ్యక్షా ! ఇది 20 పేజీలువుంది. ఇదంతా చదవటానికి time చాలా పడుతుందేమో ! అందుచేత మేమే చదువుకొంటే సరిపోదా ?

మిస్టర్ స్పీకర్ : మీరంతా taken as read అంటే నాకభ్యంతరం లేదు. ఇక డిస్కషన్. ఎల్లమందారెడ్డిగారు మాట్లాడతారు.

శ్రీ జి ఎల్లమందారెడ్డి : అధ్యక్షా !...

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా! చర్చ ప్రారంభించేముందు ఉపన్యాసంలోని ముఖ్య విషయాలు అయిదునిమిషాలు చెబితే బాగుంటుందేమో!

మిస్టర్ స్పీకర్ : అక్కరలేదనుకొన్నాము.

*శ్రీ జి ఎల్లమందారెడ్డి (కనిగిరి) : అధ్యక్షా, Revenue Demand మనకు చాలా ముఖ్యమైనది. దీనిని గురించి మంత్రిగారు మనకు అందజేసిన నోట్సులో 12 రకాల Land Revenue ఉంటున్నదని తెలియజేశారు. అందులో కొన్ని భాగములు వారికి ఇవ్వలేదు. Land Revenue మనకు లెక్కలోనికి తీసుకునిరాబడినది. కొన్ని Land Revenue Department వారే రైతులవద్దనుంచి వసూలు చేసి ఇతర డిపార్టుమెంట్లుకు ఇచ్చేవికూడా ఉన్నవి. అవి వారు వసూలు చేస్తున్నారు. కొన్ని తీసివేస్తున్నారు. అవి ముఖ్యంగా Local Boards Cesses, Education Cesses, జమీందారీ రద్దు చట్టము క్రింద Landholders Rent Reduction Act ను అనుసరించి

pay చేస్తున్న శిస్తు, ఇవి ప్రభుత్వమువారు వసూలుచేస్తున్నారు ఈ మొత్తమును Land Revenue వసూళ్ళలో చేర్చడములేదు. ఇదికూడ చేర్చినట్లయితే దాదాపు పదమూడుకోట్ల యాభై లక్షలుదాకా Revenue లో చేరగలదు. ఇది ఏమాత్రము తక్కువ మొత్తము కాదని మనవిచేస్తున్నాను ఇంతేకాక 1956 57 సంవత్సరమునకు సంబంధించిన లెక్కలు నాకు లభించలేదు. 1957-58 సంవత్సరము లెక్కలు తీసుకుంటే 11 కోట్ల 79 లక్షల రూపాయలు నుంచి 13 కోట్ల 59 లక్షలదాకా పెరిగింది. దీనివల్ల సుమారు రెండు కోట్ల రూపాయలు ఆంధ్రప్రదేశ్ రైతులవద్ద నుంచి శిస్తు వసూలు చేస్తున్నారన్నమాట. ఈవిధముగ వసూలుచేస్తూంటే రైతులమీద శిస్తుభారము ఎంత పెరిగిందో చూడవలసిందిగా కోరుతున్నాను 1956-57 సంవత్సరము తరువాత ముఖ్యంగా ఆంధ్రప్రాంతములో అనేక రకములైన కొత్త శిస్తులు రైతులమీద వేయబడినవి. దీనివల్ల ఈ అయిదారు సంవత్సరములలో రైతుల మీద శిస్తుభారము ఎంతో పెరిగిందని చెప్పకతప్పదు. రకరకాల పన్నులు వసూలుచేస్తున్నారు. ఇన్నిరకముల పన్ను వేయడమునవల్ల ఈ రెవిన్యూ శిస్తు విధానము చాలాగందరగోళము, గజిబిజి రైతులలో కలుగజేస్తున్నది. అయితే రైతుకు వచ్చే ఆదాయమునకు మించిన శిస్తు అనే చెప్పవచ్చు. ఈ శిస్తులు సుమారు 19, 20 రకములు గల పద్ధతుల ద్వారా భూములమీద వసూలు చేస్తున్నారు. అందులో కొన్ని నాకు జ్ఞాపకము ఉన్నంతవరకు చెబుతాను. Peishcush, Shrotriems Jodi, Cases in permanently settled Estates, Shrotriems, Leases, Ijara Cowle, Assesment of Inams, Collections under Rent Reduction Act, Surcharge on land Revenue, Standardisation of Land Revenue, Local bodies Cesses, Land Revenue Receipts from the Madras Estates Abolition Act, Miscellaneous Revenue Receipts from Sec. 55 of the said Act, Local Fund Scale Act, Cesses in attached Villages, Irrigation Charges, Taxes on Commercial Crops, Hyderabad Land Special Assesment Act. 1952, Land Revenue Betterment Tax. ఈ విధముగ 19 రకములు శిస్తులు కనబడుతున్నవి. ఇవే కాదు. ఇంకా ఎన్నో ఉన్నవి. ఇందులో కొన్ని ఐటములు రైతాంగము కట్టకపోయినప్పటికిని, మొత్తముమీద major portion భూమికి సంబంధించిన శిస్తులు అనే చెప్పవలసి ఉన్నవి. రైతులు చెల్లించనివి Land holders చెల్లించుతున్నారు. కాని ఇవి అన్నీ ఎవరివద్ద నుంచి వసూలు చేసినను, ఇవి భూమికి సంబంధించినవి గనుక, ప్రభుత్వము ఎన్నివిధానాలుగనో శిస్తులు పేర వసూలు చేస్తున్నారు. ఇవి చాలా గందరగోళమును కలుగజేస్తున్నవి. రైతులమీద పన్నులభారము రోజురోజుకు పెరుగు

తున్నదని వేరే చెప్పనవసరము లేదు. ఈ శిస్తులకు సంబంధించినవి కొన్ని చట్టములు ఇంకను అమలులోనికి రాలేదు. అవికూడ వస్తే, పన్నులభారము ఇంకా ఎక్కువ అవుతుందనే నమ్మవచ్చు. ఉదాహరణకు మన రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం వేసే Betterment levy చూస్తే, రాబోవు రెండు మూడు సంవత్సరముల తరువాత యాక్టులు అమలులోనికివస్తే, అప్పటికి యింకా ఒక కోటి రూపాయలు అదనముగా వసూలు అయ్యే అవకాశము ఉన్నది అయితే Act ప్రకారము 3 సంవత్సరములు అవకాశము కావాలిగనుక అది యింత వరకు operation లోనికి రాలేదు అవికూడ వచ్చినప్పుడు ఈ శిస్తుభారము ఇంకను ఎంత ఎక్కువ అవుతుందో చెప్పలేము

*(Sri P. Narasinga Rao in the Chair)*

అదేవిధముగ ఈనాడు తెలంగాణా ప్రాంతములో చూస్తే consolidated wet rates అని ఉన్నది. ఆ పేరుతో సుమారు రు. 20 0-0, రు. 20 57 న. పై రూ 12-0-0 లు ఈవిధముగ చెరువుల క్రింద సాగుచేసే భూములమీద వసూలుచేస్తున్నారు. ఈ చెరువులలో సామాన్యముగ 30 ఎకరాలు, 40 ఎకరాలు, 50 ఎకరాలు. ఈవిధముగ కొద్దిఆయకట్టు ఉన్నచోట్లలో కూడ ఈ శిస్తు విపరీతముగ ఉన్నదని అందరికి తెలిసిన విషయమే. అంతేకాదు, జాగీర్లు 1949లో abolish చేసి, జాగీర్దార్ల వద్దనుంచి జాగీర్లను ప్రభుత్వము స్వాధీనము చేసుకుంది. అవి abolish అయినతరువాత కూడ పన్నుల భారము ఈనాటి వరకు కూడ తగ్గలేదు. తగ్గితే ఏ కొద్దిగానో తగ్గించారు. మెట్టభూములకు 4 రూపాయలు మొదలు 8 రూపాయల వరకున్నూ, మాగాణీ భూములకు 15 రూపాయలు మొదలు 30 రూపాయల వరకు శిస్తును పెంచారు. ఇంత heavy assessment ను రైతులు కట్టుకోలేకుండా ఉన్నారన్న సంగతి గుర్తించాలి. ఏదో కొద్దిగా nominal గా తగ్గించి, చుట్టుప్రక్కల ఉన్న రైత్వారీ రేట్ల ప్రకారము ఇంతవరకు కూడ తగ్గించకుండా ఉన్నారు. అయితే settlement జరిగిన ప్రాంతాలలో మాత్రము చాలాభాగము తగ్గించారు. అయితే ఇందులో ఇంకొక విషయము విచారించవలసినదిఉన్నది. అదిఏమిటంటే, Taken over Jagirs లో చాలాకాలముగా శిస్తు బకాయలు ఉన్నవి. అవి ఎప్పటినుంచో బకాయలుగా నిలిచిపోయినవి. ఎప్పటివో ఇప్పుడు ప్రభుత్వము వసూలుచేయాలని తలపెట్టి demands ను issue చేస్తున్నారు. ఇది చాలా అన్యాయమైనటువంటి విషయం. అటు జమీందార్లు, జాగీర్దార్లు చాలాకాలమునుంచి రైతులవద్దనుంచి అపరిమితమైన అధికారములను చేతిలో పెట్టుకుని వారికి యిష్టమువచ్చిన రేట్లతో వసూలుచేస్తూ వచ్చారు. రైతులు ఎవ్వరితోను చెప్పుకోటానికి, మాఫీ చేయించుకోటానికి వీలులేక తప్పనిసరిగా కట్టుకోవలసి వస్తూవచ్చింది. వారు అవిధముగ

ఎంతకట్టారోకూడ వారికి రశీదులు అనేవి లేవు ఆ రశీదులు లేకపోవడమువల్ల వారు అదివరకు ఎంతకట్టారో, ఇంకా ఎంత కట్టాలో ఎవ్వరుకూడ చెప్పరు. జమీందార్లు, జాగీర్దార్లు వారికి యిష్టమువచ్చినంత బకాయను వ్రాసి చూపించితే, దానినే నమ్మి ఈ ప్రభుత్వము వసూలు చేయాలని అంటున్నది. ఇది చాలా అన్యాయము. ఈనాడు మన ప్రభుత్వము విచారణ ఏమైనా చేయించారా అంటే అదేమీ కనబడదు. అడ్డదిడ్డముగ వారు వ్రాసినంత వసూలు చేస్తామని అనడము ఏమాత్రము సమంజసము కాజాలదు. అందువల్ల జాగీరు ప్రాంతాలలో, జాగీర్లు రద్దు అయిపోయిన తరువాత పూర్వము ఉన్న బకాయలు ఎంత అదివరకు ఇచ్చారు, ఇంకా ఎంత ఇవ్వాలి అనేది క్రమపద్ధతిలో విచారించి వసూలుచేయడము మంచిది న్యాయము చెప్పాలంటే, ఈ బకాయలు పూర్తిగ రూఢి చేయడమే న్యాయము. ఎందుకంటే జాగీర్లు ఎంతో high rates ను వసూలుచేశారు. ఇప్పుడు వీటిని రద్దుచేస్తే compensating గా ఉంటుందని నా అభిప్రాయము. పూర్వము నైజాము ప్రభుత్వము ఉన్నప్పుడు Settlement జరగలేదు. కాబట్టి వారు ఆ బకాయలను వసూలు చేయవద్దు అని ఉత్తరువులు కూడ ఇచ్చినట్లుగా తెలుస్తున్నది. జాగీర్దార్ల పరిపాలన తరువాత నిలబడిపోయిన బకాయలు ప్రభుత్వము ఇప్పుడు వసూలు చేస్తామని చెబితే, అది అన్యాయమని అంటున్నాను. ఎందుకంటే, వీరు అదివరకే చెల్లించి ఉండవచ్చు జాగీర్దార్లు లెక్కలు సరిగా పెట్టియుండకపోవచ్చు. పైగా అపరిమితమైన రేట్లుకూడ రైతులవద్ద వసూలుచేస్తూ వచ్చారు అందువల్ల ప్రభుత్వము, అవి బకాయలు అని చెప్పి మరల వసూలు చేయటానికి ఆరంభిస్తే చెల్లించినవారే మరల చెల్లించవలసివస్తుంది గనుక అసలు ఈ బకాయలు ప్రభుత్వం రద్దుచేస్తేనే మంచిది ఆ విధముగ చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను

ప్రభుత్వము వారు Land Cest అనే పేరుతో వివిధరూపములలో వసూలు చేస్తున్నారని చెప్పాను. ఒక్క ఉదాహరణ చెబుతాను. అంగభూములు ఉన్నవి. వీటిని F. L. C. Societies కు ప్రభుత్వము ఇస్తున్నది, ఈ భూములుమీద శిస్తు ఇదివరకు కంటే ఇప్పటికి రెండుమూడు సంవత్సరములనుంచి ఎక్కువగ వసూలు చేస్తున్నారు. శివాయిజమా భూములు కాని, బంజరుభూములుగాని చేసుకుంటున్న పేదరైతాంగము మీద అధికముగ పెనాల్టీలు, జరిమానాలు వేసి వసూలు చేస్తున్నారు. ఇదిమాత్రము పన్నుకాదా అని అడుగుతున్నాను. అందులో ఇటీవల కొత్తగా వచ్చిన జి. ఓ. ల ప్రకారము చూస్తే, ఈ penalties, శిస్తులు రోజురోజుకు ఎక్కువ అయ్యేటట్లుగా కనబడుతున్నది. అయితే ఒక్క విషయంలో మాత్రము ప్రభుత్వాన్ని అభినందించవలసిందే. Commercial crops మీద

అంటే వేరుశనగపైన వేయకుండా రద్దుచేస్తామని మంత్రిగారు చెప్పారు. అందుకు సంతోషమే. గడచిన రెండుమూడు సంవత్సరములలో ఆంధ్ర ప్రాంతములో వ్యాపార పంటలమీద శిస్తులు వసూలుచేయకుండా నిలబడి పోయిన సంగతి ప్రభుత్వము గమనించవలసి ఉంటుంది. ఏమైనప్పటికినీ ఈ వసూళ్ళు యింకా కొంతకాలము వరకు వసూలు చేయకుండా suspend చేయడము మంచిదని, అసలు దీన్ని రద్దుచేస్తేనే మంచిదని నాఅభిప్రాయము.

Land revenue విషయములో ప్రభుత్వము సుమారు 19, 20 రకములుగా Land revenue వసూలు చేస్తున్నదని చెప్పాను. ఇన్ని రూపములలో రైతులు శిస్తులుకట్టడమంటే ఇది చాలా confusion కు దారి తీస్తున్నది ఏ రైతు ఎంత కట్టాలో తెలియదు. కరణము మునసబు ఎంతవ్రాస్తే అంత ఇవ్వవలసి వస్తున్నది. అసలు కరణము మునసబులు వ్రాసే లెక్కలు ఎవ్వరికినీ అర్థముకావు. ఈ శిస్తువిధానము మార్పుచేస్తేనే మంచిది. ఏదైనా సులువు మార్గములో ఈ లెక్కలు అర్థము అయ్యేటట్లుగా తయారు చేయించమని కోరుతున్నాను. Land Revenue collections reform చేయడానికి అనంతరామన్ కమిటీని వేశారు, వారి రిపోర్టు చూడగా అది ఏమంత సమంజసముగ లేదని మనవిచేస్తున్నాను. వారియొక్క రిపోర్టు ఆరంభంలో రైతాంగము చెల్లించే పన్నులు తొమ్మిది రకాలుగా ఉన్నవని వ్రాశారు. పైగా ఇన్ని విధములుగ ఉండడమువల్ల ప్రభుత్వానికి చాలా నష్టము వస్తున్నది గనుక ఈ శిస్తులను consolidate చేసి, 9 రకములుగా ఉంటే చాలును అని proposal పంపించారు. Betterment levy విధించటానికి వారు ఒప్పుకున్నారు. సెస్సులు రూపాయకి అయిదుఅణాలు ఉండవచ్చునని ఒప్పుకున్నారు. తెలంగాణాలో ఈ సెస్సులేదు. అక్కడకూడ రూపాయకి మూడుఅణాలు వేయాలని అన్నారు. మొత్తముమీద వారుచేసిన proposals మాస్తే ఈ శిస్తులు అన్నికూడ నాలుగు grades గా విభజించారు. నీటి సప్లయిని 7 విధములుగ classify చేశారు. ఆవిధముగ చెబుతూ, రాష్ట్రీము అంతటా ఒకే శిస్తు విధానము, వసూళ్లు ఉండాలని అన్నారు. ఈ proposals ప్రభుత్వము ఆమోదించి అమలులోనికి వచ్చినట్లయితే ఇవి delta ప్రాంతములో అనగా కృష్ణా, గోదావరి, పెన్నా వగైరా నదులక్రింద major projects ఉన్నచోట్లలో సాగుఅవుతున్న సుమారు 35 లక్షల ఎకరములకును శిస్తు విపరీతముగ పెరిగే అవకాశము ఉన్నది. ఇది రైతాంగమును ప్రమాదపరిస్థితులకు దారితీస్తుంది. ఇంతేగాక Land Revenue ను separate గా ఉంచాలని అన్నారు. ఆంధ్ర ప్రాంతములో first class delta area లో, ఇదివరకు ఎకరమునకు water rate 6 రూపాయలు, శిస్తు రు. 17-50 న.పై., సెస్సులు 7 రూపాయలు

మొత్తము చేరి రు. 29-50 న పై. లు వసూలుచేయవలసిఉంటుంది. అక్కడ ఉన్న 35 లక్షల ఎకరములలోను 30 రూపాయలు చొప్పన Land Revenue వసూలుచేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇది చాలా ప్రమాదకరమైన విధానమని మనవిచేస్తున్నాను.

ఇంత పెద్ద మొత్తం భరించాలంటే సాధ్యమయ్యే విషయంకాదు. అంతే కాకుండా.........

## (*The bell was rung for want of quorum*)

ఈ రోజు మన కొత్త ప్రాజెక్టుల విషయములో లెక్క వేసుకొన్నట్లయితే, అక్కడకూడా water rate రు. 17-50 న.పై. అవుతుంది Land revenue సరాసరి 2 రూపాయలు ఉన్నది. సెస్సులు 6 రూపాయలు అవుతుంది మొత్తము రు. 25-50 న పై. శిస్తు అయ్యే ప్రమాదం ఉన్నది తరువాత కొత్తగా కట్టే ప్రాజెక్టుల క్రింద betterment levy గమక చూచినట్లయితే ఈ రోజు సుమారు 25, 30 రూపాయలవరకు నడుతుందన్నమాట. అంటే, కొత్తగా ప్రాజెక్టులు కట్టినటువంటి ప్రాంతాలలో ఎకరాకు మొత్తము 50 రూపాయలకు పైబడి శిస్తు కట్టవలసినటువంటి పరిస్థితి వస్తుంది. కొత్తగా సాగుఅయ్యేటటువంటి భూములలో, ఈ రకంగా పన్నులభారం పెరగడం ఏ మాత్రం ఆ భూములను అభివృద్ధిచేయడానికి తోడ్పడదని మనవిచేస్తున్నాను. ఇది చాలా అసమంజసమైన ప్రతిపాదన అని నేను మనవిచేస్తున్నాను. అయితే, ఈ రకంగా చూచినప్పుడు ఆంధ్రలోగాని, తెలంగాణాలో గాని, వెనుకబడిన ప్రాంతాలలో చిన్నచిన్న చెరువులక్రింద కొంతవరకు శిస్తు తగ్గడానికి అవకాశం ఉన్నది. అంతవరకు అది ప్రయోజనకారే గాని, మొత్తంమీద చూచినప్పుడు, ఈ higher rate ను apply చేసినట్లయితే, రైతులకు చాలా బాధాకరంగా ఉంటుందని నేను మనవిచేస్తున్నాను. ఈ సందర్భములో అనంతరామన్ కమిటీ వారు ఒకవిషయాన్ని సూచించకపోవడం చాలా విచారకరము ప్రతి రైతుకు, ప్రతి మనిషికి ఒకే రేటు, ఒకే పద్ధతి ప్రకారం శిస్తు భారం పడేటట్లు వేయడం సమంజసంకాదని, జాస్తిఆదాయం వచ్చేటటువంటివారిమీద దానికి తగినట్లుగా ఆదాయపు పన్ను పడాలనే విషయాన్ని ఆ కమిటీవారు సూచించక పోవడం చాలా విచారకరమైన విషయం. ఎందువల్లనంటే, ఈ రకంగా మన పన్నులు పెరుగుతున్నప్పుడు, రైతాంగం చాలా బాధపడవలసి వస్తుంది అది ఏమాత్రం అభివృద్ధికి దోహదకారి కాకుండా పోతుంది. ఈ విషయమై చాలా సందర్భాలలో మన Taxation Enquiry Committee విషయంలోగాని, అదే రకంగా మన ఆంధ్రప్రభుత్వంవారు circulate చేసినటువంటి "A note on certain proposals for raising additional land revenue" విషయంలో

గాని **agricultural income tax** వేయడం చాలా న్యాయమైనదని చెప్పుతున్నారేగాని తీరా ఆచరణలో వచ్చేటప్పటికి ఆ విధంగా జరగడంలేదు. ఆదాయాన్నిబట్టి శిస్తు విధించే విధానాన్ని మనం చేపట్టకుండా ఉండేంతకాలము మనము మోపే ప్రతి అధిక భారమంతా కూడా పేదరైతాంగంమీద జాస్తిగా పడే ప్రమాదం ఉన్నది. అది ఇంతవరకు కూడా ఈ కమిటీవారు ఆలోచించకపోవడం చాలా నష్టదాయకమని మనవిచేస్తున్నాను. గతములో, ఆంధ్రప్రాంతములో 10 రూపాయలకు లోబడి శిస్తు చెల్లించే పేదరైతాంగంమీద శిస్తు రద్దుచేస్తామని ప్రభుత్వమువారు ప్రకటించారు కాని, ఆ విధంగా శిస్తు రద్దుచేయకపోయినప్పటికీ కూడా, మళ్ళీ రోజురోజుకు వారిమీద పన్నుభారము రూపాయికి రూపాయిన్నర, రెండు రూపాయల ప్రకారం పెంచుతూ ఉండే పద్ధతి కనిపిస్తున్నది. ఈరోజు అనంతరామన్ కమిటీ రిపోర్టుకూడా ఒకరకంగా పేదరైతాంగానికి **relief** ఇచ్చే పద్ధతి సూచించకపోయినప్పటికి కూడాను, రోజురోజుకు **additional taxation** వాళ్ళమీద పడకుండా ఉండే విధానం సూచించకపోవడం చాలా విచారకరమైన విషయం. మన **taxation** పద్ధతిలో భరించగలవారిమీద, వారు భరించేవిధంగా వేస్తేతప్ప, మనదేశం అభివృద్ధి కావడానికిగాని కొత్తభూములను ఆయకట్టులోనికి తీసుకురావడంగాని ఉత్పత్తి పెరగడంగాని సాధ్యంకాదని నేను మనవిచేస్తున్నాను. కనుక అనంతరామన్ కమిటీవారి **proposals** ను ప్రభుత్వపక్షం, ప్రతిపక్షము అందరు కూర్చొని **serious** గా **consider** చేసి నిర్ణయాలు తీసుకోవాలేతప్ప వాటిని ప్రభుత్వంవారు కూడా విడిగా **implement** చేసే పద్ధతి అవలంబించరని నేను ఆశిస్తున్నాను. తెలంగాణా ప్రాంతములో ఈరేట్లు చాలా జాస్తీగా ఉన్నాయనే విషయం అందరుకూడా ఒప్పుకుంటున్నదే. కనుక ఆరేట్లు సాధ్యమైనంత వరకు తగ్గించి ఒకదాని కొకటి పోటీ పెట్టకుండా చేసినట్లయితే, తరువాత అనంతరామన్ కమిటీ విషయం ఆలోచించడానికి వీలుంటుంది. అందులో ముఖ్యంగా, ఆదాయాన్నిబట్టి పన్ను వేసే విధానం మనం తప్పనిసరిగా చూడవలసిన అవసరం ఉన్నదని నేను మనవి చేస్తున్నాను. గత 4, 5, సంవత్సరములలో రెండు కోట్ల వరకు పన్ను భారాన్ని పెంచాము. అటువంటప్పుడు ఈరోజు పేద రైతాంగంమీద ఇంకా పన్నుభారం పెంచడం అంటే, అది పేద రైతాంగం ఏవిధంగా భరించగలదో ఊహించవలసిందని నేను మనవి చేస్తున్నాను. ఈలోపలనే మన జమీందార్లు గురించి తీరవాజాస్తి, ఫస్లీజాస్తి విషయంలో ఒక **basic minimum** తీసుకోటానికి ఏర్పాటుచేసి ఆరకంగా కొన్ని లక్షలు నష్టపరిహారం వారికి ఇవ్వటానికిగాను ఒక సవరణబిల్లు తీసుకొని వచ్చారు. దాన్ని ఎంత వ్యతిరేకించినప్పటికి కూడా ప్రభుత్వంవారు ఒప్పుకోలేదు అన్నమాట. ఈ రకంగా పేదరైతాంగం మీద రోజురోజుకు పన్నుభారము పెంచుతూ ఉండడం ధర్మాత్రం సమంజసం

కాదని నేను మనవి చేస్తున్నాను. పేద రైతాంగంమీద సాధ్యమైనంత వరకు పన్నులభారము తగ్గడానికి ప్రయత్నం చేయాలేతప్ప ఇంకా additional taxation వేయడానికి ఏమాత్రం ప్రజలు అంగీకరించరని నేను మనవి చేస్తున్నాను

తరువాత ఆహారసమస్య గురించి, బంజరుభూముల విషయం మనము క్షుణ్ణంగా పరిశీలన చేయవలసిన అవసరం ఉన్నది. ఎందువల్లనంటే, మనం ఇదివరకు పాత ఆంధ్ర అసెంబ్లీలోకూడా బంజరు భూములన్నీకూడా ఉచితంగా పేదలకు పంపకం చేయాలనే తీర్మానం చేశాము. అదిచేసి ఇప్పటికి సుమారు ఆరుసంవత్సరాలైనప్పటికి కూడా మనం బంజర్లు పంపకం ఎంతవరకు చేశామని చూచుకొన్నట్లయితే, అది చాలా అన్యాయంగా ఉన్నదని నేను మనవి చేస్తున్నాను ఎందువల్లనంటే, ఈరోజు మనరాష్ట్రంలో సాగుకు లాయకయ్యే టటువంటి భూమి సుమారు 44 లక్షల ఎకరాలకుపైనే ఉన్నదన్నమాట. అంటే ఇది ప్రభుత్వము 1957-58 లో ఇచ్చిన latest లెక్కలప్రకారం చెప్పు తున్నాను ఇవిగాక, పడావులు కొన్ని ఉన్నాయని అనుకొన్నప్పటికి కూడా, దాంట్లో ఆక్రమణలో ఉన్నది, 25 per cent మాత్రమే. అదికూడా ఇంకా 10, 20 లక్షల ఎకరాలవరకు ఉన్నదన్నమాట ఈ ఆరుసంవత్సరాల కాలములో ఆంధ్ర, తెలంగాణా రెండిటిలో కలిసి సుమారు 7 లక్షల ఎకరాలవరకు మాత్రమే పంపకం చేయబడింది అంటే సంవత్సరం ఒకటింటికి సరాసరి లక్ష ఎకరాల వరకు పంపకం జరిగిందన్నమాట. ఈవిధంగా సుమారు, 60, 70 లక్షల ఎకరాలు, సాగుకు లాయకయ్యేటటువంటి బంజరుభూమి పంచాలంటే, 60, 70 సంవత్సరాలు పడుతుందేమో అనే సందేహంకూడా వస్తుంది ఈ బంజరు భూముల విషయంలో చాలా జాగ్రత్త తీసుకొంటామని, ఇటీవల ముఖ్య మంత్రిగారు ఒక సందర్భంలో చెప్పారు. అదేరకంగా ఆంధ్రప్రాంతంలో కూడా చెప్పారు కాని ఆచరణలోకి వచ్చేటప్పటికిమాత్రం అది జరగడంలేదు ఇప్పుడు ఈ విషయంలో అనుసరిస్తున్న విధానం ఏమాత్రం సమంజసంగా లేదని మనవిచేస్తున్నాను ఇది ప్రభుత్వంవారు జారీచేసిన latest circular చూచి నట్లయితే, అర్థమవుతుంది. పూర్వము కళా వెంకటరావుగారు ఉన్నప్పుడు, 1406-7, G.O. లు వచ్చాయి. దానిని మార్చి మళ్ళీ 1404 G.O. వచ్చింది. ప్రతి సారి summary evictions జరుగుతూవచ్చాయి. అసలు technical గా ఎవరిని అడగకుండా సాగుచేయడం, ఆక్రమించడం తప్పుకదా, తప్పుకాబట్టి తొలగిస్తా మనే పద్ధతిలో మనం ఆలోచించడం, అసలు ప్రజానీకం స్థితిగతులకు సంబంధించి ఈ సమస్యలను కేవలం యాంత్రికంగా ఆలోచించడం పొరబాటని నేను మనవి చేస్తున్నాను. ఈరోజు బంజరుభూముల సమస్య గురించి, prohibitory list

తయారు చేస్తామంటె ప్రతిపక్షంవారికి ఏమాత్రం ఆక్షేపణలేదు. కాని prohibitary list తయారుచేసేటప్పుడు. మొత్తం రాష్ట్రములో ఎవ రెవరిక్రింద ఎంతెంతభూమి ఉన్నదో తెలుసుకోవలసి యుంటుంది. పూర్వం బ్రిటిష్‌వాళ్ళ హయాములో "grow more food campaign" క్రింద, అనేక భూములను ఆక్రమించి ఉన్నారు. ఇవన్నికూడా మనం సక్రమంగా review చేసి, ప్రభుత్వ పరిశీలనకు తప్పనిసరిగా అవసరమని అనుకొన్నటువంటివాటిని prohibitory list లో చేర్చి వాటిని ఆక్రమించుకొనిన వారిని తీసివేసి, తక్కువవారందరికి పట్టాలు ఇచ్చేవిధంగా ఒక శాస్త్రీయమైన పద్ధతిని అవలంబించకుండా ఈ రోజు ఎంతో కాలంనుంచి సాగుచేసుకుంటున్న వారిని evict చేసి, తరువాత అర్జీపెట్టుకుంటే ఆలోచిస్తామని చెప్పడం, దానికొక procedure ఏర్పాటు చేయడం ఏమాత్రం సమంజసమైంది కాదని నేను మనవిచేస్తున్నాను అదేకాకుండా తెలంగాణాలో గైరాన్ భూములుఉన్నాయి. వీటిలో 10 per cent cultivation కు ఉండాలని చెప్పుతున్నారు. అటువంటిది ఇటు ఆంధ్రప్రాంతములో గాని, అటు జాగీర్ ప్రాంతములో గాని, ఇతర ప్రాంతాలలోగాని చాలా తక్కువగా ఉన్న విషయం మనకందరికి తెలిసినదే. ఈ విషయంలో, కళా వెంకటరావుగారు review చేసి, ఒకరకంగా చేస్తామని చెప్పారు. 1954 కు ముందు గనుక రశీదులు ఉన్నట్లయితే, వాటి విషయమై మేము తప్పకుండా ఆలోచిస్తామని అన్నారు. అసలు రశీదులు అడంగల్లులో వ్రాయడం చాలా కష్టము. కరణాలు గాని, Village Munsifs గాని వారికి అనుకూలమైనవారికి తప్ప సాధారణంగా వ్రాయరు. అందువల్ల ఆరకంగా చేయకుండా, మొత్తంగా మన land సమస్యను review చేసి, ఏది ఏవిధంగా చేయాలో ఆవిధంగా చేసి, ఈ సమస్యను పరిష్కారము చేయవలసిందని నేను మనవి చేస్తున్నాను.

అదేరకంగా లంకభూములు విషయం వచ్చేటప్పటికి దాంట్లో మూడవ వంతు grazing lands కు భూస్వాములకు అప్పజెప్పాలని ప్రభుత్వము G. O లు pass చేస్తున్నది. తరువాత రాజకీయ బాధితుల విషయంలో ఎన్నో రోజుల నుంచి పేదలు సాగుచేస్తున్న భూములనుంచి ఆ పేదవాళ్లను వెళ్లగొట్టడం జరుగకుండా చూడవలసిన అవసరం ఉన్నది. ఇటీవల ఏలూరులో ముఖ్యమంత్రి గారు ఒక ఉపన్యాసంచేస్తూ, మహారాజులైనటువంటి రాజకీయ బాధితులకు భూములుఇవ్వడం మంచిదికాదని చెప్పారు. అది సంతోషించవలసిన విషయము. అదే ఆచరణలోకి వచ్చినట్లయితే చాలా బాగుంటుంది. ఆవిధంగా వెనుక రాజగోపాలచారి గారు చేశారు. అదేరకంగా మన ప్రభుత్వం కూడా చేసినట్లయితే చాలా సంతోషించవచ్చు. కనుక ముఖ్యంగా రాజకీయ బాధితుల విషయము, లంక భూములలో కి grazing కు పెట్టడము,- పోరంబోకుల

ఆక్రమణ, ఈ విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి, సరియైన నిర్ణయం చేయవలసి యున్నది.

ఈనాడు రాష్ట్రంలో సాగుకు లాయకైనటువంటి భూములు సుమారు 60 లక్షల ఎకరాల భూమిని ఏదోఒక రకంగా సాగుకు రాకుండా G O ల ద్వారా అట్టిపెట్టే పద్ధతి కాకుండా ఈనాడు దేశంలో ఉన్నటువంటి అత్యవసర పరిస్థితుల దృష్ట్యా మనము ఆ భూములను సాగుబడిచేయించినట్లయితే, కొన్ని వేల టన్నుల ఆహారాన్ని అధికంగా ఉత్పత్తిచేయగలుగుతాము దీనిని ఒక శాస్త్రీయమైన దృక్పథం ద్వారా ఆచరణలో పెట్టితే తప్ప ఈ బంజరుభూముల సమస్యను మనం పరిష్కారం చేయలేము. కాని ఇప్పుడు అనుసరిస్తున్న పద్ధతి ప్రకారం, గత 6 సంవత్సరాలలో 6 లక్షల ఎకరాలు పంపకం చేయగలిగినా రంటే సంవత్సరానికి సరాసరి ఒక లక్ష ఎకరాలు పంపకంచేసినారన్నమాట... ఇంకా వెనుకబడిన ప్రాంతాలలో, మెట్ట ప్రాంతాలలో, ప్రత్యేకంగా అనంతపురం జిల్లాలో అటువంటి భూమి జాస్తీగా ఉన్నది.

అందువల్ల ప్రభుత్వం ఒక సంవత్సరం లోపల మన రాష్ట్రములో ఉండే బంజరుభూములు అన్నీ సక్రమంగా పంపిణీచేసి పట్టాలు యిచ్చేందుకు అన్ని పార్టీలతో, ప్రతిపక్ష సభ్యులతోకూడ కలిపి కమిటీలు వేసి ఒక విధానం ఆలోచించి ఆ ప్రకారం చేయవలెనని కోరుతున్నాను.

మన ప్రభుత్వంవారు భూమికి సంబంధించి కొన్ని చట్టాలు తెచ్చారు. మంత్రిగారుకూడ వారు యిచ్చిన note లో చెప్పారు. ఈనాం ఆక్టుకు సంబంధించి ఖండ్రికల విషయములో చాలసార్లు అసెంబ్లీలో చర్చ జరిగింది. వారినికూడ protected tenants క్రింద తెస్తామని మంత్రిగారు అంటున్నారు. ఖండ్రికలను కూడ 3 (2) (d) క్రింద నిర్వచనంలోకి తెచ్చి రైతాంగానికి హక్కులు కలుగ చేయాలి. దీని విషయం అనేకసార్లు శాసనసభలో మనవిచేస్తూ వచ్చాము. ఈ టెనెన్సీ ఆక్టు సందర్భములో దేవస్థానం భూములకు సంబంధించి ఒక సమస్య ఉన్నది. దేవస్థానం భూములు సొసైటీకి యిచ్చారు కాబట్టి టెనెన్సీ ఆక్టు క్రిందకు రావని కేసు హైకోర్టులో ఉన్నది. మొత్తము కూలీలు అందరూ కలిసి సొసైటీగా ఏర్పడి దేవస్థానం భూములు తీసుకొని చేస్తుంటే, అది సొసైటీ కాబట్టి కౌలుదార్ల క్రిందకు రావు అనే పద్ధతిలో ఇబ్బందులు కలుగుతున్నవి. ఈ విషయం ప్రభుత్వం వారు ఆలోచించాలి.

హైదరాబాదు టెనెన్సీ ఆక్టులో 38 (c) ప్రకారము ఖమ్మంజిల్లా, వరంగల్ జిల్లా ములుగ్ తాలూకాలోను అమలు జరిగి, అందులో లోపాలు ఉన్నా, కొంతమంది protected tenants కు హక్కులు ఏర్పడినవి. ఆచట్టము మొత్తము తెలంగాణా ప్రాంతం అంతటికీ అనువర్తింప చేయవలసిన అవసరం ఉన్నది. అయితే

ప్రభుత్వం సమగ్రంగా ఒక సీలింగ్ బిల్లు తెస్తున్నామని చెప్పవచ్చును. కాని అది ప్యాస్ అయి అమలులోకి వచ్చేటప్పటికి ఏ రెండుమూడు సంవత్సరములో పట్టవచ్చును. కాబట్టి ఇప్పుడు తెలంగాణాకు సంబంధించి ఉన్నచట్టము తెలంగాణా ప్రాంతం అన్నిజిల్లాలకు వర్తింపచేయాలని కోరుతున్నాను. ఇది వచ్చే సీలింగ్ బిల్లుకు సహాయపడుతుందిగాని, పోటీగా ఉండదు. 37 (ఎ) ప్రకారం క్రొత్తగా వచ్చిన protected tenants కు ఈ notification apply అయ్యేట్లు ఈ చట్టం సవరించాలి. దీనికి ప్రభుత్వం జాగుచేస్తున్నది. ఇంతవరకు తీసుకురాలేదు. వెంటనే తీసుకురావాలని మనవిచేస్తున్నాను..

తెలంగాణా ప్రాంతంలో సీలింగ్ బిల్లు వస్తుందని భూస్వాములు తమ భూములను చాలవరకు అమ్ముకొన్నారు. కాని అటువంటి అమ్మకాలకు కలెక్టరు పర్మిషన్ లేనిదే చెల్లే పరిస్థితి లేదు. ఇదివరకు రెవిన్యూశాఖామాత్యులు చెబుతూ వీటిని రెగ్యులరైజ్ చేసి లీగల్ ఫారమ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆ భూములు అనేకమంది పేదలు కొనుక్కొన్నారు. వారికి రిజిస్ట్రేషన్ లేదు. ఆ చట్టం (సెక్షన్ 47) అప్లైచేస్తే ఆ భూములు కొన్నవారు evict అయ్యే ప్రమాదం ఉన్నది. ఇది ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచించి వారికి ఆ భూమి నిలిచేట్లు చేయాలి.

Consolidation of holdings Bill మనకు రాబోతున్నది. ఇది సెలెక్టు కమిటీలో ఉన్నది. దీనివిషయమై లోతుకు వెళ్ళకుండా భూసంస్కరణల విధానంలో ఉన్న బేసిక్ లోపాల్ని మనవిచేస్తాను సీలింగ్ బిల్లుద్వారా మిగిలే భూమిని పేదలకు పంపకం చేయాలనే ఉద్దేశంతో బిల్లును పెట్టుటలేదని చెప్పారు అందువల్ల అసలు భూసంస్కరణలు ఎందుకు నిర్దేశించబడినవో అది మొట్ట మొదటనే ఎగరకొట్టారు అయిదుగురు గల కుటుంబానికి రు. 3600 లు నికరాదాయం ఉండాలని ప్లానింగ్ కమిషన్ చెబితే దానికి వ్యతిరేకంగా నికరాదాయం రు. 5400 లు పెట్టి 50% ఖర్చులక్రింద allow చేసి gross income రు. 10,800 వరకు ఉండవచ్చునన్నారు. కుటుంబనిర్వచనంలో కూడ ప్రతివ్యక్తి కుటుంబమే అనే నిర్వచనం తెచ్చే పరిస్థితి ఏర్పడింది. బిల్ ప్యాస్ అయిన తరువాత అధికభూములను భూస్వామి notified date లోపల అమ్ముకొనవచ్చునని బిల్లులో ఉద్దేశించబడినది ముఖ్యంగా ఈమూడు విషయాల ద్వారా ఎవరికీ పంపకం చేయుటకు ఒక్కసెంటు భూమినికూడ ఉంచరనేది స్పష్టము అవుతున్నది. రు. 3,600 లు నికరాదాయం పెట్టి మిగులు భూమి పంపకంచేస్తే దేశంలో ఆహార సమస్య పరిష్కారము చేయుటకు వీలవుతుందని ప్లానింగ్ కమిషన్‌వారు చెప్పారు. అట్లాచేస్తే అక్రమ alienation అరికట్ట వచ్చును. ఆంధ్రదేశంలో సుమారు 20 లక్షల ఎకరాలవరకు మిగులుభూమి లభిస్తుంది. అది అంతా కాకపోయినా కొంతవరకైనా యివ్వడానికి తయారుగా

ఉన్నారా అంటే, లేరు అనే పద్ధతిలో స్పష్టముగా చెబుతున్నారు. ప్లానింగ్ కమిషన్, మిగతా అన్నిపక్షాలు కోరుతున్నది—సాగుచేసేవానికేభూమి ఇవ్వా లనే సిద్ధాంతము తృణీకరించి, కేవలము కాగితాలమీదనే మార్పు చేయుటకు అనుగుణ్యంగా మన బిల్లు ప్రవేశపెట్టుట శోచనీయము. ఇంతకుముందు, హైదరాబాదులో ఒకసారి నెహ్రూగారు వచ్చినప్పుడు వారు ఇచ్చిన ఉపన్యాసం విన్నాను. హిందీలో ఉంటే తర్జుమా చేయించుకొని తెలుసుకొన్నాను. వారు చెప్పినది ఇది. జపానులో 10, 11 ఎకరాలు ఉన్నవారు రేడియోలు, టెలివిజన్ సెట్సు పెట్టుకుంటున్నారని ఈ విధముగా భూసంస్కరణలను ఎందుకు వ్యతిరే కిస్తున్నారో అని వారు ఆశ్చర్యపడుతున్నారని చెప్పారు. అది విని నాకు సంతోషం కలిగింది. ఆ విధంగా జనానికి చెప్పుటకంటె cabinet వారిని పిలిచి ఆ బిల్లును త్వరగా ప్యాస్‌చేసి ఏ పదిహేను ఎకరాలో, ఇరవై ఎకరాలో, పేద ప్రజలకు భూమి లభించేట్లు చేయాలని చెప్పి అది త్వరగా వచ్చేట్లు చేస్తే ఎంతో బాగుంటుందని అనిపించింది. ఆహారోత్పత్తి సరిగా జరుగుట లేదని, అధికాహా రోత్పత్తికి మంచి విత్తనములు, బుల్‌డోజర్సు, ట్రాక్టర్సు, ఎరువులు మొదలై నవి యిస్తామని ఎన్నోసార్లు ఉపన్యాసములు చెప్పినా దేశంలో యీ భూసమస్య విషయాన్ని పరిష్కరించనిదే భూమిమీద కష్టపడి పనిచేసి జీవించేవారికి భూమి యిచ్చి ఉత్సాహపరచి ముందుకు తీసుకువెళ్ళకపోతే దేశంలో సృజనాత్మకంగా ఆహారోత్పత్తి జరగదు. కేవలం 50, 100 ఎకరాలు ఉన్నవారికి సీడ్సు ఇచ్చి, ఎరువులు ఇచ్చి ఆహారసమస్య పరిష్కారం కావాలంటే కాదు. ఆవిధంగా పది సంవత్సరాలనుంచి చూస్తున్నాము. ఇంకా ధరలు పెరుగుతున్నవిగాని ఆహార సమస్య పరిష్కారం కావడంలేదు. మనదేశంలో బంజరుభూములు ఏ నలభై, ఏభై లక్షలలో ఉన్న భూమిని సక్రమంగా పేదప్రజలకు, సాగుచేసి కష్టపడి పండించుకొనేవారికి పంచి, సీలింగ్ పెట్టి ఆరకంగా మిగిలినభూమిని కూడ పేద ప్రజలకు పంచియిస్తే, ఎంతో ఉత్పత్తిని సాధించగలము. కాంగ్రెసు అధ్యక్షుడుగా ఉండిన ఢేబర్‌గారు చెప్పారు. పేదప్రజానీకానికి భూమిని యివ్వకపోతే ఏమీ సాధించలేమని, వారికి భూమియిస్తే ఎంతో కష్టపడి సాగుచేసి పండించగలరని, వారికి కొండలు పిండిచేసేశక్తి కలిగి ఉత్సాహవంతంగా భూమిని బాగుచేసి అధికాహారోత్పత్తి చేయగలరని, లక్షల టన్నులకొలది ఉత్పత్తి పెరుగుతుందని వారు చెప్పారు. అదే మేముకూడ చెబుతున్నాము. కాని ఈ ప్రభుత్వము ఆ సిద్ధాంతానికి పూర్తిగా తిలోదకాలు యిచ్చారు. కాగితాలలో భూస్వాముల పేర వందల ఎకరాలున్నవి గనుక అది మార్చి ఒక్కొక్కరిపేర 20, 30 ఎకరాలు ఉండేలా చట్టము పెట్టబోతున్నామనేవిధంగా చేస్తే, ఇంతడబ్బు దీనికి వృథాచేయడం సమంజసంకాదు అని. ఈ భూసమస్యకు సంబంధించినంతవరకు ప్రభుత్వం బాగా ఆలోచించి పేదలకు భూమిని పంచేవిధంగా బిల్లును రూపొం

దించి చట్టంచేసి దేశంలో ఆహారసమస్యను పరిష్కరించుటకు ముందుకు రావాలని మనవిచేస్తున్నాను.

జిల్లా అడ్మినిస్ట్రేషను గురించి కొన్ని విషయాలు మనవిచేస్తాను జిల్లా అడ్మినిస్ట్రేషనులో ప్రధానమైన జిల్లా కలెక్టరుకు, తాశిల్దారుకు మధ్య డిప్యూటీ కలెక్టర్ల ఆఫీసులు ఉన్నవి. వీరు స్వతంత్ర ప్రతిపత్తిగా కొద్ది విషయాలలోనే ఆర్డర్సు చేస్తారు తక్కిన విషయాలలో కలెక్టరుకు రిపోర్టుసు పంపేవిధంగా ఉన్నవి. కాని కొన్ని జిల్లాలు చాల పెద్దవిగా ఉన్నందువల్ల మొత్తము ఈ విషయాన్ని పరిశీలన చేయవలసిన అవసరం ఏర్పడుతోంది. అందువల్ల ఈ డిప్యూటీ కలెక్టర్సు ఆఫీసులు రద్దుచేసి పెద్దజిల్లా అయితే ఇద్దరు కలెక్టర్సును వేయడం అవుసరమవుతుందేమో ఆలోచించవలసి యుంటుందని మనవి చేస్తున్నాను, ఇప్పుడు బ్లాక్సు రావడంమూలంగా తాలూకా లెవెల్‌లో B D O. తాశిల్దారు ఉండి duplicity of work జరుగుతోంది. ఈ reorganisation విషయం నిదానంగా ఆలోచించాలి. రెవిన్యూ ఇన్స్‌పెక్టర్సు, గ్రామాధికారులు మన land revenue administration కు పునాదివంటివారు గ్రామరికార్డ్సు సక్రమంగా ఉంచకపోతే మనకు చాల నష్టములు కలుగుతున్నవి. Village Officer కు సంబంధించి Enquiry Committee Report లో కూడ దీనిని simplify చేసి రైతులకు అనుకూలమైన విధంగా Village Administration ను తయారు చేయాలని సెలవిచ్చారు ఆ విధానము ఎప్పుడు వస్తుందో తెలియదు. Land Revenue Recovery Act (section 57) ప్రకారం, రైతులకు రసీదులు పరకంగా యివ్వవలెననే విషయంలో ఇదివరకే రెవిన్యూ శాఖామాత్యులు అధికారం తీసుకొన్నారు ఎలాంటి రసీదు ఉండాలి అనేది శ్రద్ధగా ఆలోచించి, ఆ 16 కాలముల రసీదు రైతులకు చిక్కులు కలిగించ కుండా వివరాలన్నీ తెలిసేట్లు తయారుచేసి యివ్వాలని కోరుతున్నాను. ఇప్పుడు 20 రకాల పన్నులు ఉన్నవి. నీటి తీరువ, పెనాల్టీస్ అనేక రకాలు ఉండి రైతులకు అర్థముకావడంలేదు. Consolidated గా రైతు ఎంత శిస్తు చెల్లించాలో, దానికి వివరాలు జాగ్రత్తగా ఆలోచించి ఆ రసీదును తయారుచేసి, రైతుకు అన్ని వివరాలు తెలిసేటట్లు ఇవ్వాలి

తాశిల్దారు ఆఫీసులో పనులు చాల జాప్యంగా జరుగుతున్నవి. స్వయంగా తాశిల్దారు గ్రామాలకు వెళ్లి అక్కడి సమస్యలు పరిశీలించి అక్కడికక్కడే dispose of చేస్తే త్వరలో పరిష్కారము కావడానికి అవకాశం ఉంటుంది. ఆఫీసులో కూర్చొని పరిష్కారముచేయుటలో చాల ఇబ్బందులున్నవి. ఎంతో ఆలస్యమవుతున్నది. మునసబు ఒక కాగితము, రెవిన్యూ ఇన్స్‌పెక్టరు ఇంకొక కాగితము, రెండు పార్టీలు ఒకరి మీద ఒకరు counter petitions ఇవన్నీ వస్తే

వీటన్నింటిని తాశిల్దారుగారు ఆఫీసులో కూర్చొని సమస్యను decide చేయుట కష్టముగాఉన్నది. అందువల్ల ఆ తాశిల్దారే వెళ్లి ఒకటి రెండు గ్రామాలు తీసుకొని అక్కడి సమస్యలు స్వయంగా study చేసి పరిష్కారం చేస్తే ప్రజలకు చాల సౌకర్యంగా ఉంటుంది. అనేకతగాదాలు ఉంటాయి. పోరంబోక్కు విషయంలో రైతుల మధ్య వచ్చే తగాదాలో ఆ రెండు పార్టీలు చెప్పేది స్వయముగా విని dispose of చేస్తే అడ్మినిస్ట్రేషన్‌లో ఉన్న జాప్యం తొలగిపోతుందని మనవి చేస్తున్నాను.

గ్రామస్థాయిలోనే తాసిల్దారుచే చాలవరకు dispose కావడానికి వీలు ఉన్నది. దానివల్ల డిప్యూటీ కలెక్టరు, కలెక్టర్, మంత్రివర్గం ఈ రకంగా పేర పెట్టుకునే పరిస్థితి రాకుండా పోతుంది. ఆ విషయం ప్రభుత్వంవారు ఆలోచించా లని మనవిచేస్తున్నాను. జమాబంది విషయంలోగాని survey settlement విషయంలోగాని quick గా dispose చేయాల్సినటువంటి అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను. జాయింట్ పట్టాలు ఉండడంవల్ల గ్రామాలలో శిస్తుల వ్యవహారం తేలక చాల బాధగా ఉన్నది. ఈ విషయంలో చాలకాలంనుంచి గందరగోళం జరుగుతున్నది. అనంతరామన్ కమిటీవారు కూడ single పట్టాలు యిచ్చి, రైతాంగానికి pass book లు యిస్తే తప్ప రైతులదగ్గరనుంచి జాస్తిగా శిస్తులు వసూలు చేయడానికి అవకాశం ఉండదని చెప్పారు. అన్నీ అనుకోవడంతో లాభంలేదు. మన state కు village unit కాబట్టి Village Administration సక్రమంగా ఉండడంకోసం తక్షణ చర్యలు తీసుకోవలసిన అవసరం ఉన్నది. Report యిచ్చినంత మాత్రంచేత ఊరుకుంటే లాభంలేదు. దానికి కావలసిన పర్పాట్లు కూడ చెయాలని మనవిచేస్తున్నాను.

గ్రామ మునసబు, వెట్టి, తలారి—వీరియొక్క పరిస్థితులుకూడ కొంతవరకు ఈ demands లో యిచ్చారు. గతసంవత్సరం వీరికి జాస్తిమొత్తం కేటాయించి ఈ సంవత్సరం demand లో అసలే చూపించలేదు. ఎందువల్లనో నాకు అర్థం కావడంలేదు. దీని విషయం కూడ మంత్రిగారు చూడాలని మనవిచేస్తున్నాను. Land Revenue Administration లో ఉన్నటువంటి గజిబిజిని, గందర గోళాన్ని clear చేసి simplify చేయడం ప్రథమకర్తవ్యమని మనవిచేస్తూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ పి. బాపయ్య (తిరువూరు) : అధ్యక్షా, మన Deputy Chief Minister గారు ప్రవేశపెట్టిన demand ను బలపరుస్తూ ఒకటి, రెండు విషయాలు మీ ద్వారా వారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఎప్పుడు బంజరుభూములు పంపకం మాట వచ్చినా, రాజకీయ బాధితుల పేరు రాకుండాఉండడంలేదు. అది చాల దురదృష్టం. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో కీర్తిశేషులు కళా వెంకటరావుగారు

రాజకీయ బాధితులకు భూములు యివ్వడం అనే విషయం ప్రవేశ పెట్టినప్పుడు "భూములు యిచ్చి వారికి క్రొత్త బాధలు తెచ్చిపెట్టదలచుకున్నారా ?" అని చాలమంది విమర్శించారు. ఆవిధంగానే జరిగినది రాజకీయబాధితుల పరిస్థితి. ఇప్పటికి 4,476 మంది రాజకీయ బాధితులకు 25,230 ఎకరాల భూమి యిచ్చామని మంత్రిగారు అన్నారు. అది సంతోషమే. సామాన్యంగా రాజకీయ బాధితులు ఎక్కువమంది బీదవాళ్ళుగా ఉన్నారనే విషయం నేను ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు ధనవంతులలో కూడ రాజకీయ బాధితులు లేకపోలేదు ఉన్నప్పటికీ చాలమంది ధనవంతులు భూములు తీసుకోలేదు మొన్న ముఖ్య మంత్రిగారు ఏలూరులో మాట్లాడుతూ "50 ఎకరాలు, 60 ఎకరాలు ఉన్న వారంతా రాజకీయ బాధితులు అయినప్పటికీ వారు భూములను అపేక్షించక పోవడం మంచిది" అని చెప్పారు. ఎవరైన కొద్దిమంది అటువంటివారు తీసుకుంటే తీసుకున్నారేమో కాని చాలమంది తీసికొనలేదు. రాజకీయ బాధితులకు భూములు అయితే యిచ్చారు గాని, బీదవారయినవారు యిచ్చిన భూములను వారు ఏవిధంగా సాగుబడిచేసుకుంటారనే విషయం ప్రభుత్వం ఆలోచించలేదు.

బంజరు భూములను రాజకీయ బాధితులకు యిచ్చి, హరిజనులకు, బీద వారికి లేకుండాచేశారనే విమర్శ చాల అన్యాయం. ఏ గ్రామంలో చూసినా రాజకీయ బాధితులకు యిచ్చిన భూములనే హరిజనులు మొదలైనవారు ఆక్రమించుకుని రాజకీయ బాధితులు అనుభవించడానికి అవకాశంలేకుండా పార్టీల మద్దతుతో చేశారనే విషయం విచారిస్తే తప్పక బోధపడుతుంది రాజకీయ బాధితులకు భూములు యివ్వడంతో పాటు, వ్యవసాయంచేసుకోడానికి అప్పులు కూడ యివ్వాలని మనవిచేస్తున్నాను. స్వంత ఆస్తి ఏదైనఉండి దాని మీద surety యిస్తే అప్పులు యిస్తామంటున్నారు. స్వంతభూమే ఉంటే రాజకీయ బాధితులు చాలామంది అయినప్పటికీ ఈ భూమి తీసుకొనేవారే కారు. లేనటువంటివారే ఎక్కువ మంది తీసుకున్నారు. భూములు తీసుకుని ఆ భూములను సాగుచేసుకోడానికి ప్రయత్నంచేసి యింతకుముందు కొన్తోకూస్తో ఉన్నదానిని కూడ నష్టపెట్టుకొని కష్టాలపాలైన రాజకీయ బాధితులు చాలమంది ఉన్నారు. ప్రశ్నోత్తర సమయంలో భుజబల పట్టణ సహకార సంఘము విషయం వచ్చినప్పుడు ఒక ఉపప్రశ్న మంత్రిగారిని అడుగుదామనుకున్నాను. భుజబల పట్టణ సహకార సంఘం యొక్క area ప్రక్కనే రాజకీయ బాధితులకు కూడ భూములు యిచ్చారు. కాని వారు వ్యవసాయం చేసుకోలేకుండాఉన్నారు. అందువల్ల వీరినికూడ ఆ సహకారసంఘంలో చేర్చుకొని ఆ సహకారసంఘంలో వచ్చిన లాభాన్ని వీరికి కూడ యిచ్చినట్లయితే చేరడానికి చాలమంది ఆసక్తులై

ఉన్నారు. కాబట్టి ఆ విధంగా చేస్తారా అని అడగాలనుకున్నాను. కాని అధ్యక్షులవారు అప్పుడు నాకు అవకాశం యివ్వలేదు గనుక ఈ విషయం ఆలోచించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

Hyderabad కృష్ణాజిల్లా border లో ఉన్నది. 1947 వ సంవత్సరంలో Hyderabad Police action సమయంలో border areas లో కొన్ని emergency రోడ్లు వేశారు కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా, నానియోజక వర్గంలో పెంగోల్లునుంచి తునికిపాడువరకు ఒక రోడ్డువేశారు. అది సరిగా old Hyderabad State border లో ఉన్నది. Emergency పనులలో అక్కడ వెంటనే రోడ్డు వేయాలన్నారు, వేశారు. Police action కాబట్టి యిటువంటి అవసరమైన రోడ్డు వేయబడిందని ప్రజలంతా సంతోషించారు. కాని ఆ రోడ్డు వేసినటువంటి భూములన్నీ కూడ చాల ఖరీదైన భూములు. ఎకరం 1 కి రు 1500, రు 2000 లు ఖరీదుచేసే నల్లరేగడి భూములు. Emergency measures క్రింద వేస్తున్నారు కాబట్టి రైతులు ఎవరూ అభ్యంతరపెట్టలేదు. రోడ్డువేశారు metal వేశారు అంతా జరిగిపోయింది అప్పటినుంచి యిప్పటి వరకు ఆ భూమికి compensation యివ్వలేదు. ఎంత యిస్తారో కూడ చెప్పలేదు. ఎప్పుడో ఒకప్పుడు compensation యిస్తారని అనుకున్నాము. 1947 వ సంవత్సరమునుంచి యిప్పటివరకు రోడ్డు క్రిందబడిన భూము లకు శిస్తు వసూలు చేస్తున్నారు ఇదేమి న్యాయమో మంత్రిగారిని ఆలో చించమని కోరుతున్నాను. ప్రభుత్వం స్వాధీనపరచుకున్నదానివల్ల వారికి ఆ భూములు వినియోగపడకుండా పోయినవి గనుక compensation యిచ్చే టప్పుడు ఈ 13 సంవత్సరాలనుంచి తీసుకున్న శిస్తునుకూడ ముదరా యివ్వ వలసిన అవసరం ఉన్నదని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఇప్పుడు నేను ఒక రోడ్డుపేరు చెప్పాను ఇటువంటిరోడ్లు మూడురోడ్లు నా నియోజకవర్గంలో వేశారు. పెంగోల్లు-తునికిపాడు; పెంగోల్లు-ఊటుకూరు, నర్సాపురం-కృష్ణారావు పాలెం రోడ్లు ఇవన్నీ Police action సమయంలో emergency works క్రింద వేశారు వీటన్నింటివిషయం మంత్రిగారిని పరిశీలించవలసిందని కోరు తున్నాను.

నా నియోజకవర్గంలో కలగర అనే గ్రామం ఉన్నది. అది జమీందారీ గ్రామం. ఈ కలగర గ్రామంలో మొట్టమొదట 1000 ఎకరాల అడవి ఉన్నది. ప్రకాశంగారి జమిందారీరద్దు చిత్తుబిల్లు రావడంతో జమిందారులంతా "జమిందారీ రద్దుబిల్లు వస్తున్నది. అడవులు యిక మనకేమి ఉండవు" అనే ఉద్దేశ్యంతో అడవులు లేకుండా చేయాలని అడవిభూమినంతా బినామి పట్టాలు క్రింద పెట్టారు. తిరువూరు తాలూకాలో ఈ గ్రామం ఉంటే—East Godavari

District లో చిత్రాడ మొదలైన గ్రామాలలో, గుంటూరుజిల్లాలో నర్సారావు పేట మొదలైన గ్రామాలలో బంధువుల పేర యీ అడవిభూమి భూభాగం బినామి పట్టాలు యిచ్చినారు. Estate రద్దుచట్టం pass అయ్యేటప్పటికి ఆ గ్రామంలో అంతాపోగా సుమారు 650 ఎకరాల అడవి నిలిచి ఉన్నది. ఈ 650 ఎకరాలు అడవి కూడా బినామీపట్టాలక్రింద ఉన్నదే. ఆ తరువాత ప్రభుత్వం ఎస్టేట్సు స్వాధీనపర్చుకున్నారు. ఈ అడవిలో బినామీపట్టాల క్రింద లేని దాదాపు 187 ఎకరాలకు స్వంతపట్టాలు యివ్వవలసిందిగా జమీందారులు సెటిల్మెంటు ఆఫీసరుదగ్గర కోరారు. సెటిల్మెంటు ఆఫీసరు పట్టాయివ్వడానికి నిరాకరించారు. తరువాత ట్రిబ్యునల్ దగ్గరకు వెళ్ళారు ట్రిబ్యునల్ కూడా దానిని త్రోసివేసినది. ఇప్పుడు అది హైకోర్టు రిట్ లో ఉన్నది. అది అట్లా ఉండగా—యిప్పుడు ట్రిబ్యునల్స్ రద్దయినవి. అధికారమంతా సెటిల్ మెంటు ఆఫీసరుకే యిచ్చారు. ఇప్పుడు మా ప్రాంతానికి వచ్చిన సెటిల్మెంటు ఆఫీసరు గారు యిటువంటి భూములన్నింటికి పట్టాలు యిచ్చివేస్తున్నారు. 1947 వ సంవత్సరానికి పూర్వం పట్టాలు యివ్వబడి ఉన్నవని చెప్పుతూ ఆ బినామి పట్టా దారులకు పట్టాలు యిస్తున్నారు. హైకోర్టు రిట్ లో యున్న భూముల స్వభావం కలిగిన భూములకు సెటిల్మెంటు ఆఫీసరుగారు పట్టాలు యిచ్చివేశారు. దీనివలన ప్రభుత్వానికి ఎంత నష్టం వస్తుందో ఆలోచించండి.

ఆ భూమికి చుట్టుపట్ల నాలుగు గ్రామాలున్నాయి ఆ నాలుగు గ్రామాల రైతులకు సంబంధించినది ఆ అడవి. వారు ఆ అడవిలోనుండి కట్టె, కంప, యితర వ్యవసాయయోగ్యమైన పరికరములు తెచ్చుకొని వినియోగించుకుంటూ ఉండే వారు. ఇప్పుడు వారికా సౌకర్యం పోయింది. ఇప్పుడు ఆ జమీందారు ఆ భూమిని వ్యవసాయమునకు అమ్ముకుంటే ఎంతో డబ్బు వస్తుంది. అంతేగాక, ప్రభుత్వం ఆ భూమిపై శిస్తుకు compensation రూపకంగా ఎంతో యివ్వవలసివస్తుంది. నేను మరొక విచిత్రమైన విషయముకూడా యీ సమయములో చెప్పదలచు కున్నాను. నా నియోజకవర్గములోనున్న కొండలు, గుట్టలు ఉన్న ప్రాంత మంతా సెటిల్మెంటు ఆఫీసరుగారు అక్కడి జమీందారులకు, మొఖాసాదార్లకు పట్టాలు యిచ్చివేశారు. ఎక్కడయినా కొండలు, గుట్టలకుకూడా స్వంతపట్టాలు యిస్తారా ? 'ఇదేమిటి ?' అని అడిగేవారు లేరు. ఈ విధంగా సెటిల్మెంటు ఆఫీసరుగారు చేస్తున్నారు. దీనిపై ఎవరు ప్రభుత్వానికి అప్పీలుచేయాలి ? ఏవిధంగా చేయాలి ? ప్రభుత్వం యీ విషయాలన్నీ గమనించవలసి ఉంది. Compensation యివ్వవలసి రావడంద్వారా ప్రభుత్వం దీనివలన ఎంతో నష్టమును పొందే స్థితిలో నున్నది గనుక వెంటనే చర్య తీసుకోవలసిందిగా మీ ద్వారా మంత్రి గారికి విన్నవిస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ గుండం వీరయ్య (నర్సాపురం) : అధ్యక్షా! డిప్యూటీ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన యీ రెవిన్యూ డిమాండును నేను బలపరుస్తున్నాను. మన రాష్ట్రములో భూమిలేని పేదవారికి ప్రభుత్వం తరపునుండి పోరంబోకు, ఖారిజ్ ఖాతా భూములు ఉచితంగా యివ్వవలయుననే ఉద్యమం చాలా కాలము నుండి వున్నది. కాని నేటివరకు ఆ ఉద్యమము యొక్క ఆశయం నెరవేరలేదు. తెలంగాణాలో యిదివరకు లావునీ కమిటీలను ఏర్పాటుచేసి, భూమిలేనివారికి భూములు పంచినారు. అయితే ఆవిధంగా పంచిన భూములకు తఖ్తాలు యిచ్చే పని జరుగక పోవుటవలన యిప్పుడు ఆ భూములనుండి వారిని తొలగించుట, వారిపై తాహాన్లు విధించుట జరుగుతున్నది.

తెలంగాణాలో యీనాం రద్దు చట్టమును చాలా కాలమునాడు హైదరాబాదు ప్రభుత్వము చేసినది కాని ఆ చట్టములోని కొన్ని సెక్షన్సు మాత్రమే అమలులోనికి తీసుకువచ్చి యీనాందారులనుంచి శిస్తు వసూలు చేయడం జరుగుతూ వచ్చినది. కాని వారికి ఏవిధంగా కాంపెన్ సేన్ ఇవ్వ వలయుననే విషయముపై యింతవరకు ఒక నిశ్చయమునకు రాలేదు. తరువాత యిదివరకు ఎవరైతే యీనాములపై రక్షిత కౌలుదార్లుగా వున్నారో వారు ఆభూమిని కొనుక్కునే హక్కులేదు ఆవిధంగా గాకుండా రక్షిత కౌలు దార్లుగా వున్నవారికి ఆ భూములపై పట్టాలు యిచ్చినట్లయితేనే వారికి లాభము చేకూర్చినవార మవుతాము. ఈనాందార్లకుకూడా సక్రమముగా కాంపెన్ సేషన్ యిచ్చినట్లయితే వారికికూడా జీవనోపాయం చూపినవార మవుతాము.

తెలంగాణాలో గ్రామోద్యోగులకు వారి వసూళ్ళనుబట్టి భత్యం యివ్వడం జరుగుతూవుంది. ఆంధ్ర ప్రాంతములోని గ్రామోద్యోగులకు వేతనములు నిర్ణ యించారు. ఆ నిర్ణయించిన వేతనములు సరిపోవంటే, ఒక కమిషన్‌ను నియ మించారు. వారి తీర్పు మేరకు వేతనములు యిప్పుడు వారికి లభించుచున్నవి. అవికూడా చాలవని వారు జమాబందీలకు వెళ్ళక హర్తాళ్ చేస్తున్నారు. తెలంగాణా గ్రామోద్యోగులు నెలకు ఒక రూపాయి, రెండు రూపాయలు యిస్కీలపై పనిచేస్తున్నవారికి వేతనములు నిర్ణయించలేదు. శాసనసభలో గత రెండు సంవత్సరములనుండి గ్రామోద్యోగులకు వేతనములు నిర్ణయించి వారి జీవన భృతికి తోడ్పడ వలసిందిగా ఎన్నిసార్లు కోరినప్పటికి, ప్రభుత్వం ఆ విషయ ములో శ్రద్ధ తీసుకొనడంలేదు.

అనంతరామన్ కమిటీ ఏర్పాటుద్వారా తరిభూముల పన్నులను కూడా కమ్మిచేయవలయునని ప్రభుత్వం యొక్క ఆలోచన. అనంతరామన్ కమిటీ రిపోర్టు ప్రభుత్వమునకు అందినది. దానిని అమలు చేయుటకు యింతవరకు

పూనుకొనలేదు. మా నర్సాపూర్ పాయెగాలోను, యితర పాత జాగీరు పాయెగా గ్రామాలలోను తరి ధారా ఎక్కువగా నున్నదని వెల్లోడి ప్రభుత్వ కాలమునుండి రైతులు మొరపెట్టుకుంటుంటే దానిపై ప్రభుత్వమువారు 13 రోజులక్రిందట ఒక తీర్పు చెప్పినారు. ఆ తీర్పుప్రకారం దోఫస్లా భూములలో మాత్రం ఏదో కొద్దిగా కమ్మి అయిందిగాని, ఏక్ ఫస్లా మొదలగు భూములలో మాత్రం జాగీరుకాలమునాడు నిర్ణయింపబడినదానికంటే అధికముగ వసూలు చేయబడుట జరుగుతుంది. అనంతరామన్ కమిటీ భూమిపన్నులు అధికముగా నున్నవి, వాటిని తగ్గించవలయునని సిఫార్సు చేసినారు కాని జాగీరుగ్రామాలపై పన్ను హెచ్చించడం ఏవిధంగా సమంజసమో మీరే ఆలోచించాలి

ఈతచెట్ల హక్కేమాలిఖానా మూడు సంవత్సరములనుండి పట్టేదార్లకు దొరకడంలేదు. రెవిన్యూ మంత్రిగారికి దరఖాస్తు పెట్టుకుని చెప్పుకున్నారు. కాని, తహసీలు ఆఫీసుకుపోతే వారేమంటున్నారంటే—ఒక పట్టేదారుకు ఒక చెట్టు వున్నప్పటికి తహసీల్ ఆఫీసుకు వేరువేరుగా ఒక్కొక్కరినుండి మత్లుబాలు పోతేనే గాని మంజూరు యివ్వరని అంటున్నారు ఒక గ్రామములో 300, 500 మందివరకు పట్టేదార్లు వుండవచ్చు. ఈ 500 మంద మత్లుబాలు వేరు వేరుగా పోవలయునన్న ఎంత కష్టమో తమరే యోచించాలి ఇదివరకు హైదరాబాదు ప్రభుత్వములో ఒకే మత్లుబా తహసీలు ఆఫీసుకు పోవడం వారు తఖ్తాలు ఏర్పాటుచేసి మంజూరిని యివ్వడం, రైతులు హక్కేమాలిఖానాను పొందడం జరుగుతుండేది. అదేపద్ధతిని యిప్పుడుకూడా కొనసాగించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

తహసీలు ఆఫీసులో గాని యితర జిల్లా ఆఫీసులలో గాని పనులు చాలా జాప్యముగా జరుగుతున్నవి. రైతులు గ్రామములనుండి వచ్చే వచ్చే పోయి, పైరవీ చేస్తున్నప్పటికి పనులు సకాలములో పూర్తికావడములేదు. ఈవిధమైన 'జాప్యం' పోవాలి. అందుకు మంత్రిగారు స్వయంగా శ్రద్ధతీసుకుని, పనులు వేగంగా జరుగునట్లు ఉత్తర్వులు యివ్వాలి. లంచగొండితనం అధికముగా నున్నది. ముఖ్యమంత్రిగారు దీనిని అరికట్టుటకు ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమం జరుగుతూ వుండవచ్చును.

తెలంగాణాలో భూసంస్కరణలు చేసేటప్పుడు 3,600 రూపాయల దగ్గర ceilings నిర్ణయించడం జరిగింది. కాని యీనాటికీకూడ అటువంటి భూములను సాగుచేసుకోనేవారు వాటిని కొనుక్కోడానికి అవకాశం లేకుండా ఉన్నది. అందువల్ల, ఈ భూసంస్కరణల బిల్లును త్వరగా ప్రవేశపెట్టి రైతులకు లాభం కలుగచేయాలని కోరుతున్నాను. తెలంగాణాలో ప్రతి సంవత్సరం కూడా తైబందీ చేసేపద్ధతి ఉన్నది. తైబందీ చేసేటప్పుడు గిర్దావారు, పటేల్,

పట్వారీలు రైతులనుంచి ఎకరం ఒక్కంటికి 5, 10 రూపాయల చొప్పున తీసుకుంటూ ఉంటారు. ఎవరు ఎక్కువడబ్బు ఇస్తే వారిభూమిని తైబందీలో చేర్చేపద్ధతిలో జరుగుతున్నది. ఈమధ్య మన ప్రభుత్వంవారు ఒక ఉత్తరువు జారీచేశారు. పంచాయతీకమిటీ సర్పంచ్, గ్రామంలోఉండే ఒక పెద్దరైతు, ఒక చిన్నరైతు, గిర్దావారు—ఈ నలుగురినీ కలిపి ఒక కమిటీగా వేసి ఆ కమిటీ తైబందీ చేయాలన్నారు. ఈ ఉత్తరువును జారీచేయడంలోని ప్రభుత్వఉద్దేశానికి విరుద్ధంగా గ్రామాలలో అనేక జగడాలు బయలుదేరుతున్నాయి. ఇదివరకు ఏదో ఒకవిధంగా తైబందీ అయ్యేది. ఇప్పుడు కమిటీవారు ఇంకొకవిధంగా చేస్తూ ఎక్కువపైసలు కాజేస్తున్నారు. ఈ తైబందీ సిస్టమును మార్చవలసి యున్నది. చెరువులో ఎన్నినీళ్ళుంటే ఎంతభూమి సాగవుతుందో, ఆ భూమిని ఏ సర్వే నంబరులో వేయాలో అనేవిషయాలు తెల్సుకోడానికి ఒక దవామన్ రిజిష్టరు ప్రారంభించాలి. ఆ రిజిష్టరు తహసీల్లలోను, పటేల్ పట్వారీలవద్దవుంటే రైతులకు ఏలాంటిఇబ్బంది లేకుండా ప్రతిసంవత్సరం కూడ తైబందీ జరుగుతుంది.

పశువులను కొనుక్కోడానికి మాల్ తక్కావి ప్రభుత్వంవారు ఇస్తారు. రైతులు భూమి దున్నుకోడానికి పశువులు కావాలని అప్పుకొరకు దరఖాస్తులు పెడితే తాబీతల్పుళ్ళప్పుడు తక్కావీ లభిస్తున్నది. ఇంత ఆలస్యమెందుకో అర్థం కావడంలేదు. ఇంత ఆలస్యంగా సహాయంచేస్తే ఏమి ప్రయోజనముంటుంది? 100 రూపాయలలోపు పన్ను చెల్లించేవారికి తక్కావిరుణాలు మాఫీ చేయబడుతుందని మంత్రిగారు చెప్పారు. నిజమే. కాని తక్కావి మాఫీకాలేదు. జాగీరు గ్రామాలలోని రైతులకు వీటివల్ల ఏమీ లాభం కలుగలేదు. ఇంతకుముందు ఇదే సభలో నేను రెవెన్యూమంత్రిగారికి మనవిచేశాను. 1950-51 లో జాగీరుల abolition జరిగినది జాగీరురైతులు తక్కావీలవల్ల ఏమీ లాభం పొందలేదు, ప్రభుత్వంనుంచి తక్కావీరుణాలు తీసుకొనేహక్కు జాగీరు రైతులకు లేకుండె. కొంతకాలం తరువాత తక్కావీలు తీసుకొంటున్నారు. 100 రూపాయలలోపు పన్నుకట్టే రైతులకు మాఫీ ఎలాన్ చేసిన తేదీవరకు జాగీరుప్రాంత రైతులకుకూడ మాఫీ చేసినట్లయితే వారికి లాభం కలుగుతుంది. ఈ విషయాలను మంత్రిగారు గమనిస్తారని ఆశిస్తూ నేను విరమిస్తున్నాను.

*శ్రీ బి. అప్పారావు (అనకాపల్లి) : అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును చర్చించే యీ సందర్భంలో కొన్ని విషయాలు వారి దృష్టికి తెస్తున్నాను. వారిచ్చిన note లో చాలా విషయాలున్నాయి. కాని, జమీందారీ ప్రాంతాలలోని పరిస్థితులు వేరుగా ఉన్నాయని, వారు వేర్కొన్న విధంగా లేవని వారి దృష్టికి తెస్తున్నాను. నీరు ఇవ్వమంటాచే నీటి తీరువ

జబర్దస్తీగా వసూలు చేస్తున్నారు. నీరిచ్చి, నీటి పన్నులు వసూలు చేయడమనేది న్యాయం. నీరివ్వకుండా నీటి తీరువ వసూలు చేయడం అక్రమం: చాల అన్యాయం. ఈవిషయాన్ని శాసనసభ ద్వారానే ప్రభుత్వానికి అనేక పర్యాయములు తెలియజేశాము. జమీందారీ ప్రాంతాలలో వర్షాధారపు చెరువులున్నాయి. 1 లేక 1½ నెలలకంటె ఎక్కువ కాలం చెరువులలో నీరు నిలవ వుండదు. అట్టి భూములపైన కూడ నీటి తీరువ జబర్దస్తీగా వసూలు చేస్తున్నారు. ఎప్పుడో నీరు ఇవ్వబోతామనే హామీపైన ఇప్పటినుంచీ కూడ నీటి తీరువ వసూలు చేయడం చాల అన్యాయం. ప్రభుత్వానికి అనేక పర్యాయములు విజ్ఞప్తి చేశాము, మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను ఆ ప్రాంతాల పరిస్థితిని పునఃపరిశీలన చేయాలని సర్వేచేశారు. దానిని సవరించవలసిన అవసరం ఉన్నది. పార్టీకి నోటీసు ఇవ్వకుండానే వారిష్టమొచ్చినట్లు సర్వే చేసుకుపోయారు. ఆ గుడ్డిసర్వేనుబట్టి village officers గందరగోళాలు చేశారు పన్నులు వసూలు చేస్తున్నారు భూములు ఒకరివైతే పన్నులు కట్టవలసినవారు మరొకరవుతున్నారు. పట్టా ఒకరిదైతే పన్నులు చెల్లించేవారు మరొకరు అందువల్ల సర్వే పట్టాల్ని సవరించి, పునః సర్వే చేయించవలసిన బాధ్యత ప్రభుత్వానిదై యున్నది అనవసరంగా గందరగోళాలు వస్తున్నాయి. మూకుమ్మడిగా అందరూ కలిసి నోటీసు లిచ్చినాకూడా పునః పరిశీలన జరగలేదు. రైతులలో ఒకరి ఆస్తి ఇంకొకరికి అక్రమంగా transfer అవుతోందనే ఆందోళన ఉన్నది. చాల అల్లకల్లోలంగా ఉన్నది. కాబట్టి ప్రభుత్వం యీ విషయమును తీవ్రంగా ఆలోచించాలి.

అవసరమైతే తిరిగి నిపుణులను appoint చేయవలసియున్నది. అనుభవం లేనివారి చేతిలో యీ కార్యక్రమం పెట్టడంవల్ల అవినీతి నగ్నపాదంతో ఆడింది. కాబట్టి నిపుణులైనవారిని నియమించి పునఃసర్వేచేయించి, చట్టంలోని లోపాలు సవరించాలని విజ్ఞప్తిచేస్తున్నాను. పన్నుల వసూళ్లలో మంత్రిగారు ఇచ్చినటువంటి హామీలకు విరుద్ధంగా చేస్తున్నారు డిపార్టుమెంటువారు. జమీందారుల కాలం నాటి బకాయిలను కూడ నిర్బంధంగా వసూలుచేస్తున్నారు. ఈ విషయం ఇదివరకు తెలియచేయగా సవరిస్తామని చెప్పారు. ఇంతవరకు సవరణ జరగలేదు.

తక్కావి రుణాలు ఇస్తున్నారు, సంతోషమే, కాని అవి చాలడంలేదు రెవిన్యూ డిపార్టుమెంటు, ప్రత్యేకించి మన ఉపముఖ్యమంత్రిగారు, పరిశీలించి నటువంటి బంజరుభూములు భూదానంగా కూడ ఇచ్చారు. వాటికి కూడ తక్కావి రుణాలు, మాత రుణాలు వర్తించేటట్లు చేస్తారని అభిప్రాయపడు

తున్నాను. సర్వేకాని ప్రాంతాలకు రుణాలు ఇవ్వడంలేదు. అచ్చటివారికి కూడ రుణాలు లభ్యమయ్యేటట్లు చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

రెవిన్యూబోర్డును సంస్కరించే ప్రస్తావన లేదు. అనంతరామన్ కమిటీ రిపోర్టులో యీ ప్రస్తావన ఉన్నది. రెవిన్యూబోర్డు కేవలం అత్తగారి పెత్తనం చేస్తోందని అనేక పర్యాయాలు చెప్పాను. ఈ బోర్డు ప్రస్తుతం ఉండవలసిన అవసరం నాకేమీ కనిపించుటలేదు ఈ విషయాన్ని పునః పరిశీలన చేయాలి. ఎంత త్వరగా ఈ రెవిన్యూబోర్డును సంస్కరిస్తే అంత త్వరగా ప్రజలకు మేలు కలుగుతుందని అభిప్రాయపడేవారిలో నేనొకడను Redtapism కు, favouritism కు యీ బోర్డు ఎక్కువగా ఉపయోగపడుతున్నది ఇది నా ఒక్కరి అభిప్రాయం మాత్రమే కాదు. దేశవ్యాప్తంగా ఉండుకున్న అభిప్రాయమే. కాని, ఏ కారణంచేతనో ప్రభుత్వం వెనుకంజవేస్తోంది వాస్తవంగా జరిగిన పరిస్థితులకు విరుద్ధంగా ఆర్డరులు pass చేసే బోర్డు యిది ఇది పాత కాలపు విధానాలలో ఉన్నది. నేటి పరిస్థితుల కనుగుణ్యంగా రెవిన్యూ డిపార్టుమెంటును సంస్కరించాలి.

ఆవిధంగా సంస్కరిస్తే తప్ప ప్రభుత్వం చేసే ప్రతి మంచి ఆర్డరును చెడ్డగా ప్రవర్తింపచేయడానికి అది తోడ్పడుతుంది తప్ప మరొకటి కాదు కొన్ని ఇబ్బంది లుండవచ్చును. Drastic గానే ఉండవచ్చును. Administration విషయాలు మంత్రులకు చాలాబాధ కలిగించవచ్చును. ప్రజాప్రతినిధులుగా వచ్చిన మంత్రులు పూర్వంనుంచి స్వతంత్రపోరాటంలో ఇచ్చిన వాగ్దానాలను పరిశీలించి పరిపాలనలో సౌలభ్యం కలుగజేయాలంటే iron చట్రంలో ఉన్న డిపార్టుమెంటులలో సంస్కరణలను తొందరగా ప్రవేశపెడితే తప్ప ప్రభుత్వానికి కీర్తి రాదని మరొక పర్యాయం మనవిచేస్తున్నాను. మంత్రిగారు సహకార వ్యవసాయం విషయం ప్రస్తావించారు కాని దాని జమాఖర్చులను గురించి చెప్పడంలేదు. ఎంత వ్యయం అవుతుందో, దానివల్ల ఫలితం ఏమిటో మాత్రం చెప్పరు. సిద్ధాంతాలనుగురించి ప్రభుత్వంకూడా చెప్పడం ప్రారంభిస్తోంది పాత కాంగ్రెసులోకూడా మంత్రిగా ఉన్న రంగారెడ్డిగారు ఈ పోర్టుఫోలియోలో ఉన్నారు. ప్రభుత్వ వ్యవహారాలలో ప్రజలు జోక్యం కలిగించుకున్నారంటే వారిని law and order క్రింద శిక్షిస్తారు. అలాగే ప్రజల వృత్తివిషయాలలో చీటికిమాటికి ప్రభుత్వం జోక్యం చేసుకుంటే ప్రభుత్వానికి తగిన గుణపాఠం ప్రజలు చెబుతారని మనవిచేస్తున్నాను.

ఈ నినాదాలు, సిద్ధాంతాలు ఇక్కడ కట్టిపెట్టాలి. ఉత్పత్తిని పెంచాలంటే ఈ సర్బంధ విధానం పనికిరాదని మరొక పర్యాయం మనవిచేస్తున్నాను. దేశవ్యాప్తంగా పార్టీలు పుట్టుకు వస్తున్నాయి. ఈనాడు పేకముక్కలతో కట్టిన కాంగ్రెసు మేడ కూలిపోక తప్పదని కాలిపోక తప్పదని హెచ్చరిక చేస్తున్నాను. ఈ విషయం గుర్తులో ఉంచుకోండి, జమీందారులతో నిండిన

కాంగ్రెసు, భూస్వాములతో నిండిన కాంగ్రెసు ఎప్పుడైతే వీటిని ప్రవేశపెట్ట డానికి పూనుకుంటుందో దానితో ఉత్పత్తి పడిపోతుంది. దానివల్ల వచ్చేనష్టం కాంగ్రెసుపార్టీ కేతప్ప ఇతరులెవరికి కాదని మనవి చేస్తున్నాను. వాస్తవమైన పరిస్థితి తెలియకుండా మభ్య పెడుతున్నారు. అధిక ఫలితాల నిస్తుందనే చెబు తున్నారుకాని అయ్యే ఖర్చును చెప్పడంలేదు. ఆశలేనిదే ఎవరూ కష్టపడరు ఆశలేనిదే ఎవరికి concentation ఉండదు. అందుచేత ఈ విధానానికి స్వస్తి చెప్పండి, ధైర్యంచేసి చెప్పండి, బహిరంగంగా ముందుకురండి అని చెబు తున్నాను. ప్రభుత్వం కమ్యూనిస్టు విధానాలను ఎరువు తీసుకుంటున్నదని మరొక పర్యాయం చెప్పకతప్పదు. గాంధీజీ విధానానికి స్వస్తి చెప్పారు 1962 ఎన్నికలలో ఈసంగతి ఋజువు అవుతోందని మనవిచేస్తున్నాను. విలేజ్ ఆఫీసర్ల వ్యవహారం గురించి మంత్రిగారు సమాధానం చెబుతారని ఆశిస్తున్నాను జమీం దారీ గ్రామాలను regrouping చేస్తున్నారు. దానితో గ్రామోద్యోగులలో అలజడి వస్తోంది. ఎవరికి ఉద్యోగం ఉంటుందో, ఎవరికి ఉద్యోగం పోతుందో అని వారు ఆందోళన చెందుతున్నారు. ఉద్యోగాలలోఉన్న గ్రామోద్యోగులకు ఉద్యోగాలు పోకుండా జమీందారీ గ్రామాలలో regrouping విషయమై శ్రద్ధవహించాలని కోరుతున్నాను. ఆ విషయమై గ్రామోద్యోగుల సంఘం కూడా ఒక తీర్మానం పంపిఉంది. ప్రభుత్వనుండి నేటి వరకు జవాబులేదు. జాయంటు కలెక్టరును వేసే పద్ధతి మా జిల్లాలో ప్రవేశ పెడుతున్నారు ఆ విషయమై ఇంతవరకు వివరణలేదు ఏఏ కలెక్టరు ఏఏ బాధ్యతలను నిర్వ హిస్తాడో, ఎవరికి ఏ బాధ్యతలుంటాయో ఒక ప్రకటననైనా ప్రభుత్వం చేసి ఉండలేదు. ఎప్పటినుంచి అమలు అవుతుందోకూడా తెలియదు. ఈ విషయా లన్నింటిపైన ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించవలసి ఉంది. ప్రభుత్వంవారు కరువు ప్రాంతాలలో remission ఇస్తున్నారు. ఈ remmission ను సెస్సు విషయంలో కూడా వర్తింపజేస్తారని ఆశిస్తున్నాను ఈ విషయమై స్పష్టమైన ప్రకటనను ప్రభుత్వంచేయాలి. ఈ విషయం దిగువఉన్న ఉద్యోగులకు వివరంగా తెలియజేయాలి. లేనిపక్షంలో భూమి శిస్తుకు మాత్రమే రెమిషన్ వర్తిస్తుంది, సెస్సులకు వర్తించదని ఉద్యోగులు చెప్పి సెస్సులను వసూలుచేస్తారు. ఈ విషయం స్పష్టంగా తెలియచేయకపోతే వచ్చే రిమిషన్ నామమాత్రం. మైనర్ ఇరిగేషన్ విషయమై అతి స్వల్పమైన మొత్తాలను రెవిన్యూ డిపార్టు మెంటువారు ఖర్చుచేస్తున్నారు. వారికి ఎక్కువ ఖర్చుచేసే అధికారాన్ని ఇచ్చి కాని, పంచాయితీల ద్వారా ఏ గ్రామానికి ఆ గ్రామం మైనర్ ఇరిగేషన్ పనులను చేసుకునే పద్ధతి ఉన్నట్లయితే పనులు తొందరగా జరుగుతాయని అభిప్రాయపడుతున్నాము. ఈ విషయం పునః పరిశీలించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

*شری بی۔ وی۔ راجیشور راؤ (سدی پیٹھ) ۔ جناب صدر ۔ ہمارے عزت مآب نائب صدر آعظم نے جن مطالبات کو پیش کیا ہے میں اون کی تائید کرتے ہوئے کچھہ باتیں آپ کے توسط سے اون تک پہونچانا چاہتا ہوں

శ్రీమతి వై. సీతాకుమారి : తెలుగులో చెబితే బాగుంటుంది

شری بی۔ وی۔ راجیشور راؤ ۔ میں آردو میں بات کرنا اسلئے چاہتا ہوں کہ مجھے ایسا معلوم ہو رہا ہے کہ گویا میں آردو زبان کو بھولتا جارہا ہوں۔ آندھرا اور تلنگانہ میں مالگزاری وصول کرنے کے جو طریقے تھے اون میں یکسانیت پیدا کرنے کے لئے کچھہ دن پہلے ایک کمیٹی قائم کی گئی تھی جسکے صدر اننت رامن صاحب تھے جنھوں نے اسکے متعلق ایک رپورٹ پیش کی۔ اسکے متعلق حکومت کا کیا رویہ ہے۔ کیا نظریہ ہے اب تک کوئی چیز باہر نہیں آئی۔ مالگزاری میں جو کمی ہونے والی ہے کیا اوسکو فصل تابی سے عمل میں لایا جائیگا اس کے متعلق واضح طور پر اس رپورٹ میں نہیں کہا گیا۔ بہتر یہہ ہے کہ اس تجویز کو تابی فصل سے فوری عمل میں لانا چاہئیے۔

دوسری چیز یہہ ہے کہ آزادی کے بعد ہم نے نظام کو ہٹایا۔ جاگیرداری کو ہٹایا اور کئی چیزوں کو برخاست کردیا۔ مگر افسوس کا مقام ہے کہ اب تک تلنگانہ سے وطنداری سسٹم کو ہٹانے سے ہم قاصر رہے۔ اسکو برخاست کرنے میں کیا مجبوری ہے۔ کیا دقتیں ہیں۔ حکومت کے سامنے کیا مشکلات ہیں۔ سمجھہ میں نہیں آتا کہ اس فرسودہ سسٹم کو ابھی تک کیوں جاری رکھا گیا ہے۔ جیسا کہ دو تین روز سے ظاہر کیا جا رہا ہے یہہ رشوت ستانی۔ کاروائیوں میں طوالت۔ اقربا نوازی وغیرہ یہہ ساری خرابیاں محض وطن داری سسٹم کی وجہہ سے ہیں۔ اس سسٹم کو جس حد تک جلدی برخاست کیا جائے اوس حد تک دیہی نظم و نسق میں کافی تبدیلی ہونے کا امکان ہے۔ دوسری طرف جب میں نے کچھہ وطنداروں سے۔۔۔۔

*Sri Vavilala Gopalakrishnayya :* Sir, there is no quorum.

*(The quorum bell was then rung and the Member resumed his speech after quorum was formed.)*

شری بی۔ وی۔ راجیشور راؤ ۔ میں نے کچھہ وطنداروں سے دریافت کیا اور کہا کہ زمانہ بدل گیا ہے آپ بھی اپنی روایات کو بدل دیجئیے۔ اون کا کہنا یہہ ہے ہم کو جو معاوضہ ملتا ہے اوس میں یہہ کار و بار ہم انجام نہیں دے سکتے۔ واقعہ بھی یہہ ہے کہ انہیں جسقدر معاوضہ دیا جانا چاہئیے نہیں

دیا جاتا۔ پھر ہم اون سے اچھے کیریکٹر کی توقع کیسے کر سکتے ہیں۔ لہذا یہہ مسئلہ بھی اہم بن جاتا ہے۔ میں چاہتا ہوں کہ حکومت اس طرف حالد توجہہ دے۔ نہ صرف اون کے معاوضہ کی طرف توجہہ کیجائے بلکہ اسٹیشنری اور دوسری ضروریات کی تکمیل کی طرف بھی توجہہ کیجائے۔ اون کی انجمن سے مطالبات پیش کئے جانے اور انفرادی طور پر بھی کئی مرتبہ توجہہ دلانے کے باوجود اون کے مطالبات کی تکمیل نہیں ہو رہی ہے۔ افسوس تو اس بات کا ہے کہ عزت مآب نائب صدر اعظم تلنگانہ سے تعلق رکھنے اور وطن‌داری کے معاملات کے متعلق کافی معلومات رکھنے کے باوجود اس سسٹم کو ہٹانے سے قاصر ہیں۔ جو بہت زیادہ افسوس کا باعث ہے۔ مجھے امید ہے کہ عالیجناب فوری طور پر اس طرف توجہہ فرمائینگے اور اس سسٹم کو ہٹائینگے۔

تیسری چیز تقاوی کا مسئلہ ہے۔ محکمہ مال کی جانب سے بھی رعایا کی سہولت کیلئے دو قسم کی تقاوی دیجاتی ہے۔ ایک تو قلیل مدتی ہے جو بیج۔ کھاد اور جانوروں کے لئے دی جاتی ہے۔ دوسرا ہے طویل‌المدتی قرضہ جو کمدیدگی باؤلیات وغیرہ کیلئے دیا جاتا ہے۔ اس کے علاوہ کوئی تیسرا قرضہ محکمہ مال سے نہیں دیا جاتا۔ لیکن میں سمجھتا ہوں کہ لاونی زمینات کو زیر کاشت لانے کے لئے مال سے تقاوی دیجانی چاہئے جو نہیں دیجاتی۔ قلیل‌المدتی قرضہ کے حاصل کرنے کے سلسلہ میں جو پابندیاں جو شرائط ہیں وہ اسقدر الجھے ہوئے اور اسقدر پیچیدہ ہیں کہ ہمارے کاشتکاروں کو اوسکا حاصل کرنا بہت مشکل ہوتا ہے۔ مثلاً اس درمیان میں انکمبرنس سرٹیفیکیٹ پیش کرنے کا جو لزوم عائد کیا گیا وہ باعث تکلیف ہے۔ اس کے تعلق سے کئی مرتبہ منسٹر صاحب کے پاس نمائندگی کیگئی۔ منسٹر صاحب بھی اس طریقہ کو اتنا اچھا نہیں سمجھتے۔ لیکن اسکے باوجود اس میں کیوں اصلاح نہیں کیجاتی معلوم نہیں ہے۔ یہہ جو قلیل‌المدتی قرضہ ہے وہ فصل حاصل ہونے پر واپس لے لیا جاتا ہے۔ اس تعلق سے جو شرائط رکھی گئی ہیں اون کو نکال کر کاشتکاروں کو سہولت دیجانا ضروری ہے تاکہ کاشتکار کو فوری قرضہ مل جائے اور وہ کاشت کر سکے۔ قرضہ کا مقصد یہہ ہے کہ کاشتکار کچھہ فائدہ اٹھائے اور زیادہ پیداوار مہیا کرے۔ تلنگانہ کے کسان کیلئے اگر کوئی مشکل مسئلہ ہے تو وہ قرضہ حاصل کرنے کا مسئلہ ہے۔ اگر تلنگانہ کے کسان کو بروقت کھاد کے لئے اور تخم کے لئے قرضہ مل جائے تو وہ زیادہ محنت کرکے زیادہ پیداوار نکال سکیگا۔ لہذا اوس کو سہولت دینا چاہئے۔ طویل‌المدتی قرضے کے سلسلہ میں میں عرض کرونگا کہ محکمہ مال کوآپریٹیوز کے ذریعہ ان تقاوی کی تقسیم کا انتظام کرے۔ کیونکہ لاونی زمینات ایسے لوگوں کے پاس ہیں جو سرمایہ نہیں رکھتے اور ان زمینات کو زرخیز نہیں بنا سکتے۔ آندھرا قائم

ہونے سے پہلے رکارڈ آف رائٹس (Record of rights) مینٹین (maintain) کیا گیا تھا۔ حاصرا پہاڑی کے تعلق سے اوس وقت کہا گیا کہ اس میں جو بھی عملیات ہیں اون کے مطابق قرضہ ملے گا۔ لیکن سال دو سال قبل ریونیو بورڈ سے ایک گشتی نکالی گئی جسکے ذریعہ ان عملیات کو کالعدم قرار دیا گیا۔ جب ان عملیات کو کالعدم قرار دیا تھا تو کیوں اس پر اتنا پیسہ خرچ کیا گیا۔ ایسی بہت ساری زمینات دیہات میں ہیں جو اس سے متاثر ہوتی ہیں اس لئے کسی نہ کسی صورت سے قانونی طور پر ان کو درست کرنے کی ضرورت ہے۔ اسلئے اس سلسلہ میں فوری کوئی بل یا قانون بنایا جائے تاکہ کئی لوگوں کا مسئلہ حل ہو سکے۔ میرے پیشرو نرسا پور کے رکن اسمبلی نے اس مسئلہ کی حد تک کافی کہا ہے۔ پھر بھی میں اس حد تک حکومت سے خواہش کرونگا کہ وہ اس طرف توجہ کرے۔ تعلقہ سدی پیٹھ میں تین سال سے رقومات نہیں ملی ہیں۔ باوجود اس کے کہ کئی مرتبہ نمائندگی کیگئی اور باوجود اسکے کہ احکامات بھی جاری کئے گئے۔ لیکن ان پر عمل نہیں ہو رہا ہے۔ کیا احکامات سکریٹریٹ سے نکلتے ہی نہیں۔ کیا ریونیو بورڈ میں ہی رہ جاتے ہیں۔ معلوم نہیں۔ جو بھی احکامات دئے جاتے ہیں اوسکی پوری ذمہ داری بھی اوس عہدہ دار اور اوس منسٹر صاحب پر رہتی ہے جو احکامات جاری کرتے ہیں۔ کس حد تک ان احکامات کی تعمیل ہوتی ہے یہہ دیکھنا بھی ان کا فرض ہے۔ چنانچہ باوجود اس کے کہ حق مالکانہ کے رقومات دینے کے متعلق احکامات دئے گئے لیکن یہہ رقومات تین سال سے نہیں دیگئیں۔

آبپاشی کے سلسلہ میں دو سو ایکڑ کے ایاکٹ اور تالاب محکمہ مال کے سپرد کئے گئے ہیں۔ جب اس سلسلہ میں کلکٹروں اور تحصیلداروں سے پوچھا جاتا ہے تو وہ کہتے ہیں کہ ان کی درستگی کے لئے ہم کو رقم فراہم نہیں کیگئی۔ تعمیرات والے ان کو رسٹور کرینگے۔ یہہ جو انتظام کیا گیا وہ سہولت کے لئے کیا گیا اس لئے ان رقومات کو دوسری طرف منتقل نہیں کرنا چاہئیے۔ اور یہہ کام مال کی طرف سے ہونا چاہئیے کیونکہ مال کے عہدہ دار رعایا سے جتنا ربط رکھتے ہیں دوسرے نہیں رکھتے۔ ایسے بہت سے تالاب ہیں جو اگرچیکہ بری حالت میں ہیں لیکن اگر اون کو درست کیا جائے تو فوری یہہ مسئلہ حل ہو سکتا ہے۔

کلکٹر اور تحصیلدار کے درمیان ڈپٹی کلکٹر کا جو عہدہ ہے میں سمجھتا ہوں کہ وہ فضول ہے۔ چنانچہ مختلف ممبر صاحبان نے اسکے متعلق کہا میں بھی اس سے اتفاق کرتا ہوں۔ اسکی وجہہ یہہ ہے کہ تحصیلداروں کو مرافعہ کے جو اختیارات ہیں وہ ڈپٹی کلکٹرس کو نہیں ہیں۔ ڈپٹی کلکٹر کا آفس

محض ایک پوسٹ آفس ہے۔ اگر حکومت اس عہدہ کو برخاست کر دے تو بڑی حد تک اکانمی ہو سکتی ہے۔ میں منسٹر صاحب سے درخواست کرتا ہوں کہ وہ اس پر توجہہ دیں۔

ایک اور چیز جو میں حکومت کی توجہہ میں لانا چاہتا ہوں وہ یہہ ہے کہ دیہات میں کاشتکاروں کے جانور جب کسی محصورہ میں جاتے ہیں تو کسی سابقہ گشتی کے مطابق اون پر جرمانہ لگا دیا جاتا ہے۔ اس چیز کو برخاست کر دیا جائے تو اچھا ہوگا۔ یہہ کہتے ہوئے میں اپنی تقریر ختم کرتا ہوں۔

*శ్రీ జి. గంగారెడ్డి (ముధోల్) : అధ్యక్షా, నేను ఈ డిమాండును బల పరుస్తూ నాకు తోచిన కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. మొట్టమొదటి అంశము తహశీలు. తహసీలు అంటే ప్రజానీకమునకు తల్లి మోస్తరుగా ఉండేది. 'కన్నతల్లి దయ్యమైతే తొట్లకట్టె దోషం' అనే తీరు తహశీలు సందర్భములో కనిపిస్తుంది. ఎందుకంటే వారి బాధ్యతలను వారు సరిగా నిర్వహించడము లేదు. దానిగురించి అమాత్యులైన ముఖ్యమంత్రిగారు విన్నవించారు. నైతికముగా మార్పు రావాలని అన్నారు అందరిపైన బాధ్యత ఉందన్నారు. ఉద్యోగములో ప్రవేశించినపుడే ప్రమాణం స్వీకరిస్తాడు. అదేవిధముగా ప్రతి మానవుడు నిజము చెప్పుటకు ప్రమాణస్వీకారము చేస్తే బాగుంటుందని నా అభిప్రాయము. తహశీలు సిబ్బంది ప్రతి గ్రామమునకు పోయి చెక్ చేసుకొని, పటేల్ పట్వారీలు తీసుకొనే డబ్బు సరిగ్గా ఖర్దీలో అమలు చేస్తున్నారా, ఇర్సాలులో సరిగ్గా వ్రాస్తున్నారా, పావుటీబైయీలో పెడుతున్నారా, ఈ పావుటీ రికార్డును సరిగా ఉంచుతున్నారా అని తమ సంచారములో తనిఖీ చేసినట్లు కనపడడంలేదు దానివల్ల ఎన్నో తగాదాలు జరుగుతున్నవి. ముధోల్ తాలూకాలోను, ఆదిలాబాదు తాలూకాలోను ఉన్న ఖరీఫ్ శిస్తును జూన్ వరకు ఆపుదల చేయబడ్డదని మంత్రిపుంగవులు ఆదేశము పంపినట్లు చెప్పినారు.

*(Mr. Speaker resumed the Chair.)*

ఖరీఫ్ శిస్తును జూన్‌వరకు ఆపుదల చేయమని record లో ఉంది కాని నిర్బంధపెట్టి వసూలుచేశారు. ప్రభుత్వ మెషినరీ ఏ విధముగా నడుస్తున్నదీ, దాని కిచ్చిన ఆర్డర్లు ఏవిధముగా అమలు అవుతున్నవి అని విమర్శ చేసుకోవలసి ఉన్నదని ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను. తహశీలులో రెవెన్యూ ఇనస్పెక్టర్లు ఉన్నారు. పూర్వము గిర్దావార్‌లు అనేవారు. ఆ గిర్దావార్‌లను సేగదార్లగాను, ఆ సేగదార్లను గిర్దావార్‌లుగాను మార్చారు. ఇది చాల అయోమయముగా ఉంది. చేలలో ఎంత ఫలితము వస్తుందో రికార్డు చేయడానికి అధికారము పటేలు, పట్వారీలకు ఉండేది, దానికి సరిగా గిర్దావార్ చూసుకొనేవాడు దానిని తహశీలుదారు check చేసేవారు. ఇంతవరకు గిర్దావార్‌గా పని.

చేసినవారిని సేగదార్లగా మార్చారు. వారికి కాగితాలు వ్రాయుటము తెలియదు మాసానికి 20 దినాలు tour చేసుకొన్న వ్యక్తి ఈనాడు కాగితాలు వ్రాయమంటే అతనికి తెలియదు. పూర్వకాలములో మాల్ గుజారి మౌసాలా ఉండేది. Scrutiny of lands అనే ఏదో అంగ్రేజీలో ఉంది. ఈనాడు ప్రభుత్వముందా ? దానికి తలిదండ్రులున్నారా లేదా అని ప్రశ్నిస్తున్నాను పటేలు, పట్వారీలు తీసుకొన్న బకాయీలకు రసీదులు కళా వెంకటరావుగారున్నపుడు అప్పచెప్పినప్పటికి వారిమీద చర్య తీసుకోలేదు. ప్రజల డబ్బు ఎన్నివేలో వారు కాజేసుకొన్నారు. ప్రజలచేతినుంచి పోయిన డబ్బు అటు ప్రభుత్వానికి దక్కలేదు, పటేలు, పట్వారీలు మాత్రమే తిన్నారు. తకరార్ లేని పటేలు, పట్వారీలు గ్రామాలకుపోయి పన్నులు వసూలు చేశారు. నేను తహశీలుదారువద్దకు పోయి తకరారీలు లేని పటేలు, పట్వారీలు పన్నులు వసూలుచేశారని చెప్పాను. వారిని వసూలు చేయవద్దని ఆర్డర్లు జారీ చేయబడింది. అయినప్పటికి వసూలు చేశారని చెప్పాను అప్పుడు తహశీలుదారుగారు అంతా వ్రాసుకొన్నారు. గ్రామములోనున్న ఆసామీలు అందరు చెప్పిన తరువాత సరిచేస్తాను అన్నారు. ఇది ఎక్కడి న్యాయిమో ! పాతకాలములో ఎవరైన తహలూఫ్ చేసినట్లయితే ఒక్క రూపాయయినాసరే లేక 5 రూపాయలయినాసరే— వారిమీద చర్య తీసుకొని కేసు నడిపించి, బర్తరఫ్ చేసేవారు. ప్రజారాజ్యము వచ్చినప్పటికి ప్రజలకు మేలు కనుపించకుండావుంది. ఈనాడు హక్కె మాలిఖానా అని వుంది. 6 సంవత్సరములనుంచి మా ముధోలు తాలూకాలో ఈ హక్కె మాలిఖానా అనే పద్ధతి తెలియదు. గ్రామాలలోనికిపోయి 'ఏమిటయ్యా నంబర్లున్న చెట్లకు గీతగీస్తున్నావు. నీకు ఏదయినా దొరుకుతుందా' అని అంటే 'అయ్యా నీవు కొత్తగా చెపుతున్నావు. ఇంతకు పూర్వము ఎప్పుడూ వినలేదు' అని అంటున్నాడు. ఆ మధ్యలో రూపాయలు ఎక్కడైనా కాజేసివున్నారా ? మన రెవెన్యూ మినిష్టరుగారు అబ్కారీ మినిష్టరుగా వున్నప్పుడు కొద్దిగా జరిగింది ఇప్పుడు కుంటుపడింది. టపాద్వారా పంపిస్తామని చెప్పేవారు లేకపోతే పటేలు, పట్వారీల ద్వారా అయినా పంపిస్తామని చెప్పేవారు. 6 సంవత్సరములనుంచి మాముధోలు తాలూకాలో ఆ హక్కె మాలిఖానా దొరకడములేదు. ఖారిజ్ ఖాతా భూములు, పోరంబోకు భూములు మాముధోలు తాలూకాలో పోలెడున్నాయి. అవన్నీ అక్రమముగా కాజేసుకోబడినవని తహశీలుదారుగారితో చెపితే చూస్తాను అని అంటున్నారు. మన చేతులలోవున్న భూమిని పంచదలచుకొంటే 3 దినాలలో పంచవచ్చు. ఆలస్యము చేయవలసిన అవసరంలేదు. చేయకు మాత్రము గంగాళం, గ్రాసుదామంటే నీరులేని పద్ధతిగా కనపడుతున్నది పొదుపు ఉద్యమమనిచెప్పి ఎందరో పటేలు, పట్వారీలు డబ్బును వసూలుచేశారు. చీటీలు వ్రాసికూడా ఇచ్చారు. ఆ

డబ్బు ప్రభుత్వానికి చేరలేదు. తహశీలుదారుగారు చర్యతీసుకొంటే వారు భయ పడుతారు. దొంగతనము చేసినవాణ్ని 'అబ్బాయి, దొంగతనము చేశావా, చెప్పరా నాయనా, నీ కాళ్లు పట్టుకొంటూ' అనే పద్ధతిగా సవాలు బందుచేస్తు న్నారు. సవాలుబందు దేనికి ! డబ్బు వసూలుచేసినట్లు, తవలూఫ్ చేసినట్లు రసీదుల వలన స్పష్టపడుతోంది ఆంధ్రప్రదేశ్ వచ్చి 4 సంవత్సరాలు అవుతోంది మామిదోలు తాలూకాలోని రికార్డు అంతా మరాటీలోవుంది అక్కడకు పోయిన సర్కారు ఉద్యోగులకు అక్కడి రికార్డు ఏమీ అర్థముకావడములేదు. గ్రుడ్డివానిచేతిలో రాతు పున్నట్లుగావుంది ఇంగ్లీషులో మీరేదైన చదివితే నేను 'yes, yes' అని బయటకుపోయినట్లు జరుగుతున్నది. రికార్డును పటేలు, పట్వారీలు తీసి చదివితే దానిలో ఏమి వుందో గిర్దావర్‌లకు తెలియదు. చూద్దామా అంటే ఆయనకు మరాటీరాదు భాషారాష్ట్రాలు కావాలన్నాము కాబట్టి త్వరలో ఆ ప్రాంతములోని పటేలు, పట్వారీలు తెలుగు నేర్చుకొనేటట్లు చేయాలని, అక్కడున్న రికార్డు సంతమా తెలుగులోనికి చేసేదానికి యత్నము చేయాలని మనవిచేస్తున్నాను. ఇక బావుల కొరకు తక్కావీ అప్పులు తీసు కొంటున్నారు. పొలము మీదకుపోయి చూస్తిమా బావులులేవు దానిమీద చర్యతీసుకోబడడములేదు. మంత్రులు పర్యటన పోయివచ్చినతరువాత తమ డిపార్టుమెంటులలో ఏమేమి record వుంది. ఆలస్య మెందుకు జరుగుతున్నది అని విచారించి పనులు సక్రమముగా జరుగునట్లు చూడాలి దాని వలన లంచ గొండితనము 60 పాళ్లు తక్కువఅవుతుందని నమ్ముతున్నాను. మీర్జాఇస్మాయిల్ గారి కాలములో పటేలు, పట్వారీలు చాల భయపడేవారు. మనకు స్వరాజ్యం వచ్చినప్పటికి ఇంకా మనము మన పరిపాలనను సక్రమముగా నడిపించుకోలేక పోయినట్లయితే ఇతర దేశస్థులు మాసిన సమంజసముగా వుండదని మనవి చేస్తున్నాను

మి. స్పీకర్ : తిరిగి రేపు ఉదయము 8½ గంటలకు సమావేశ మవుదాము.

*(The House then adjourned till Half Past Eight of the Clock on Saturday the 5th March 1960)*

★

# 1959-60 సంవత్సరంలో

## రెవిన్యూశాఖ పరిపాలనకు సంబంధించిన నోటు

### 1. భూమిశిస్తు

1960-61 సంవత్సరంలో మొత్తము ఆదాయం రూ. 82.18 కోట్లలో "భూమిశిస్తు" అనే శీర్షికక్రింద వచ్చే ఆదాయాల మొత్తం రు. 12.00 కోట్లు ఉంటుందని అంచనా ఈ విధంగా అంటే భూమిశిస్తు మూలంగా వచ్చే ఆదాయము రాజ్యం మొత్తం ఆదాయంలో ఏడోవంతు ఉంటుంది. పై మొత్తంలో రైతువారీ భూములమీద చెల్లించవలసిన నీటితీరువ, ఇటీవల ప్రవేశపెట్టిన అదనపు పన్నులు అనగా భూమిశిస్తుపై సర్చార్జీ, ఇనాము భూములమీద పూర్తి శిస్తు, వాణిజ్య పంటలమీద ప్రత్యేకశిస్తు వగైరాల ఫలితంగా భూమిశిస్తులో జరిగిన పెరుగుదల, ఇంకా ఇతరవిధములైన మొత్తాలు చేరిఉన్నవి.

2. ది. 1-10-1959 న శిస్తుల బకాయీల మొత్తం 429 లక్షలు. అందులో వసూలుచేయరాని మొత్తం 121 లక్షలు. బకాయీల వసూళ్ళ నిమిత్తం 1959 అక్టోబరులో ఒక ప్రత్యేక ఉద్యమం ఆరంభించబడింది. దాని ఫలితంగా 1959 అక్టోబరునుంచి 1960 జనవరి వరకు తెలంగాణా ప్రాంతంలో 1960 జనవరిలో చేయబడిన వసూళ్ళుకాక, రు. 146 లక్షల మొత్తం వసూలైంది. గత సంవత్సరం ఇదేకాలంలో రు. 67 లక్షలు మాత్రమే వసూలైంది.

3. వేర్వేరు కాలములలో వేర్వేరు ప్రాంతాలలో, శిస్తువిధింపు పద్ధతులు వేర్వేరుగా ఉండేవి. కొంతవరకు ఈ కారణంవల్లనే రాజ్యంలోని వేర్వేరు ప్రాంతాలలో విధింపబడుచున్న భూమిశిస్తు నీటిపారుదల చార్జీలలో పెద్ద తేడాలు ఏర్పడ్డవి. అందువల్ల రాజ్యంలోని వివిధ ప్రాంతాల్లో అమలులోనున్న భూమిశిస్తు నీటిపారుదల చార్జీల రేట్లను విధించే పద్ధతులను పరిశీలించి వీటిని క్రమబద్ధం చేయడానికి తగిన సిఫారసుల చేయడానికిగాను ప్రభుత్వం 1957 డిసెంబరు మాసంలో శ్రీ కె. ఎన్. అనంతరామన్ ఐ. సి. ఎస్. అధ్యక్షులుగా భూమిశిస్తు సంస్కరణల సమితిని నియమించింది. ఈ సమితి 1959 జనవరి నెలాఖరులో తన నివేదికను సమర్పించింది. సమగ్రమైన ఈ నివేదికలో భూమిశిస్తు, నీటిపారుదల అందుకు సంబంధించిన తదితర విషయాలను గురించిన వివిధ అంశములు చర్చించబడినాయి. సమితిసిఫారసులు ప్రభుత్వ పరిశీలనలో నున్నవి.

4. వ్యవసాయేతర ప్రయోజనాల నిమిత్తం, ఉపయోగించబడే భూములపై విధించబడుతున్న శిస్తు లేక నేలపన్ను అద్దె విషయంలో రాజ్యంలోని ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల్లలో చాలా తేడా గలదు. అల్లా విధించడంలో ఒకేవిధమైన సూత్రం పాటించబడడంలేదు. ఆంధ్రప్రాంతంలో నేలపన్ను విధిం

పుకు వర్తించేచట్టం ఏదీలేదు. సమయానుకూలంగా ఇవ్వబడే ఆర్డర్లద్వారా ఈ పన్ను విధింపబడుచున్నది. తెలంగాణా ప్రాంతంలో ప్రత్యేకశిస్తు హైదరాబాదు భూమిశిస్తు చట్టంలోను, 1951 హైదరాబాదు భూమిశిస్తు నిబంధనల ప్రకారం విధింపబడుతున్నది. రెండు ప్రాంతాలలోను నేలపన్ను విధింపుపద్ధతిని క్రమబద్ధం చేసి రాజ్యమంతటా ఒకేవిధమైన పద్ధతిని ఎర్పాటుచేయాలని ప్రతిపాదింప బడ్డది. అందువల్ల వ్యవసాయేతర ప్రయోజనాల నిమిత్తం ఉపయోగించబడే భూములపై, అవియున్న బస్తీల జనాభానుబట్టి వాటి ఉపయోగాన్ని బట్టి స్థాయీలవారీగా శిస్తు విధించాలని నిశ్చయింపబడింది. వ్యవసాయేతర ప్రయోజనాల నిమిత్తం ఉపయోగించబడే భూములపై శిస్తువిధింపుకు అధికారమిచ్చే బిల్లు 30-11-1959 తేదీ ఆంధ్రప్రదేశ గజెటులో ప్రచురించబడింది. ఆ బిల్లు 19-2-1960 తేదీన విధానసభలో ప్రవేశపెట్టబడి సెలక్టుకమిటీకి పంపించడమైనది.

5. హైదరాబాదు సికిందరాబాదు జంటనగరాల లోపల, వాటి చుట్టు ప్రక్కల, ప్రభుత్వభూములను చాలమంది అక్రమంగా ఆక్రమించుకున్నారు. వాటి విషయంలో ప్రభుత్వానికి పెద్దపెద్ద మొత్తాలు రావలసిఉన్నవి. అక్రమంగా ఆక్రమించుకున్న స్థలాలను కనుగొని, బాకీలు వసూలుచేయడానికి ప్రభుత్వం ఒక ప్రత్యేక డిప్యూటీకలెక్టరును నియమించి ఆయనకు రెవిన్యూ సర్వే సిబ్బందినికూడా ఇచ్చింది. సుమారు రు. 8 లక్షల ఖర్చుతో జంటనగరాల టౌను సర్వే పథకాన్ని ఇటీవలనే ప్రభుత్వం మంజూరుచేసింది.

## 2. తక్కావీ ఋణాలు

6. 1959-60 సంవత్సరపు బడ్జెటులో ఈ దిగువ మొత్తాలు కేటాయించబడినాయి

1. భూమి అభివృద్ధి ఋణాల వ్యావసాయిక ఋణాల చట్టం క్రింద ఇచ్చే ఋణాలు. రు. 50 లక్షలు

2. రెవిన్యూ తక్కావీ. రు. 3 లక్షలు

3. పంపింగు యంత్రాలు, రసాయనిక ఎరువులు, కరువు తక్కావీ, వ్యావసాయక తక్కావీ, హద్దుగట్ల పథకం ప్రత్యేక నియమాల క్రింద ఇచ్చే ఋణాలు. రు. 236 లక్షలు

7. ఋణాలు ఇచ్చే విషయంలో ప్రస్తుతం అమలులో వున్న కార్యవిధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, నిజామాబాదు, తూర్పు గోదావరిజిల్లాలలో ఋణాలను ఎవరి ద్వారా ఇచ్చేది, ఎట్లా పంపిణీ చేసేది, ఏమి పూచీలు తీసుకునేది, తిరిగి చెల్లించేది, పంపిణీచేసే సమయం, వసూలు చేసుకునే సమయం మొదలైన సమస్త విషయాలను పరిశీలించి, బాగుపరచడానికి ఖచ్చితమైన

ప్రతిపాదనలను రెవిన్యూ బోర్డు ద్వారా ప్రభుత్వానికి సమర్పించవలసిందిగా అధికారుల ఒక జట్టు అనగా రెవిన్యూ డివిజనలు ఆఫీసరు, వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టరు, సహకార సంఘాల డిప్యూటీ రిజిష్ట్రారును ఆదేశించడ మైంది. ఈ ప్రతిపాదనలు అందినవి. వాటిని ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

8. తెలంగాణాలో తక్కావీ బకాయీల పరిస్థితిని ప్రభుత్వం సమీక్షచేసి ఈ దిగువ పదుపాయాలను మంజూరు చేసింది

1. 1-4-1952 నాటికి తేలిన వడ్డీ బకాయీలు మొత్తం కొట్టివేయ బడును. అయితే వడ్డీ క్రింద ఇంతవరకు చెల్లించిన పైకం మాత్రం వాపసు చేయబడదు.

2. 1366 ఫసలీలో రు. 100 లు కంటె తక్కువ భూమి శిస్తు నిర్ణయింప బడిన బాకీదార్లందరి విషయంలోనూ 1-4-52 కు పూర్వం ఇవ్వబడిన ఋణం అంతా కొట్టివేయబడును.

3. 1-7-1957 నాటికి బాకీ పడివున్న తక్కావీ బకాయీలన్నీ ఆరు సంవత్సరాల వాయిదాలలో చెల్లించడానికి అనుమతించవచ్చును. అయితే బాకీ మొత్తాలు ఇదివరకే ఆరు లేక అంత కెక్కువ వాయిదాలలో చెల్లించవలసినవైన పక్షంలో వాయిదాలలో మార్పు ఉండదు.

9. ప్రస్తుతపు డిమాండు రు. 114 లక్షలు కలుపుకొని, తక్కావీ ఋణాలక్రింద 1-2-1960 నాటికి ఉన్న బకాయీలు రు. 397 లక్షలు.

10. ప్రస్తుతపు డిమాండు రు. 114 లక్షలు 1960 జనవరి నుంచి వసూలుకు వచ్చినది. అది నిర్ణీతకాలంలో వసూలు కాగలదని అనుకోవచ్చును.

11. మొదట్లో క్రొత్తబావుల సబ్సిడీ పథకం అవిభక్త మద్రాసు రాజ్యంలో 1947 నుంచి 1952 దాకా అమలులో ఉన్నది. ఆంధ్రప్రదేశము నందు అంతటా ఆహారోత్పత్తికి దోహదం చేకూర్చడానికి గాను ఈ పథకాన్ని రెండవ ప్రణాళికా కాలంలో 1957-58 నుంచి ప్రభుత్వం తిరిగి అమలుపరచింది.

ఈ పథకంక్రింద, వ్యవసాయదారుకు క్రొత్తబావి త్రవ్వుకోవడానికి భూమి అభివృద్ధి ఋణాల చట్టంక్రింద తగిన పూచీపై రు. 750 ల వరకు ఋణం ఇవ్వ బడుతుంది. బావి త్రవ్వడం సంతృప్తికరంగా పూర్తికాగానే ఈ ఋణాన్ని సబ్సిడీగా మార్చడం జరుగుతుంది. ఇచ్చే సబ్సిడీ బావిత్రవ్విన ఖర్చులో 50 శాతం మాత్రమే వుంటుంది. అయితే ఏ ఒక్కరికి అది రు. 750 లకు ఎక్కువకారాదు. అప్పు ఇవ్వబడిన వ్యక్తి బావిని నిర్ణయించిన గడువులోపల సంతృప్తికరంగా పూర్తి చేయనిచో అప్పు వడ్డీతోసహా సంగ్రహంగా వసూలు చేయదగి ఉంటుంది.

సబ్సిడీని కేంద్ర ప్రభుత్వం, రాజ్య ప్రభుత్వం చెరిసగం భరిస్తాయి. ఈపథకం క్రింద క్రొత్తబావులకు మాత్రమే సహాయం లభిస్తుంది. పాతబావుల మరమ్మతులకు ఈ పథకం వర్తించదు. సగటుమీద ప్రతి బావి క్రొత్తగా రెండు ఎకరాల భూమికి నీటిపారుదల చేస్తుందనీ తత్ఫలితంగా 1 టన్ను ఆహారధాన్యం అదనంగా పండుతుందని ఆశించబడుతున్నది.

12. ఈ పథకం 1957-58 సంవత్సరంలో ఆరంభించబడింది. 1957-58 లో 1000 బావులు, 1958-59 లో 3,346 బావులు, 1959-60 లో 3,933 బావులు ఈవిధంగా మొత్తం 8,279 బావులు మొత్తం ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించబడినవి. ఇందుకు రు. 55.10 లక్షలు పట్టింది

బావులు పూర్తిచేయవలసిన తేదీలు అప్పులు సబ్సిడీలుగా మారగల తేదీలు ఈ విధంగా ఉన్నవి:

| పథకాలు | బావి పూర్తిచేయవలసిన తేది | అప్పు సబ్సిడీగా మారగల తేది |
|---|---|---|
| 1 | 2 | 3 |
| 1957-58 | 30-6-1959 | 31-3-1960 |
| 1958-59 | 30-6-1960 | 31-3-1961 |
| 1959-60 | 30-6-1961 | 31-12-1961 |

13. తర్వాత వ్యవసాయదార్లకు సకాలంలో బావులు త్రవ్వుకోవడానికి పై గడువు సరిపోదని తోచింది. అందువల్ల మూడు పని సీజనులదాకా గడువు పెంచవలసిందని భారతప్రభుత్వానికి వ్రాయడం జరిగింది. ఇప్పుడీవిషయంమీద భారత ప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుచున్నవి. బావుల పూర్తి చేయవలసిన తేదీలు అంతిమంగా నిర్ణయం కానిదే వివిధజిల్లాలలో మంజూరైన బావులు ఎంతవరకు పూర్తిఅయినవన్న విషయం చెప్పడం సాధ్యంకాలేదు.

ఈ పథకం డెల్టాకాని ప్రాంతానికే పరిమితం చేయబడింది. కాగా ఇది ఆ ప్రాంతాలకు ముఖ్యంగా నదులు వాగులు మొదలగు సంవత్సరంపొడవునా నీరు లభించే వనరులులేని ప్రాంతాలకు చాలా లాభదాయకంగా కనిపించింది. ఈ పథకంవల్ల మరోలాభం ఏమంటే, పెద్దతరహా మధ్యతరహా నీటిపారుదల పథకాలవల్ల వాటిక్రింది రిజర్వాయర్ల క్రిందిప్రాంతాలకే నీరు లభిస్తుంది. కాని ఈ పథకం మూలంగా ప్రతి గ్రామమూ లాభపడుతుంది. ఇంతేకాక పెద్దతరహా మధ్యతరహా నీటిపారుదల పథకాలక్రింద నీటిసరఫరా ఈ సీజను ప్రకారమే జరుగుతుంది కాబట్టి వాటిక్రిందకంటే బావులక్రిందనే సాంద్రంగా వ్యవసాయం చేయబడుతున్నది. అందువల్ల పెద్దతరహా మధ్యతరహా నీటి పారుదల పథకాలవలె

గాక మొత్తం మీద ఈ పథకానికి ఖర్చు తక్కువగాను దూర దూర గ్రామాలకు లాభం ఎక్కువగాను ఉండి, ఈ పథకంక్రింద నీటి పారుదలను అభివృద్ధిచేసే అవకాశం పూర్వం ఎంత ఉండేదో ఇప్పుడూ అంతేఉందని చెప్పవచ్చును.

### 3. భూమి కేటాయింపు

1958 జూలైలో ప్రభుత్వం రాజ్యమంతటికి గైరాను భూమి కేటాయింపు విషయంలో సంలీన నియమావళి జారీ చేసింది. ఈ నియమావళి ప్రతులు విధానమండలి సమక్షంలో ఉంచబడి, సభ్యులు సమగ్రంగా చర్చించడం జరిగింది. విధాన మండలిలో చర్చకు వచ్చిన విషయాల్లో ఒకటి ఏమిటంటే "పోరంబోకు" అనే మాటకు ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో వేర్వేరు అర్థాలు ఉన్నాయని, తెలంగాణా ప్రాంతంలో దానిని నిషిద్ధ భూముల వర్గంలో నుంచి తీసివేయాలని కొందరన్నారు. ఇంకొక విషయం. సాగు చేయదగిన భూమిలో 10 శాతం భాగాన్ని 1954 వ సంవత్సరం 14 వ నెంబరు సర్క్యులరులో నిబంధింపబడిన రీతిగా తెలంగాణాలో గైరాను క్రింద కేటాయించవలసిన అవసరం ఉందా లేదా అనేది కూడా చర్చకు వచ్చింది. విధాన మండలిలో చర్చకు వచ్చిన విషయాల దృష్ట్యాను, సహకార వ్యవసాయాన్ని అభివృద్ధిచేయవలసిన అవసరాన్ని నొక్కి చెప్పుతూ కాంగ్రెసు చేసిన నాగపూరు తీర్మానం దృష్ట్యాను ప్రభుత్వం నియమావళిని పునర్విమర్శ చేస్తున్నదనిన్నీ భూముల కేటాయింపు విషయంలో తాలూకా, ఫిర్కా స్థాయీలలో లావోని కమిటీలను నెలకొల్పే ప్రతిపాదనలు కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నదనిన్నీ గత సంవత్సరం చెప్పబడింది. జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత నియమావళిని ఈ క్రింది విధంగా సమీక్షించడం జరిగింది:

1. తెలంగాణాలో పోరంబోకు భూములు కేటాయింపు నిషేధింపబడిన భూముల వర్గంలోనుంచి తొలగించబడినవి.

2. కేటాయించదగు భూములను గురించి రాజ్యమంతటికి ఒకే విధంగా మాగాణీ భూములైతే రెండున్నర ఎకరాలు అనిన్నీ మెట్ట భూములైతే 5 ఎకరాలు అనిన్నీ గరిష్ట పరిమితి నిర్ణయించ బడింది.

3. పూర్వ హైదరాబాదు ప్రభుత్వం జారీచేసిన 8-11-54 తేదీ 14 వ నెంబరు సర్క్యులరు, మరియు దానికి వివరణగా జారీచేయబడిన ఇతర సర్క్యులర్లు వర్తించే భూములు ఆ సర్క్యులర్లు వర్తించే భూములు ఆ సర్క్యులర్ల క్రిందనే పరిష్కరించబడాలి కాని 25-7-1958 తేదీ రెవిన్యూ మిస్. నెం. 1406 జి. ఓ. లో జారీచేయబడిన క్రొత్త కేటాయింపు నియమావళి క్రింద కాదు.

4. 14 వ నెంబరు సర్క్యులరు మరియు దానికి వివరణగా జారీచేయబడిన ఇతర సర్క్యులర్ల ప్రకారం కబ్జా దారులకు పట్టాహక్కు ఇవ్వబడిన కేసులను అక్రమ ఆక్రమణ చేసిన వ్యక్తి పట్టా మంజూరీ నిమిత్తం దరఖాస్తు పెట్టుకొన్నట్లు గాని ఆయన ఆ భూములపై కబ్జాకలిగి యున్నట్లు గాని ప్రభుత్వ రికార్డులలో సాక్ష్యంఉన్న కేసులున్నూ పెండింగు కేసులుగా భావించబడక

14 వ నెంబరు సర్క్యులరు మరియు దానికి వివరణగా జారీచేయబడిన ఇతర సర్క్యులర్ల ప్రకారం తీర్పుచేయబడుతుంది

5. శివాయి జమాదార్లను తొలగించే విషయంలో, అక్రమ ఆక్రమణ దారు భూమిని బాగుచేసుకున్నట్లు గాని, దానిని తన జీవనమునకు శాశ్వతమైన ఆధారంగా చిత్తశుద్ధితో భావించుకున్నట్లు గాని విచారణమీద తేలినట్లయితే ఆ భూమి అతనికి కేటాయించబడవలెను. అయితే అట్లు కేటాయించబడేది నిర్ణయించబడిన పరిమితికి మించి యుండరాదు. అతని చిత్తశుద్ధి నిరూపితం కాకపోతే మాత్రం అతణ్ణి మొత్తం భూమినుంచి తొలగించవలెను.

15. గత ఆరు సంవత్సరాల్లో ఆంధ్రజిల్లాల్లో భూములులేని 96,879 మంది బీదవారికి 3,13,037 ఎకరాల ప్రభుత్వభూమి, 4,476 మంది రాజకీయ బాధితులకు 25,230 ఎకరాలభూమి, 180 మంది పొరుగు పట్టాదారులకు తమ భూములను అనుభవించడానికి అనుకూలంగా ఉండేటందుకుగాను మార్కెటుధర వసూలు చేసుకొని 175-91 ఎకరాల భూమి కేటాయించబడింది. రాంపేరు ప్రాంతంలో 5,810 మంది శివాయి జమాదార్లున్నూ 848 మంది తదితరులున్నూ పెట్టుకొన్న దరఖాస్తులను పరిశీలించి 7003 ఎకరాలభూమి కేటాయించబడింది. ఈ ప్రాంతంలో 1763-76 ఎకరాలభూమి 399 మంది రాజకీయ బాధితులకు కేటాయించబడింది.

తెలంగాణా ప్రాంతంలో 31-12-1959 నాటికి మొత్తం 3,96,963 ఎకరాల 20 గుంటల భూమి కేటాయించబడింది.

## 4. లంకభూములు – కొల్లేరు కౌళ్ళు

మనవద్ద లంకభూములు నాలుగుజిల్లాలలో మాత్రమే అనగా, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరుజిల్లాలలో కలవు. నియమావళి ప్రకారం మొత్తం లంకభూములు నూరు ఎకరాలకంటె తక్కువఉన్న గ్రామాల్లో తప్ప ప్రతి గ్రామంలోను ఉన్న మొత్తం లంకభూముల్లో ⅓ భాగం బహిరంగ వేలంలో అమ్మకం నిమిత్తం కేటాయించవలసి ఉంటుంది. మిగిలిన భాగం ఫీల్డు లేబరు సహకార సంఘాలకు కౌలుకివ్వవలసి ఉంటుంది. వ్యవసాయపంటల ధరల పెరుగుదల మొదలైన విషయాలను దృష్టిలో పెట్టుకొని కౌళ్ళులంకల విషయంలో వసూలు చేయవలసిన మూడుసంవత్సరాల సగటు కౌలుధనాన్ని

40 శాతం పెంచాలనిన్నీ 1367 ఫసలీలో లంకజిల్లాల కలెక్టర్లకు తాకీదులు ఇవ్వబడినాయి. తరువాత ప్రభుత్వం ఈ విషయాన్ని పునఃపరిశీలించి 1368 ఫసలీలో కౌలుమొత్తాలను 20 శాతం పెంచాలని ఉత్తరువు చేసింది.

17. కొల్లేరుచెరువు అడుగుభూములు పశ్చిమ గోదావరి, కృష్ణాజిల్లాలలో ఉన్నవి. నియమావళి ప్రకారం ఈ భూములు పంటవారీ పద్ధతిని అనగా సంవత్సరానికి రెండుసార్లు కౌలుకివ్వవచ్చును. కొల్లేరు ప్రాంతంలో నిర్ణయించుకొన్న కొన్ని ప్లాట్లలో సహకార వ్యవసాయాన్ని ప్రయోగప్రాయంగా ప్రవేశపెట్టాలని 1958 సంవత్సరంలో ప్రభుత్వం నిశ్చయించింది. ఆ ప్రకారం సుమారు 1100 ఎకరాల విస్తీర్ణంగల రెండుప్లాట్లు ఈ రెండు జిల్లాల్లో నిర్ణయించబడి అందులో సహకార వ్యవసాయం ప్రవేశపెట్టడం జరిగింది. అందునిమిత్తం ఏర్పాటు చేయబడ్డ సహకారసంఘాలు అందుకై మంజూరు చేయబడిన ప్రత్యేకసిబ్బంది, అప్పటికే పని చేయడంకూడా ఆరంభించినవి. ఈ పథకం మొదట, 5 సంవత్సరాలకొరకు మంజూరు చేయబడింది. ఈ పథకాన్ని ఇతర కొల్లేరు ప్రాంతాలకు కూడా విస్తరించే విషయం పరిశీలనలో ఉన్నది.

## 5. అనావృష్టి, క్షామ పరిస్థితులు

18. రాయలసీమ ప్రాంతంలో కొన్ని భాగాల్లోనూ నెల్లూరులో కొన్ని భాగాల్లోను, అదిలాబాదు, మహబూబునగరం జిల్లాల్లో కొన్ని భాగాల్లోను క్రమమైన వర్షములు లేక అనావృష్టికి గురియైన ప్రాంతాలలోని పరిస్థితులున్నూ, చెంద జేయబడిన సహాయము వివరంగా ఈ క్రింద తెలుపబడినవి.

**అనంతపురం జిల్లా.** గత రెండు సంవత్సరాలనుంచి ఈ జిల్లా అనావృష్టికి గురయ్యింది. ఈ సంవత్సరం కూడా వర్షాభావం ఏర్పడింది. అందువల్ల పంట మొత్తం మీద మామూలు కంటె తక్కువగా ఉంది. పది తాలూకాల్లో మొత్తం 684 గ్రామాలు ఈ విధంగా నష్ట పడినవి. భూమిశిస్తు మాఫీ యిచ్చుటకును భూమి శిస్తును అప్పు వాయిదాలను వసూలు చేయడం నిలుపుదల చేయుటకును కలెక్టరు వద్ద నుండి చేరిన ప్రతిపాదనలు ప్రభుత్వమువారి పరిశీలనలో నున్నవి. గడచిన సంవత్సరాలలో ఉండిన క్షామపరిస్థితులదృష్ట్యా ప్రభుత్వం ఆరు రోడ్ల నిర్మాణం మంజూరు చేసింది. ఇంతేకాక జిల్లాబోర్డు పనులను, స్థానిక అభివృద్ధి పనులను పెద్ద తరహా చిన్న తరహా నీటి పారుదల పనులను, తొందరగా జరిపించుటను కూడ ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ పనులు ఇప్పటికే జరుగుతూ కరువు ప్రాంతాల్లో పనిలేనివారికి పనులు సమకూర్చుతున్నవి.

**చిత్తూరు జిల్లా :** చిత్తూరు, పుంగనూరు తాలూకాలలో కొన్ని గ్రామాల్లో 1959 ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో నీటి కొరత చాల తీవ్రంగా ఉండింది. బావుల లోతును ఎక్కువచేసే నిమిత్తం సబ్సిడీలకుగాను ప్రభుత్వం రూ. 30,000 లు

మంజూరు చేసింది. చిత్తూరు, పుంగనూరు తాలూకాల్లో 90 బావులకు లోతులు ఎక్కువచేయడానికి బావికి 150 రూపాయలు చొప్పున మొత్తం 14,500 రూపాయలు పంచడం జరిగింది. 1959 సెప్టెంబరు మధ్యంలో వర్షాలు పడి నందున సబ్సిడీలు పంచడం ఆపివేయబడింది. జనవరి నెలలో నీటి కొరత సూచనలు తిరిగి కనపడగానే, సబ్సిడీలు జారీ చేయుటకు ఉత్తర్వులు ఇవ్వబడినవి. మదనపల్లి, చిత్తూరు, తిరుత్తని, చంద్రగిరి, వాయిలపాడు, పుంగనూరు తాలూకాలలో అనేక గ్రామాల్లోను చిత్తూరు, కుప్పం మేజేరియలు ప్రాంతాలలోను, సరిపోయే వర్షాలు పడనందున అక్కడ పంటలు మామూలు ప్రకారం పండలేదు. ఆ ప్రాంతాల్లో భూమి శిస్తు కిస్తులను అప్పులను వసూలు చేయడం నిలిపివేస్తూ కలెక్టరు ఇదివరకే ఉత్తరువులు జారీ చేశారు. భూమిశిస్తు మాఫీ ఇవ్వడానికిన్నీ భూమిశిస్తును అప్పులను వసూలుచేయడం ఒక సంవత్సరం పాటు నిలిపివేయడానికిన్నీ ఉత్తర్వులు జారీచేయబడినవి. కరువు ప్రాంతాల్లో పనులు కల్పించడానికి సుమారు 39,800 రూపాయల ఖర్చుతో 52 జిల్లాబోర్డు రోడ్లు వేయబడుతున్నాయి. ఇంతేకాక చిన్నతరహా నీటిపారుదల పనుల నిర్మాణముకూడా త్వరగా జరిపించబడుతున్నది. కాళహస్తి తాలూకాలోకూడా కొన్ని రోడ్లను వేయడానికి, చిన్న తరహా నీటి పారుదల పనులు జరిపించడానికి మంచినీటి బావుల లోతు నెక్కువచేసే నిమిత్తం సబ్సిడీలు ఇవ్వడానికి అధికధనం మంజూరు చేయవలసిందిగా కూడ కలెక్టరు ప్రతిపాదనలు సమర్పించారు.

కర్నూలు జిల్లా : కోయిలకుంట్ల తాలూకాలో పంటల పరిస్థితి మామూలు ప్రకారంగా లేదని ప్రభుత్వానికి నివేదికలు విజ్ఞాపనలు అందినవి. ఈ తాలూకాలో పంట పరిస్థితిని గురించి వివరాలను తెలుపుతూ కావలసిన సహాయాన్ని తెలుపుతూ కలెక్టరువద్దనుండి విపులమైన నివేదికలు కొద్దిరోజులక్రితమే అందినవి. వాటిని ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

కడప జిల్లా : మొత్తం రాయచూటి తాలూకాలోను, కమలాపురం, జమ్మలమడుగు తాలూకాలలో కొన్ని భాగాల్లోనూ ప్రతికూల కాలపరిస్థితుల వల్ల పంటలు దెబ్బతిన్నవని కలెక్టరు నివేదించారు. భూమిశిస్తు మాఫీ ఇవ్వడానికిని అప్పు వాయిదాల వసూళ్లను సంవత్సరంపాటు వాయిదా వేయడానికి ఆయన ప్రతిపాదనలను కొద్దిరోజుల క్రితమే పంపించారు.

నెల్లూరు జిల్లా . సూళ్ళూరుపేట, పొదిలి, దర్శి, కావలి, కనిగిరి, ఉదయగిరి తాలూకాల్లో కొన్ని భాగాల్లో ఏర్పడ్డ పరిస్థితి దృష్ట్యా ప్రభుత్వం సుమారు 40,30,000 ఖర్చుతో 47 రోడ్లు వేయడాన్ని మంజూరు చేసింది. ఆ పను లిప్పుడు జరుగుచున్నవి.

ఆదిలాబాదు జిల్లా : వరదబాధితప్రాంతాల్లో ఏర్పడ్డ క్షామ పరిస్థితిదృష్ట్యా అక్కడ సహాయపు పనులను ఆరంభించేందుకుగాను 25,000 రూపాయల కేటా

యింపు మంజూరు చేయవలసిందిగా కలెక్టరున్నూ, బోర్డువారున్నూ సిఫారసు చేశారు. ఈ ప్రతిపాదనలను ప్రభుత్వం మంజూరు చేసింది.

**మహబూబునగరం జిల్లా :** గద్వాల, అలంపురం తాలూకాలలో పంటల పరిస్థితి సంతృప్తికరంగా లేదని విజ్ఞాపనలు వచ్చినవి. పండినపంటను గురించి, కావలసిన సహాయం గురించి కలెక్టరువద్దనుండి విపులమైన రిపోర్టు రావలసి ఉన్నది.

## 6. కుంభవర్షాలు, వరదలు

19. కొన్ని కోస్తాప్రాంతాలు 1959 జూలై, ఆగస్టునెలల్లో అతివృష్టికి గురియైనవి. తత్ఫలితంగా, కొండవాగులు పొంగి నీటిపారుదల వనర్లు పాడై పోయినవి. దీనివెంటనే 1959 సెప్టెంబరులో గోదావరి వరదలు వచ్చినవి. 1959 లో గోదావరి వరదల వైచిత్ర్యం ఏమంటే గత సంవత్సరాల వరదల వలె గాక ఈతూరి వరదలు ఎక్కువకాలం నిలిచివున్నవి. కుంభవర్షాలు, గోదావరి వరదలవల్ల పశ్చిమగోదావరి, కృష్ణా, తూర్పుగోదావరి, వరంగల్లు, ఆదిలాబాదు, ఖమ్మంమెట్టు, కరీంనగరు జిల్లాలలో కొన్నిప్రాంతాలు దెబ్బతిన్నవి. దెబ్బతిన్న ప్రాంతాల్లో కావలసిన సహాయాన్ని అందజేయడానికి ప్రభుత్వ అధికార్లు సకాలంలో చర్య తీసుకున్నారు. తమఇండ్లు దెబ్బతిన్న లేక కూలిపోయినవారికి విరివిగా సహాయం అంటే 30 రూపాయల నగదు గ్రాంటు మరియు అదనంగా 15 రూ. ల విలువగల కలపసామాన్లు ఈయబడినాయి. పశ్చిమ గోదావరిలో నష్టపడిన పెంకుటిళ్ళను మరల కట్టుకునే నిమిత్తం రు. 500 నుంచి 1000 ల వరకు తక్కావీబులాలు ఇవ్వవలసిందిగా ఉత్తరువులు జారీఅయినవి. ప్రభుత్వంవారు వరద దెబ్బతిన్న ప్రాంతాల్లో విరివిగా తక్కావీబులాలు ఇవ్వవలసిందిగాకూడ ఆదేశాలను పంపించి అవసరమైనచోట్ల ప్రత్యేక కేటాయింపులను మంజూరు చేశారు. పైర్లు నష్టపడినపుడు, అవసరమైనచోట ప్రభుత్వం భూమిశిస్తు ఈ క్రింది విధంగా మాఫీచేశారు. అనగా, పంట నాల్గుఅణాలు అంతకుతక్కువగా ఉన్న సందర్భాలలో పూర్తిమాఫీ, పంట నాలుగుఅణాలకు ఎక్కువగా ఆరుఅణాలు కంటె తక్కువగా ఉన్న సందర్భాలలో సగం మాఫీ మంజూరుచేశారు.

20. **ఆదిలాబాదుజిల్లా :** ఆదిలాబాదు తాలూకాలో, మధోలు తాలూకా, మధోలు, భైయిన్సా సర్కిళ్ళలో ఖరీఫ్ కిస్తు 1960 జూన్ వరకు వాయిదా వేయబడినది. పూర్తిజిల్లాలో అప్పు వాయిదాల వసూలు ఒక సంవత్సరంపాటు వాయిదా వేయబడినది.

తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలలో మొదటిపంట దెబ్బతిన్నందువలన సాధ్యమైనచోట రెండవ పంటకు నీరు పెట్టుకొనేందుకుగాను నీరు సరఫరా చేయవలసిందని ప్రభుత్వంవారు ఉత్తరువు చేశారు.

## 7. మధ్యవర్తుల రద్దు

21. ఆంధ్ర ప్రాంతంలో సుమారు అన్ని జమీను అండర్ టెన్యూరు ఎస్టేట్లు, చాలావరకు ఇనాం, ఉపవిభాజిత ఎస్టేటు ఇదివరలో 1948 మద్రాసు ఎస్టేట్ల రద్దు చట్టముక్రింద ప్రకటింపబడి స్వాధీనపరుచుకోబడినవి. 1959 సంవత్సరము ఆఖరువరకు ఎన్ని ఎస్టేట్లు స్వాధీనపరచుకోబడ్డవి వివరాలు ఈ దిగువ పొందుపరుపబడినాయి

| జమీను | అండర్ టెన్యూర్ | 1936 కు పూర్వం ఇనాంలు | 1936 కు తర్వాత ఇనాంలు | 1956 కు తరువాత ఇనాంలు | ఉపవిభాజిత ఎస్టేట్లు |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 1178 | 951 | 1218 | 825 | 80 | 6275 |

22. 1956 మద్రాసు ఎస్టేట్ల భూమి ఆంధ్ర సవరణ చట్టముయొక్క 1956 లో 3 వ ఆంధ్రచట్టం నిబంధనలు, 1957 లో 18 వ. ఆంధ్రప్రదేశ చట్టము యొక్క నిబంధనలు అమలుపరచబడుచున్నాయి. ఎస్టేట్ల రద్దు చట్టముయొక్క 9 వ విభాగంక్రింది దర్యాప్తులు చురుగ్గా సాగుచున్నాయి. దర్యాప్తులు పూర్తియై, కొన్ని ఎస్టేట్లకు సంబంధించి హైకోర్టులో, ట్రిబ్యునల్సు ప్రత్యేక న్యాయస్థానాలలోను పరిష్కరింపబడివలసి యున్న రిట్ దరఖాస్తులు, అప్పీళ్లు మొదలైనవి పరిష్కారం అయిన వెంటనే, ఇంకా రద్దుకావలసిన ఎస్టేట్లు ప్రకటించి వాటిని స్వాధీనపరచుకోవడం జరుగుతుంది. రద్దుచేసిన రద్దు అయిన ఎస్టేట్ల భూమిదార్లకు 31-12-59 వరకు చెల్లించిన అడ్వాన్సు నష్టపరిహారం, తాత్కాలిక చెల్లింపులు, అంతిమ పరిహారం వివరాలు ఈ దిగువ పేర్కొనబడినాయి.

1. 31-12-1959 తేదీనాటికి ట్రిబ్యునళ్లవద్ద ఉన్న అడ్వాన్సు పరిహారం వెరశి మొత్తం రు. 3,66,21,637-50 నపై.

2. 31-12-1959 వరకు చేసిన తాత్కాలిక చెల్లింపుల వెరశి మొత్తం రు. 1,48,51,960-37 న. పై.

3. తాత్కాలిక చెల్లింపుల పాలీనా ఖర్చు రు. 16- రు. 18 లక్షలమధ్య.

4. 31-12-1959 తేదీవరకు చెల్లించిన అంతిమ పరిహారం

రు. 47,75,019-09 న.పై.

1959, ఆంధ్రప్రదేశ్, మద్రాసు —సరిహద్దుల మార్పు— చట్టం ఫలితంగా, ఈ ఆర్థిక సంవత్సరం ఆఖరు కాకముందే చిత్తూరుజిల్లా నుంచి మద్రాసు రాజ్యంలో కలుస్తున్న ఎస్టేట్ల క్రింద సుమారు రు. 4, 5 లక్షలవరకు అంతిమ నష్టపరిహారం డిపాజిట్టు చేయబడవచ్చును. ఈ రాజ్యం కూడా మద్రాసు

రాజ్యం నుంచి ఈ రాజ్యంలో కలుస్తూన్న ఎస్టేట్ల సందర్భంలో వారు చెల్లించిన లేక చెల్లింపవలసిన నష్టపరిహారం క్రింద సుమారు రు. 1 లక్ష వరకు చెల్లించ వలసి వుంటుంది.

24. సాలీనా తాత్కాలిక చెల్లింపులను వదలుకొనడానికి ఇష్టపడే భూమి దార్లకు బాండ్సులో నష్టపరిహార శేషాన్ని చెల్లించే విషయం పరిశీలించబడ్డది. అందు నిమిత్తం ఎస్టేట్ల రద్దు చట్టానికి ఒకసవరణ, మరికొన్ని ఇతర నిబంధనలు గల ఒక బిల్లును ఇటీవల విధానసభ ఆమోదించింది.

25. 1958-59 అఖరు వరకు జమీందారీ రద్దు నిధికి జమ కట్టిన వెరశి మొత్తం రు. 1,11,34,173 లు. ఈ మొత్తం రద్దు చట్టం క్రింద స్వాధీనపరచు కున్న ఎస్టేట్లకు అంతిమ నష్టపరిహారంలో కొంత భాగాన్ని చెల్లించే నిమిత్తం ఖర్చు చేయాలని ఉద్దేశింపబడినది.

26. 1959-60 లో ఈ దిగువ చట్ట నిర్మాణ చర్యలు తీసుకొనబడినవి.

1. 1958 మద్రాసు ఎస్టేట్ల భూమి -శిస్తు తగ్గింపు- -ఆంధ్రప్రదేశ్ సవరణ- బిల్లును, -1958 లో 35 వ విధాన సభ బిల్లును- 16-12-59 తేదీన విధాన సభ ఆమోదించింది. దీనికి రాష్ట్రపతి ఆమోదం రావలసి వున్నది.

2. ఈ దిగువ బిల్లును విధాన సభలో ప్రవేశపెట్టడానికి ప్రతిపాదన నోటీసులు గత సమావేశంలో జారీ చేయబడినవి.

ఏ. ఎస్టేట్లరద్దు చట్టం, 55 వ విభాగపు సదుపాయాలను ఇప్పుడు స్వాధీనం చేసుకుంటూవున్న 1936 - తరువాతి, 1956 - తరువాతి ఇనాం ఎస్టేట్లకు విస్తరింప జేయడానికి 1959 మద్రాసు ఎస్టేట్ల - రద్దు రైత్వారీగా మార్పు - ఆంధ్రప్రదేశ సవరణ - బిల్లు, 1959 లో 42 వ బిల్లు.

బి. రైత్వారీ సెటిల్మెంటు ప్రవేశపెట్టేలోగా, స్వాధీనపరచుకొన్న ఎస్టేట్లలో అడవులను కొట్టివేయకుండా ఆ అటవీప్రాంతాలకు ఆంధ్ర ప్రయివేటు అటవీ సంరక్షణచట్టం నిబంధనను విస్తరింప సంకల్పించిన 1959, ఆంధ్ర ప్రయివేటు అటవీ సంరక్షణ - ఆంధ్రప్రదేశ సవరణ - బిల్లు, - 1959 లో 46 వ బిల్లు. ఈ బిల్లును ఈ సమావేశంలో విధానసభ ఆమోదించింది.

సి. ఎస్టేట్ల రద్దు చట్టం, 8 వ విభాగంక్రింద ఎస్టేట్ల రద్దు ట్రిబ్యునళ్ళ రీతిగానే, ప్రస్తుతం వున్న ముగ్గురుసభ్యుల ట్రిబ్యునల్సుకు మారుగా ఒక సభ్యుడు గల ట్రిబ్యునళ్ళను ఎస్టేట్లరద్దు చట్టం, 165 - ఏ. విభాగంక్రింద ప్రత్యేక ట్రిబ్యునళ్ళ పునర్నిర్మాణాన్ని చేయ సంకల్పించిన 1959, మద్రాసు ఎస్టేట్ల భూమి, ఎస్టేట్ల రద్దు రైత్వారీగా మార్పు - ఆంధ్రప్రదేశ సవరణబిల్లు, -1959 లో 47 వ బిల్లు.

27. ప్రభుత్వం స్వాధీనపరచుకోనట్టి ఎస్టేట్ల విషయంలో, రు. 44,96,786 ల మొత్తం డిమాండులో 1959 నవంబరు ఆఖరువరకు, రు. 40,20,788 వసూలయినవి. ఇంకా 4,75,998 వసూలు కావలసియున్నవి. వసూలైన మొత్తంలో, చాలాభాగం సంబంధించిన భూమిదార్లకు ఇదివరకే చెల్లించివేయబడినది.

28. ఎస్టేట్ల రద్దు చట్టంక్రింద స్వాధీనపరచుకొన్న ఎస్టేట్ల విషయంలో చట్టంలోని 55-1వ విభాగంక్రింది కౌలు బకాయిల మొత్తం డిమాండు రు. 90,77,842 లో 1959 నవంబరు ఆఖరువరకు రు. 85,24,534 మొత్తం వసూలయినది. ఇంకా 53,308 వసూలు కావలసియున్నది. వసూలైన మొత్తంలో చాలాభాగం భూమిదార్లకు చెల్లించివేయగా సుమారు రు. 2,23,686 ఇంకా ఉండిపోయినది.

29. **తెలంగాణా జాగీర్లు :** తెలంగాణాప్రాంతంలో—మిశ్రమ జాగీర్లతో కలసి—వున్న మొత్తం 947 జాగీర్లలోను 630 జాగీర్ల విషయంలో నష్టపరిహారం ఫైనలుగా నిర్ణయింపబడినది. 317 జాగీర్ల విషయంలో తాత్కాలికంగా నిర్ణయించబడినది. ఉమ్మడి హైదరాబాదు స్టేటులో జాగీర్ల విషయంలో చెల్లించవలసిన మదింపు మొత్తం వెరశి ఐ. జి. రు. 1518 లక్షలుగా అంచనా వేయబడినది. 1-11-1956 వరకు—రాజ్యాల పునర్వ్యవస్థీకరణకు పూర్వం—రు. 552 లక్షలు చెల్లించబడినది. రు. 966 లక్షల శేషం ఉండిపోయింది. ఇందులో రు. 686.36 లక్షలు తెలంగాణాకు సంబంధించినది. రు. 686.36 లక్షలలోను 1-11-1956 నుంచి 1960 మార్చి ఆఖరువరకు రు. 253 లక్షలు చెల్లింపబడియుండును. దీనిలో, మిశ్రమ జాగీర్ల సందర్భంలో బొంబాయిప్రభుత్వంనుంచి 28.07 లక్షలు, మైసూరుప్రభుత్వంనుంచి 30.03 లక్షలు వసూలుకావలసిఉన్నది. మదింపు మొత్తం మొదలైనవాటి విషయంలో సాలీనా చెల్లింపులు ఈ దిగువ రీతిగా ఉన్నవి.

| | రు లక్షలలో |
|---|---|
| 1. మిశ్రమ జాగీర్ల చెల్లింపు | 31.59 |
| 2. ఇతర జాగీర్ల చెల్లింపులు | 51.71 |
| | 83.30 |

### 8. భూ సంస్కరణలు

30. ప్రస్తుతం ఉన్న కమతాలమీద, వ్యవసాయభూముల భావి సేకరణల మీద గరిష్ఠ పరిమితిని నిర్ణయిస్తూ హైదరాబాదు కౌలుదారీ మరియు వ్యవసాయ భూముల చట్టంలో వాటికి సరియైన నిబంధనలను తొలగించే 1958,

ఆంధ్రప్రదేశ వ్యవసాయ కమతాల గరిష్ఠ పరిమితి బిల్లు, విధానసభ, విధాన పరిషత్తుల జాయింటు సెలెక్టు కమిటీ పరిశీలనలో ఉన్నది.

31. 1950, హైద్రాబాదు కౌలుదారీ మరియు వ్యవసాయ భూముల చట్టంలో, 1956, ఆంధ్ర కౌలుదారీ చట్టంలోను సంబంధించిన నిబంధనలను తొలగించి రాజ్యంలో ఒకేవిధమైన కౌలుదారీశాసనాన్ని రూపొందించేనిమిత్తం ప్రతిపాదనలు ప్రభుత్వంవారి తీవ్ర పరిశీలనలో వున్నవి. దీనినిగూర్చి ఒక ముసాయిదా ఇదివరకే తయారు చేయబడినది. ఆ బిల్లు కొద్దిమాసములలో ప్రవేశపెట్టబడును. పైన చెప్పబడిన చట్టం చేసేలోగా, ఆంధ్ర కౌలుదారీ చట్టం క్రింద ఆంధ్ర ప్రాంతంలోని కౌలుదార్లకు ఇచ్చిన హామీని మరొక ఏడాదిపాటు పొడిగించుటకుగాను ఒక బిల్లును ప్రభుత్వంవారు ప్రవేశపెట్టినారు. బిల్లును విధానసభ ఇటీవలనే ఆమోదించింది.

32. ప్రభుత్వం, 1959 హైదరాబాదు కౌలుదారీ మరియు వ్యవసాయ భూముల -ఆంధ్ర ప్రదేశ సవరణ- చట్టమును చేసినారు. దీనివల్ల ప్రస్తుతం ఉన్న చట్టంలోని కొన్ని లోపాలు తొలగింపబడినవి. హైదరాబాదు కౌలుదారీ, వ్యవసాయ భూముల చట్టం, 47 వ విభాగమునకు విరోధంగా తెలంగాణా ప్రాంతంలో జరిగిన కొన్ని భూముల బదిలీలను చెల్లునవిగా చేసే నిమిత్తం శాసనాన్ని ప్రవేశపెట్టవలెనని కూడా ప్రభుత్వంవారు అనుకుంటున్నారు.

33. కమతాల క్రోడీకరణ చర్యలు మొట్టమొదట ఆరంభించబడిన మెదకు, నిజామాబాదు జిల్లాలలోని 50 గ్రామములలో ఆ చర్యలు అల్లే సాగుచున్నవి. 1958-59 లో ఆ పథకాన్ని అమలు పరచే నిమిత్తం ప్రభుత్వం సదరు జిల్లాలలో అదనంగా 56 గ్రామాలను కూడా ప్రకటించారు. క్రోడీకరణ పథకాలు భారత ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహాయంవల్ల ఆరంభించబడుచున్నవి. పథకాన్ని అదే రీతిగా 1960-61 లో నడిపే నిమిత్తం అవసరమైన ఏర్పాటు బడ్జెటులో చేయబడినది.

34. ఆంధ్ర ప్రాంతంలో ప్రస్తుతం కమతాల ఖండీకరణ నిరోధానికిగాని, క్రోడీకరణకుగాని, ఎట్టి శాసనం లేదు. 1956 హైదరాబాదు కమతాల ఖండీకరణ నిరోధ, క్రోడీకరణ చట్టంలో కొన్ని మార్పులు చేసి దానిని ఆంధ్ర ప్రాంతానికి విస్తరించుటకుగాను ఒక బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టినారు. ఆ బిల్లు విధాన సభ, విధాన పరిషత్తుల జాయింటు సెలెక్టు కమిటీ పరిశీలనలో నున్నది.

35. ప్రభుత్వం భూదానము, గ్రామదాన గ్రామాల నిర్వహణ క్రింది భూముల బదిలీని క్రమబద్ధం చేసే నిమిత్తం ఒక సమగ్రమైన బిల్లును ప్రవేశపెట్టినారు. ఈ బిల్లు, ఇతర విషయాలతోపాటు, హైదరాబాదు భూమి శిస్తు

చట్టం క్రింద జారీ చేయబడి, ప్రస్తుతం తెలంగాణాలో వున్న నియమావళిని తొలగించుటకు కూడా వుద్దేశింపబడినది. ఈ బిల్లు విధాన సభ, విధాన పరిషత్తుల జాయింటు కమిటీకి పంపించబడినది. తరువాత సెలక్టు కమిటీ నివేదిక విధాన సభకు సమర్పించబడినది.

## 9. సర్వే సెటిల్మెంట్

36. **ఆంధ్రప్రాంతం** : ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న ఎస్టేటు ప్రాంతాల్లో సర్వే పనిని త్వరగా సాగించే నిమిత్తం కాలానుగుణంగా అదనపు సిబ్బంది మంజూరు చేయబడినది. తత్ఫలితంగా ఇందునిమిత్తం అన్నీ కలసి 9 సర్వేపార్టీలు నియమింపబడినవి. వాటి ప్రధాన కార్యాలయాలు చిత్తూరు, విజయనగరం, విశాఖపట్టణం, కాళహస్తి, ఒంగోలు, భీమునిపట్నం, ఏలూరులో ఏర్పాటు చేయబడినవి. అసలు కొలతపని 1960 ఏప్రిలు ఆఖరుకు పూర్తి కావచ్చును.

37. స్వాదీనమైన ఎస్టేటు ప్రాంతాల్లో సర్వేలో ఇంతవరకు జరిగిన ప్రగతి ఈ దిగువ రీతిగా ఉన్నది :

| | | |
|---|---|---|
| 1. సర్వేచేయబడవలసిన మొత్తం విస్తీర్ణం - స్వాధీనమైన 1936 తరువాతి ఇనాములుచేరి, కాని హైకోర్టు ఇంజక్షను లేక స్టే ఆర్డర్ల క్రిందికివచ్చే ఎస్టేట్లు మినహా | 15,525.86 చ. మై | |
| 2. 1959 డిసెంబరు ఆఖరుకు సర్వే పనులు పూర్తి అయిన విస్తీర్ణం | 14,966.59 | ,, |
| 3. 1-1-60 నాటికి సర్వే శేషం | 599.27 | ,, |
| 4. సర్వేపని పూర్తి కాగల తేదీ | 30-4-1960 | ,, |

38. ప్రభుత్వం తెలంగాణా ప్రాంతము అంతా ఆంధ్ర సర్వే పద్ధతిలో సుమారు రు. 4, 5 కోట్ల ఖర్చుతో తిరిగి చేయుటకు మంజూరు చేసినారు. ఈ ఖర్చు 10 నుంచి 12 సంవత్సరాలమీద భాగింపబడును. వారు ఆంధ్రప్రాంతములో జాయింటుపట్టాలను విడదీయుటకు, తెలంగాణా ప్రాంతాలలో సబ్ డివిజను పనిని కూడ మంజూరు చేశారు.

39. ఆంధ్ర పద్ధతిలో తెలంగాణా సాధారణ సర్వేకు పైలటు ప్రాజెక్టుగా ఉండునట్లుగా నాగార్జునసాగరు ప్రాజెక్టు ఎడమకట్టకాల్వల క్రిందికి వచ్చే ప్రాంతాల రీసర్వేనుకూడా ప్రభుత్వం మంజూరుచేశారు. ఈ ప్రాజెక్టు సర్వేనిమిత్తం మూడు సర్వేపార్టీలు నియమించబడినవి. కార్యక్రమం ప్రకారం సర్వే సాగుచున్నది.

40. ఆంధ్రప్రాంతంలో విశాఖపట్నం, మచిలీపట్నం, నెల్లూరులో తమ ప్రధాన కార్యాలయాలను ఉంచుకొని మూడు సర్వేపార్టీలు పనిచేస్తూ ఉన్నవి. సెటిల్మెంటు పని ప్రగతి 30-11-59 తేదీన ఈ దిగువరీతిగా ఉన్నది :

| | |
|---|---|
| | చ. మైళ్ళలో |
| 1. సెటిల్మెంటు చేయవలసిన వెరశి విస్తీర్ణం | 17,991 |
| 2. సెటిల్మెంటు ఫీల్డువర్కు పూర్తిఅయిన విస్తీర్ణం | 12,318 |
| 3. సెటిల్మెంటు నిమిత్తం శేషం | 5,673 |
| 4. రేట్లను ప్రవేశపెట్టవలెనని ప్రతిపాదించబడిన విస్తీర్ణం | |
| ఏ. 1-7-1960 తేదీన | 4,925 |
| బి. 1-7-1961 తేదీకిగాని, ఆఖరుకు 1-7-1962 తేదీకి అయినా... | 3,404 |
| 5. దిగువ తేదీలలో సెటిల్మెంటు రేట్లు ప్రవేశపెట్టబడిన విస్తీర్ణం · | |
| ఏ. 1-7-1959 | 4,704.02 |
| బి. 1-7-1959 వరకు | 9,661.82 |

## 10. చిన్నతరహా నీటి పారుదల

41. హైదరాబాదులో 1958 లో జరిగిన ప్రాంతీయ చిన్నతరహా నీటి పారుదల సదస్సులో చేయబడిన సిఫార్సులను పాటిస్తూ, చిన్నతరహా నీటి పారుదలకు యింకా ఎక్కువ శ్రద్ధ చూపబడుతూ ఉన్నది. నిర్వహాణ మరమ్మతుల నిమిత్తం బడ్జెటులో చేయబడుచున్న సాధారణ కేటాయింపుతోబాటు, చెరువుల ముఖ్యంగా ఈ శాఖ అజ్మాయిషిలో ఉన్న చెరువుల పునరుద్ధరణ అభివృద్ధినిమిత్తం ప్రణాళిక కేటాయింపులోనుంచి అదనపు నిధులులభిస్తూ ఉన్నవి. 1959-60 సంవత్సరానికి గాను ప్రణాళిక కేటాయింపులోనుంచి రు. 17.4 లక్షలు ఆంధ్రప్రాంతానికి రు. 5-6 లక్షలు తెలంగాణాప్రాంతానికి కేటాయించబడినవి. రెవిన్యూబోర్డు వారు ఈ కేటాయింపులో కొంచెంకూడా మిగులకుండా ఉండుటకై అవసరమైన అన్నిచర్యలను తీసుకుంటూ ఉన్నారు.

42. 1960-61 సంవత్సరానికి, అనగా ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఆఖరు సంవత్సరానికిగాను, ఈ శాఖ అజ్మాయిషీలోవున్న చెరువులు పునరుద్ధరణ నిమిత్తం ఆంధ్రప్రాంతానికి రు. 16 లక్షలు, తెలంగాణాప్రాంతానికి రు. 4.42 లక్షలు కేటాయించబడినవి.

## 11. జిల్లా పరిపాలన – అధికార పరిమితి

43. నిజామాబాదు జిల్లా మదునూరులో ఒక క్రొత్త మహాల్—సబ్ తాలూకా—ఏర్పాటు చేయబడినది.

44. నాగార్జున సాగరు డాం ప్రదేశంలో సమర్థవంతమైన పరిపాలన దృష్ట్యా, 1,985 చ. మైళ్ళ విస్తీర్ణంగల నాగార్జున డాం కుడికట్ట గుంటూరు జిల్లానుంచి నల్గొండజిల్లాకు బదిలీ చేయబడినది.

45. 1-7-1956 తేదీకి కృష్ణాజిల్లాలోని మునగాల పరగణాను నల్గొండ జిల్లాకు, 1-12-1959 తేదీకి తూర్పుగోదావరి జిల్లాలోని భద్రాచలం, నాగూరు తాలూకాలుగల భద్రాచలండివిజనును ఖమ్మంజిల్లాకు బదిలీచేయవలెనని ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసినారు.

46. భారత ప్రభుత్వం 1-4-60 తేదీకి పటాస్కరు తీర్పులోని సిఫారసులను అమలుపరిచవలెననే ఉద్దేశంతో మద్రాసు, ఆంధ్రప్రదేశ రాజ్యాల నడుమ సరిహద్దు సర్దుబాటు నిమిత్తం ఒక చట్టాన్ని చేసినారు.

## 12. రెవెన్యూ శాసనాల విలీనీకరణ

47. గతసంవత్సరం రెవిన్యూశాఖకు సంబంధించియుండి, ఈ రాజ్యం ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో అమలులోవున్న శాసనాల విలీనీకరణలో చాలా ప్రగతి సాధించబడినవి. ఈ రెండు ప్రాంతాలలో అమలులో వున్న చట్టాలు చాలామట్టుకు పరిశీలించబడినవి. విధానమండలి ఆమోదించినరీతిగా 12 చట్టాలు ప్రచురించబడినది. వీటిలో 11 చట్టాలు అమలుపరచబడినవికూడ. భూమి అతిక్రమణం, శిస్తువసూలు, భూసేకరణ, సర్వే, స్టాంపు డ్యూటీలు, అభివృద్ధి విరాళం, తక్కావి అప్పులు మొదలైన ముఖ్యమగు భూమిశిస్తు పరిపాలక విషయాలు సదరు చట్టాల క్రిందికి వచ్చినవి. రెవిన్యూబోర్డుకు, గ్రామాధికార్లకు సంబంధించినవి తప్ప, మిగతా అన్ని ముఖ్య శాసనాల విలీనీకరణం పూర్తిఅయిందనే చెప్పవచ్చును ప్రభుత్వంవారు విధానాన్ని గూర్చి తీసుకోవలసిన కొన్ని స్థూల నిర్ణయాలు పెండింగులో ఉన్నందున ఈ రెండు అంశాల విలీనీకరణం ఇంకా జరుగలేదు. ఇప్పుడు ప్రాథమిక రెవిన్యూ శాసనాల విలీనీకరణం జరిగినందువల్ల ఒక సమగ్ర భూమిశిస్తు బిల్లును చేయుటకు ఆంధ్ర ప్రదేశ భూమి శిస్తు సంస్కరణల సంఘంవారి సిఫార్సుల ఆధారంపై ఈరాజ్యం వివిధ ప్రాంతాలలో అమలులో వున్న వివిధ మాగాణి, మెట్ట రేట్ల విలీనీకరణం నిమిత్తం ప్రబల ప్రయత్నం చేయబడుతూవున్నది.

★